# లోకల్ గైడ్

జాతీయ దినపత్రిక

LOCAL NEWS GOBAL FOCUS

LGTV

తెలంగాణ www.localguidenews.com RNI No:APBIL/2013/50718 ఆంధ్రప్రదేశ్





ప్రచురణ :, తెలంగాణ | సంపుటి 12, | సంచిక 299, | పేజీలు -12 | గురువారం - 04 - సెప్టెంబర్ - 2025 | వెల రూ.2/-

PUBILSHED FROM RANGAREDDY, HYDERABAD, circulated by Adilabad,Bhadradri Kothagudem,Hanumakonda. Jagtial,,Jangoan,Jayashankar Bhupalapally,Jogulamba Gadwal, Kamareddy,Karimnagar,Khammam, Kumuram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak ,Medchal Malkajgiri, Mulugu, Nagarkurnool,Nalgonda, Narayanpet, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal,


## హైదరాబాద్‌లో గణేశ్ మహా నిమజ్జనానికి భారీ ఏర్పాట్లు

వినాయక నిమజ్జనానికి 29 వేల మంది పోలీసులతో భారీ బందోబస్తు

అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామన్న హైదరాబాద్ సీపీ సీవీ ఆనంద్



బాలాపూర్ నుంచి ప్రధాన ఊరేగింపు మార్గంలో ప్రత్యేక చర్యలు

మిలాద్ ఉన్ నబి, అమిత్ షా పర్యటన నేపథ్యంలో అదనపు భద్రత

## గుహలో బయటపడ్డ 700 ఏళ్ల నాటి అస్థిపంజరాలు!



మిజోల చరిత్రను మార్చేసే ఆవిష్కరణ..

మిజోరం గుహలో 700 ఏళ్ల నాటి మానవ అవశేషాలు

మణిపూర్ సరిహద్దులో వెలుగు చూసిన 9 పుర్రెలు, ఎముకలు

మిజోల చరిత్రను మార్చేసే కీలక ఆవిష్కరణగా వెల్లడి

కార్బన్ డేటింగ్‌లో 13వ శతాబ్దం నాటివని నిర్ధారణ

1700లలో మిజోలు వచ్చారన్న పాత వాదనకు సవాల్

## జీఎస్టీ కౌన్సిల్ కీలక భేటీ.. ఏవి చౌక? ఏవి ప్రియం?

ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అధ్యక్షతన 56వ జీఎస్టీ కౌన్సిల్ భేటీ

పండగ సీజన్ ముందు వినియోగదారులకు 'దీపావళి గిఫ్ట్' ఇచ్చే యోచన



నాలుగు శ్లాబుల స్థానంలో రెండు శ్లాబుల సరళమైన విధానంపై ప్రధానంగా చర్చ

కార్లు, హోటళ్లు, నిత్యావసరాలు సహా పలు వస్తువుల ధరలు తగ్గే అవకాశం

# మీ గొడవల్లోకి నన్ను లాగొద్దు

## అద్భుతమైన పార్టీ టీడీపీ.. అలాంటి పార్టీని దెబ్బతీశారు!

- కవిత ఆరోపణలపై రేవంత్ స్పందన
- హరీశ్ వెనుక రేవంత్ ఉన్నారన్న కవిత
- ప్రజలు తిరస్కరించిన వాళ్ల వెనుక తాను ఎందుకుంటానన్న రేవంత్
- బీఆర్ఎస్ మునిగిపోతున్న నావ అని వ్యాఖ్య
- బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌పై రేవంత్ రెడ్డి తీవ్ర ఆరోపణలు
- టీడీపీ చాలామందికి అవకాశాలు కల్పించిందన్న రేవంత్ రెడ్డి
- అలాంటి పార్టీ ఈరోజు తెలంగాణలో సమస్య ఎదుర్కొంటోందన్న సీఎం
- ప్రకృతి తప్పకుండా శిక్షిస్తుందన్న రేవంత్ రెడ్డి



వివరాలు 2లో..

హైదరాబాద్: బీఆర్ఎస్ పార్టీ నేతల మధ్య అంతర్గత పోరు ముదిరి ఒకరిపై ఒకరు యాసిడ్ దాడులు చేసుకునే పరిస్థితి వస్తుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. బీఆర్ఎస్ ఒక కాలగర్భంలో కలిసిపోతున్న పార్టీ అని, అవినీతి సొమ్ము పంపకాల విషయంలోనే ఆ పార్టీలో కుమ్ములాటలు జరుగుతున్నాయని ఆయన తీవ్రంగా విమర్శించారు. తనపై ఎమ్మెల్సీ కవిత చేసిన వ్యాఖ్యలకు రేవంత్ రెడ్డి తీవ్రస్థాయిలో బదులిచ్చారు. మహబూబ్‌నగర్ జిల్లా మూసాపేట మండలం వేములలో ఎస్‌జీడీ ఫార్మా రెండో యూనిట్‌ను ప్రారంభించిన అనంతరం ఏర్పాటు చేసిన సభలో ఆయన ప్రసంగించారు. హరీశ్ రావు, సంతోష్ రావుల వెనుక తాను ఉన్నానంటూ కవిత చేసిన ఆరోపణలను సీఎం ప్రస్తావించారు. "ప్రజలు తిరస్కరించిన వారి వెనుక నేను ఎందుకు ఉంటాను? నాకంత సమయం లేదు. మీ కుటుంబ గొడవల్లోకి మమ్మల్ని లాగకండి" అని ఆయన స్పష్టం చేశారు. తాను నాయకుడినని, తాను ముందు ఉంటానే కానీ వెనుక ఉండనని అన్నారు. "గతంలో ఎంతోమందిని రాజకీయంగా అణచివేసి, అక్రమంగా జైళ్లకు పంపినవాళ్లే ఇప్పుడు కడుపులో కత్తులు పెట్టుకుని కొట్టుకుంటున్నారు. వాళ్లు చేసిన పాపం ఊరికే పోదు, కచ్చితంగా అనుభవించి తీరుతారు" అని రేవంత్ రెడ్డి అన్నారు. అవినీతి ద్వారా సంపాదించిన డబ్బును పంచుకోవడంలో తలెత్తిన విభేదాలే వారి మధ్య ఘర్షణలకు కారణమవుతున్నాయని ఆరోపించారు.



## కాంగ్రెస్, బీజేపీ కలిసి కుట్ర చేస్తున్నాయి: కేటీఆర్

- కేటీఆర్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన ప్రభాకర్ రావు, ఆయన అనుచరులు
- కాంగ్రెస్ 21 నెలల పాలనలో ఏ ఒక్క వర్గమూ సంతోషంగా లేదన్న కేటీఆర్
- సీబీఐ బీజేపీ జేబు సంస్థ అని రాహుల్ గాంధీ చెబుతున్నారన్న కేటీఆర్
- రేవంత్ రెడ్డి మాత్రం కాళేశ్వరం కేసును సీబీఐకి అప్పగించారని విమర్శ



## కేంద్రమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌తో తెలంగాణ మంత్రి భేటీ

- పామాయిల్ గెలలకు టన్నుకు రూ.25 వేల మద్దతు ధర డిమాండ్
- ఇందుకోసం పామాయిల్ దిగుమతి సుంకాన్ని 44 శాతానికి పెంచాలని సూచన
- వ్యవసాయ యంత్రాలపై 12 శాతం జీఎస్టీ ఎత్తివేయాలని విజ్ఞప్తి
- పీఎండీడీకేవై పథకంలో రాష్ట్రంలోని 5 జిల్లాలను చేర్చాలని కోరిక

## బీఆర్ఎస్ పార్టీకి కవిత రాజీనామా చేయడంపై స్పందించిన బండి సంజయ్

- కవిత బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేస్తే ఏమిటని వ్యాఖ్య
- కాళేశ్వరం అవినీతి నుండి దృష్టి మరల్చేందుకు కవిత అంశం వచ్చిందన్న సంజయ్
- ఫోన్ ట్యాపింగ్ కేసును సీబీఐకి ఎందుకు అప్పగించడం లేదని ప్రశ్న



హైదరాబాద్: బీఆర్ఎస్ పార్టీకి, ఎమ్మెల్సీ పదవికి కల్వకుంట్ల కవిత రాజీనామా చేయడంపై కేంద్ర సహాయ మంత్రి, బీజేపీ ఎంపీ బండి సంజయ్ స్పందించారు. ఆమె బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసినంత మాత్రాన ఒరిగేదేమీ లేదని వ్యాఖ్యానించారు. మిగతా..2లో

## కాళేశ్వరం నివేదికపై స్టేకు హైకోర్టు నో

కాళేశ్వరంపై ఘోష్ కమిషన్ నివేదికను సవాల్ చేసిన మాజీ అధికారి

రిటైర్డ్ ఐఏఎస్ అధికారి ఎస్కే జోషి దాఖలు చేసిన పిటిషన్




నివేదికపై స్టే ఇచ్చేందుకు నిరాకరించిన హైకోర్టు

సాక్షిగా పిలిచి నివేదికలో ఆరోపణలు చేశారని ఆవేదన

పూర్తి వివరాలతో అఫిడవిట్ దాఖలు చేయాలని ఆదేశం

# బంగాళాఖాతంలో తీవ్ర అల్పపీడనం..

## రానున్న 24 గంటల్లో వర్షాలు



అమరావతి: వాయవ్య బంగాళాఖాతంలో బుధవారం ఏర్పడిన అల్పపీడనం తీవ్ర అల్పపీడనంగా బలపడింది. రానున్న 24 గంటల్లో పశ్చిమ-వాయవ్య దిశగా ఒడిశా వైపు కదులుతోందని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ పేర్కొంది. దీని ప్రభావంతో (బుధవారం) శ్రీకాకుళం, పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు జిల్లాల్లో అక్కడక్కడ మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. రాష్ట్రవ్యాప్తంగా అధికారులు ఎల్లో అలర్ట్ జారీ చేశారు. రానున్న 24 గంటల్లో ఉత్తర కోస్తాలో ఒకట్రెండు చోట్ల భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. దక్షిణ కోస్తాలో మోస్తరు వర్షాలు కురిసే అవకాశముంది.

## ఏపీలో మిగిలిపోయిన 428 బార్లకు రీ నోటిఫికేషన్

నూతన బార్ పాలసీ 2025 - 28 కింద

డ్రా ఆఫ్ లాట్స్ విధానంలో లైసెన్సుల మంజూరు



ఈ నెల 14వ తేదీ సాయంత్రం 6 గంటల వరకూ దరఖాస్తుల స్వీకరణ

ఈ నెల 15వ తేదీ ఉదయం జిల్లా కలెక్టరేట్‌లలో లాటరీ నిర్వహించి లైసెన్సుదారులను ఖరారు చేయనున్న అధికారులు

## 'సోషల్ మీడియాలో టీడీపీ తప్పుడు ప్రచారాన్ని బలంగా తిప్పికొట్టాలి'

- వైఎస్ జగన్ ఆలోచనలు ముందుకు తీసుకెళ్లడంలో ఐటీ వింగ్ క్రియాశీలక పాత్ర పోషించాలి
- 'సాంకేతికతను వాడుకుంటూ ఏ విధమైన మెకానిజం ఉండాలన్న దానిపై కూడా మనం చర్చిద్దాం
- వైఎస్సార్‌సీపీ, వైఎస్ జగన్‌పై చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని ధీటుగా ఎదుర్కొనే మెకానిజాన్ని మనం డెవలప్ చేసుకోవాలి



తాడేపల్లి: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నిర్మాణంలో వైఎస్ జగన్ ఆలోచనలు ముందుకు తీసుకెళ్ళడంలో ఐటీ వింగ్ క్రియాశీలక పాత్ర పోషించాలని ఆ పార్టీ స్టేట్ కోఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి పిలుపునిచ్చారు. వైఎస్సార్‌సీపీలో టెక్నాలజీ ప్రాముఖ్యత, సులభంగా అర్థమయ్యే రీతిలో పార్టీ లైన్ క్యాడర్‌కు, మిగతా..2లో



## బాబూ అంటే గ్యారెంటీ అన్నారు. యూరియా బస్తా ఇచ్చే దిక్కే లేదు

- పరిస్థితులు ఇంత దారుణంగా ఉన్నా మీలో కనీసం చలనం లేదు చంద్రబాబుగారూ?
- ఇంత అధ్వాన్నంగా ప్రభుత్వాన్ని నడుపుతారా? మీరు అధికారంలోకి వచ్చింది మొదలు వరుసగా ఈ రెండేళ్లపాటు రైతులకు ఎరువుల కష్టాల
- బస్తా యూరియా కోసం రోజుల తరబడి రైతులు క్యూల్లో నిలబడే దారుణ పరిస్థితిని ఎందుకు తీసుకొచ్చారు?
- ఉల్లి, చీనీ, మినుము ధరలు కూడా పతనమై రైతులు లబోదిబో మంటున్నారు

# బీఆర్ఎస్‌కు, ఎమ్మెల్సీ పదవికి కవిత రాజీనామా

- ఏ పార్టీలో చేరడం లేదు
- కోట్లలో ఒక్కరు కేసీఆర్..
- రేవంత్‌తో కలిసి హరీష్ కుట్రలు..
- రేపటి రోజు రామన్నకు ప్రమాదమే..



హైదరాబాద్: పార్టీ నుంచి సస్పెండ్ అయిన తర్వాత కవిత మొదటి మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ క్రమంలో బీఆర్ఎస్ పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి, ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేసినట్టు తెలిపారు. స్పీకర్ ఫార్మాట్‌లో ఎమ్మెల్సీకి కవిత రాజీనామా చేశారు. ఇదే సమయంలో తాను ఏ పార్టీలో చేరడం లేదని క్లారిటీ ఇచ్చారు. సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేయవద్దని సూచించారు. అక్రమ కేసుల్లో నేను జైలుకు వెళ్లి వచ్చిన తర్వాత.. పలు కార్యక్రమాల్లో పాల్గొన్నాను తప్ప.. పార్టీ వ్యతిరేక కార్యక్రమాలకు వ్యతిరేకంగా ఎప్పుడూ ప్రవర్తించలేదు. నా సస్పెన్షన్ వార్తలను మీడియాలో చూశాను. సస్పెండ్ చేస్తున్నట్టు నిన్న బీఆర్ఎస్ నుంచి ఓ ప్రకటన వచ్చింది. లేఖలో ఉన్న రెండు అంశాలపై నేను మాట్లాడాలి అనుకుంటున్నాను. ఎక్కడ అన్యాయం జరిగితే అక్కడికి వెళ్లి మాత్రమే నేను మాట్లాడాను. గులాబీ పార్టీ కండువా కప్పుకుని పార్టీ తరఫున మిగతా..2లో

# కాళేశ్వరం నివేదికపై స్టేకు హైకోర్టు నో

హైదరాబాద్: కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో జరిగిన అవకతవకలపై జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ ప్రభుత్వానికి సమర్పించిన నివేదికపై స్టే ఇచ్చేందుకు తెలంగాణ హైకోర్టు నిరాకరించింది. ఈ నివేదికను నిలిపివేయాలని కోరుతూ రిటైర్డ్ ఐఏఎస్ అధికారి, నీటిపారుదల శాఖ మాజీ ముఖ్య కార్యదర్శి ఎస్కే జోషి దాఖలు చేసిన పిటిషన్‌పై బుధవారం విచారణ చేపట్టింది. ఈ సందర్భంగా నివేదికపై తక్షణమే స్టే ఇవ్వలేమని స్పష్టం చేసింది. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నీటిపారుదల శాఖలో కీలక బాధ్యతలు నిర్వర్తించిన ఎస్కే జోషి, ఘోష్ కమిషన్ నివేదిక తన హక్కులకు భంగం కలిగించేలా ఉందని ఆరోపిస్తూ హైకోర్టును ఆశ్రయించారు. ఈ పిటిషన్‌పై అత్యవసర విచారణ జరపాలని ఆయన కోరగా, ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఏకే సింగ్, జస్టిస్ మొహియుద్దీన్‌లతో కూడిన ధర్మాసనం విచారణ చేపట్టింది. విచారణ సందర్భంగా "అసలు కమిషన్ నివేదిక మీకు ఎలా చేరింది?" అని న్యాయస్థానం పిటిషనర్‌ను ప్రశ్నించింది. వాదనలు విన్న అనంతరం, నివేదికపై స్టే ఇచ్చేందుకు నిరాకరించిన ధర్మాసనం, ఈ వ్యవహారంలో పూర్తి వివరాలతో అఫిడవిట్ దాఖలు చేయాలని ఎస్కే జోషిని ఆదేశించింది. తదుపరి విచారణను వచ్చే బుధవారానికి వాయిదా వేసింది.

పిటిషన్‌లో జోషి వాదనలు ఇవే..

విచారణ కమిషన్ తనను కేవలం సాక్షిగా మాత్రమే విచారణకు పిలిపించిందని, కానీ తుది నివేదికలో తనపై ఆరోపణలు చేసిందని ఎస్కే జోషి తన పిటిషన్‌లో పేర్కొన్నారు. ఆరోపణలు చేసే ముందు తనకు ఎలాంటి నోటీసు ఇవ్వలేదని, క్రాస్ ఎగ్జామిన్ చేసే అవకాశం కూడా కల్పించలేదని, నివేదిక రూపొందించడం సహజ న్యాయ సూత్రాలకు విరుద్ధమని ఆయన తెలిపారు. ప్రభుత్వం ఈ నివేదిక ఆధారంగా తనపై తదుపరి చర్యలు తీసుకోకుండా మధ్యంతర ఉత్తర్వులు జారీ చేయాలని కోరారు. జులై 31న కమిషన్ ఇచ్చిన నివేదికలోని అంశాలను ప్రభుత్వం మీడియా సమావేశంలో వెల్లడించిందని, ఇది తన ప్రతిష్ఠకు భంగం కలిగించేలా ఉందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

## హైదరాబాద్‌లో గణేశ్ మహా నిమజ్జనానికి భారీ ఏర్పాట్లు

హైదరాబాద్: హైదరాబాద్‌లో సెప్టెంబర్ 6న జరగనున్న గణేశ్ మహా నిమజ్జన వేడుకల కోసం పోలీస్ శాఖ సర్వం సిద్ధం చేస్తోంది. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా భారీ బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు నగర పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్ వెల్లడించారు. ఈ మేరకు దాదాపు 29 వేల మంది పోలీసు సిబ్బందిని మోహరించనున్నట్లు ఆయన స్పష్టం చేశారు. గడచిన నెల రోజులుగా వివిధ ప్రభుత్వ శాఖలతో సమన్వయం చేసుకుంటూ ఏర్పాట్లు చేస్తున్నామని సీపీ తెలిపారు. నిమజ్జన ఊరేగింపు ప్రధాన మార్గమైన బాలాపూర్ రూట్‌ను స్వయంగా పరిశీలించినట్లు చెప్పారు. ఊరేగింపు వాహనాలకు చెట్లు, విద్యుత్ వైర్లు అడ్డు తగలకుండా తగిన జాగ్రత్తలు తీసుకున్నామన్నారు. రోడ్లపై గుంతలు లేకుండా చూడాలని జీహెచ్ఎంసీ అధికారులను ఆదేశించినట్లు వివరించారు. వర్ష సూచన ఉన్న నేపథ్యంలో మండపాల నిర్వాహకులు పోలీసుల సూచనలు పాటించాలని కోరారు. బందోబస్తు కోసం నగరంలోని 20 వేల మంది పోలీసులతో పాటు, ఇతర జిల్లాల నుంచి 9 వేల మంది సిబ్బందిని రప్పిస్తున్నట్లు సీపీ ఆనంద్ పేర్కొన్నారు. వీరికి అదనంగా కేంద్ర బలగాలు కూడా సహకరిస్తాయని తెలిపారు. ఇదే సమయంలో సెప్టెంబర్ 6న మిలాద్ ఉన్ నబీ ఊరేగింపు, 14న మరో ర్యాలీ, కేంద్ర హోం మంత్రి అమిత్ షా పర్యటన కూడా ఉన్నాయని, వాటన్నిటికీ పటిష్ఠమైన భద్రత కల్పిస్తున్నట్లు ఆయన వివరించారు. నగరంలోని సమస్యాత్మక ప్రాంతాలను ఇప్పటికే గుర్తించామని, అక్కడ క్రైమ్ టీమ్స్ నిరంతరం గస్తీ కాస్తాయని చెప్పారు. భక్తులందరూ ప్రశాంత వాతావరణంలో నిమజ్జన వేడుకలను పూర్తి చేసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఇదిలా ఉండగా, నగరంలో వినాయక నిమజ్జన ఏర్పాట్లపై భాగ్యనగర్ గణేశ్ ఉత్సవ సమితి తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది. ముఖ్యంగా ఏళ్ల తరబడి నిమజ్జనాలు జరుగుతున్న ట్యాంక్ బండ్‌పై ప్రభుత్వం ఇప్పటివరకు ఎలాంటి ఏర్పాట్లు చేయలేదని ఆరోపించింది. దీనివల్ల భక్తులు తీవ్ర ఇబ్బందులకు గురవుతారని ఆవేదన వ్యక్తం చేసింది. గత 45 ఏళ్లుగా కొనసాగుతున్న సంప్రదాయాన్ని గౌరవించి, యుద్ధ ప్రాతిపదికన ఏర్పాట్లు పూర్తి చేయాలని డిమాండ్ చేసింది. లేనిపక్షంలో భక్తులతో కలిసి ఆందోళన చేపడతామని సమితి హెచ్చరించింది.

## బీఆర్ఎస్ పార్టీకి కవిత రాజీనామా చేయడంపై స్పందించిన బండి సంజయ్

ఆమె బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసినంత మాత్రాన ఒరిగేదేమీ లేదని వ్యాఖ్యానించారు. కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన అవినీతి నుంచి ప్రజల దృష్టిని మళ్లించడానికే కవిత అంశాన్ని తెరపైకి తెచ్చారని ఆయన ఆరోపించారు. కాళేశ్వరం ప్రాజెక్టు, గొర్రెల పంపిణీ, ఐదేళ్ల కొనుగోళ్లు కుంభకోణాలపై సమగ్ర చర్య జరగాలని ఆయన డిమాండ్ చేశారు. కాళేశ్వరం అవినీతిపై ఎన్డీఎస్ఏ, విజిలెన్స్ నివేదికలు వచ్చిన తరువాత కూడా ప్రభుత్వం కాలయాపన చేసిందని, ఇప్పుడు సీబీఐకి అప్పగిస్తున్నారని విమర్శించారు. కాళేశ్వరం అవినీతిపై సీబీఐ విచారణకు ఆదేశించిన రాష్ట్ర ప్రభుత్వం, ఫోన్ ట్యాపింగ్ కేసును ఎందుకు అప్పగించడం లేదని ఆయన ప్రశ్నించారు.

## 'సోషల్ మీడియాలో టీడీపీ తప్పుడు ప్రచారాన్ని బలంగా తిప్పికొట్టాలి'

వైఎస్సార్‌సీపీలో టెక్నాలజీ ప్రాముఖ్యత, సులభంగా అర్థమయ్యే రీతిలో పార్టీ లైన్ క్యాడర్‌కు, ప్రజలకు వివరించడంపై ఏ విధంగా ముందుకెళ్లాలనే అంశంపై చర్చ జరగడం మంచి పరిణామమని సజ్జల పేర్కొన్నారు. బుధవారం.. వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో ఆ పార్టీ ఐటీ వింగ్ సమావేశం జరిగింది. సజ్జలతో పాటు ఐటీ వింగ్ ప్రెసిడెంట్ పోశింరెడ్డి సునీల్, వర్కింగ్ ప్రెసిడెంట్ చిట్టాల విజయ్ భాస్కర్ రెడ్డి, అన్ని జిల్లాల ఐటీ వింగ్ అధ్యక్షులు, పార్టీ నేతలు గుడివాడ అమర్‌నాథ్, శిల్ప అప్పిరెడ్డి, పూడి శ్రీహరి, ఆలూరి సాంబశివారెడ్డి, తలారి రంగయ్య, దీజేఆర్ సుధాకర్ బాబు, దువ్వూరి దొరబాబు, పలువురు నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా సజ్జల రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ.. "సాంకేతికతను వాడుకుంటూ ఏ విధమైన మెకానిజం ఉండాలన్న దానిపై కూడా మనం చర్చిద్దాం. వైఎస్సార్‌సీపీ, వైఎస్ జగన్‌పై చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని ధీటుగా ఎదుర్కొనే మెకానిజాన్ని మనం డెవలప్ చేసుకోవాలి. కమ్యూనికేషన్‌ను అనుసంధానించడం అనేది ఒక ముఖ్యమైన ఎజెండాగా మనం ముందుకెళ్లాలి. అబద్ధాన్ని నిజం అని చంద్రబాబు, టీడీపీ చేస్తున్న ప్రచారం బలంగా తిప్పికొట్టాలి. ఐటీ వింగ్‌లో క్రియాశీలకంగా ఉన్నవారినందరినీ ఒక గ్రిడ్ కిందకు తీసుకువచ్చి అందరినీ సమీకరణ చేయాలి. పార్టీలోని అన్ని కమిటీల నిర్మాణంపై సీరియస్‌గా దృష్టిపెట్టాలి, వారి బాధ్యతలు, నిర్వర్తించాల్సిన విధులపై అవగాహన కల్పించాలి. మనమంతా ఒక ఆర్గనైజ్డ్ టీమ్‌గా ముందుకెళ్లాలి. దానికి తగిన విధంగా మనం సిద్ధం కావాలి. రాష్ట్రస్థాయిలో టాస్క్‌ఫోర్స్ ఏర్పాటుచేసుకుని అన్ని విభాగాలు సమన్వయం చేసుకోవాలి. అందరూ ఫోకస్‌తో కష్టపడి పనిచేసే పార్టీ మెకానిజంలో భాగస్వాములవ్వాలి" అని సజ్జల రామకృష్ణారెడ్డి పిలుపునిచ్చారు.

# మీ గొడవల్లోకి నన్ను లాగొద్దు

### అద్భుతమైన పార్టీ టీడీపీ.. అలాంటి పార్టీని దెబ్బతీశారు!: రేవంత్ రెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు



బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్ర ఆరోపణలు చేశారు. తెలంగాణలో బీఆర్ఎస్ పార్టీ భవిష్యత్తులో మనుగడ సాగించలేదని, పూర్తిగా కనుమరుగవడం తథ్యమని ఆయన జోస్యం చెప్పారు. తెలుగుదేశం పార్టీ విషయంలో కేసీఆర్ అనుసరించిన వైఖరే బీఆర్ఎస్ పతనానికి కారణమవుతుందని ఆయన వ్యాఖ్యానించారు. "తెలుగుదేశం పార్టీ ఒక అద్భుతమైన పార్టీ. ఎందరికో అవకాశాలు కల్పించిన పార్టీ. కొందరు చేసిన కుట్రల వల్ల ఆ పార్టీ ఈ రోజు తెలంగాణలో సమస్యలు ఎదుర్కొంటోంది. ఇన్ని దుర్మార్గాలకు పాల్పడిన మీరు (కేసీఆర్, బీఆర్ఎస్ పార్టీని ఉద్దేశించి) ఇక ఎలా మనుగడ సాగిస్తారు? ప్రకృతి ధర్మం అనేది ఉంటుంది. అది మిమ్మల్ని శిక్షిస్తుంది" అని అన్నారు. ఒకప్పుడు ఏ పార్టీని బతకనీయకుండా, ఎవరూ రాజకీయం చేయకూడదని అక్రమ కేసులు పెట్టిన వారు ఇప్పుడు వారిలో వారే తన్నుకు చస్తున్నారని రేవంత్ రెడ్డి అన్నారు. కడుపులో కత్తులు పెట్టుకుని కౌగిలించుకుంటున్నారని అన్నారు. వారిని ఎవరూ కొట్టాల్సిన అవసరం లేదని, వారే ఒకరినొకరు కొట్టుకుంటున్నారని వ్యాఖ్యానించారు. విపరీతంగా అవినీతి సొమ్ము పోగుబడటంతో, పంపకాల విషయంలో కుటుంబ పంచాయతీ బయటపడిందని ఆయన అన్నారు.

## ఈ రాష్ట్రంలో ఇందిరమ్మ ఇల్లు లేని ఊరు లేదు: సీఎం రేవంత్‌రెడ్డి

హనుమాన్ గుడి లేని ఊరు ఉండొచ్చు గానీ.. ఇందిరమ్మ ఇల్లు లేని ఊరు ఉండదని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చంద్రుగొండ మండలం బెండాలపాడులో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు ఏర్పాటు చేసిన గృహ ప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న అనంతరం దామరచర్లలో నిర్వహించిన బహిరంగసభలో సీఎం ప్రసంగించారు. "పేదలందరికీ ఇళ్లు వచ్చేలా చేయాలన్నా.. ధరణి భూతం నుంచి రైతులకు విముక్తి కల్పించాలన్నా సమర్థుడైన మంత్రి కావాలని భావించా. అందుకే, పార్టీ అధిష్ఠానాన్ని ఒప్పించి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డికి గృహనిర్మాణ, రెవెన్యూ శాఖలు అప్పగించా. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ కార్యక్రమాన్ని మంత్రి పొంగులేటి విజయవంతం చేశారు. ఇల్లులేని ప్రతి పేదవాడికి ఇల్లు ఇస్తామని గతంలో వైఎస్ఆర్ ప్రకటించారు. రాష్ట్రంలో 2004 నుంచి 2014 మధ్య 22 లక్షల ఇందిరమ్మ ఇళ్లను కాంగ్రెస్ ప్రభుత్వం కట్టించి ఇచ్చింది. ఇందిరమ్మ ఇళ్లలోకి పేదలు ప్రవేశించినప్పుడు వచ్చే ఆనందం వెలకట్టలేనిది. పేదల కష్టాలు మాకు తెలుసు కాబట్టే .. పేదరికాన్ని రూపుమాపాలని నిర్ణయించుకున్నాం. రాష్ట్ర ప్రజలకు పదేళ్లపాటు.. కొత్త రేషన్ కార్డులు అంటే ఏంటో తెలియదు. మా ప్రభుత్వం రాగానే లక్షలాది రేషన్ కార్డులు, ఇళ్లు ఇచ్చాం. మేము ఏ బియ్యం తింటున్నామో.. పేదలకూ అవే సన్నబియ్యం ఇస్తున్నాం"అని రేవంత్‌రెడ్డి అన్నారు.

# గుహలో బయటపడ్డ 700 ఏళ్ల నాటి అస్థిపంజరాలు!

ఢిల్లీ: మిజోరాం చరిత్రను తిరగరాసే అవకాశం ఉన్న ఒక అరుదైన ఆవిష్కరణ వెలుగుచూసింది. రాష్ట్రంలోని ఓ మారుమూల గుహలో సుమారు 700 ఏళ్ల నాటి మానవ అస్థిపంజరాలను పురావస్తు అధికారులు కనుగొన్నారు. ఈ ఆవిష్కరణ మిజో ప్రజల వలసల చరిత్రపై ఇప్పటివరకు ఉన్న అవగాహనను సవాలు చేస్తోంది. ఈ అవశేషాలు మిజోరాంలో ఇప్పటివరకు లభించిన అత్యంత పురాతనమైనవని ఇండియన్ ట్రస్ట్ ఫర్ ఆర్ట్ అండ్ కల్చరల్ హెరిటేజ్ (%×చీూూజ౧%) మిజోరాం విభాగం ప్రకటించింది. వివరాల్లోకి వెళితే, మణిపూర్ సరిహద్దుకు సమీపంలోని సైచువల్ జిల్లాలోని నార్త్ ఖావ్లెక్ గ్రామం దగ్గర ఉన్న థింగ్‌ఖువాంగ్ అడవిలో ఈ గుహ ఉంది. ఈ ఏడాది జనవరి 11న ఒక స్థానిక వేటగాడు ఈ అవశేషాలను గుర్తించి అధికారులకు సమాచారం అందించాడు. మే నెలలో రాష్ట్ర కళా, సాంస్కృతిక శాఖకు చెందిన పురావస్తు నిపుణుల బృందం ఆ ప్రాంతాన్ని పరిశీలించింది. సముద్ర మట్టానికి సుమారు 1,228 మీటర్ల ఎత్తులో, చేరుకోవడానికి అత్యంత కష్టంగా ఉన్న ఈ గుహలో 9 మానవ పుర్రెలు, తొడ ఎముకలతో పాటు 'దావో' అనే పురాతన ఆయుధాలు, కత్తులు, పగిలిన కుండ పెంకులు లభ్యమయ్యాయి. ఈ అవశేషాల నమూనాలను అమెరికాలోని ప్రయోగశాలకు కార్బన్-14 పరీక్షల కోసం పంపగా, వాటి నివేదిక అందింది. ఈ నివేదిక ప్రకారం, ఈ అస్థిపంజరాలు క్రీ.శ. 1260 నుంచి 1320 మధ్య కాలానికి చెందినవని పురావస్తు శాస్త్రవేత్త వాన్లాల్లువామా సింగ్సన్ ధ్రువీకరించారు. ఇప్పటివరకు ఉన్న ఆధారాల ప్రకారం, మిజో ప్రజలు 1,700వ సంవత్సరం ప్రాంతంలో మిజోరంకు వలస వచ్చారని భావిస్తున్నారు. అయితే, తాజా ఆవిష్కరణ ఈ నమ్మకాన్ని ప్రశ్నిస్తోందని, వారి చరిత్ర ఇంకా పురాతనమైనదని సూచిస్తోందని ఇంక్టాక్ కన్వీనర్ రిన్ సంగ తెలిపారు. 1,485వ సంవత్సరానికి చెందినవిగా భావిస్తున్న వాంగ్చియా ప్రదేశంలోని అవశేషాల కన్నా ఇవి మరో 200 ఏళ్లు పాతవని ఆయన వివరించారు. ఈ అవశేషాలు ఏ జాతికి లేదా వంశానికి చెందినవో తెలుసుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిపుణుల సహాయంతో డీఎన్ఏ పరీక్షలు నిర్వహించనుంది. ఈ ఫలితాలు మిజోల చరిత్రపై మరింత స్పష్టతనిస్తాయని భావిస్తున్నారు.

## జీఎస్టీ కౌన్సిల్ కీలక భేటీ.. ఏవి చౌక? ఏవి ప్రియం?

ఢిల్లీ: పండగ సీజన్ సమీపిస్తున్న వేళ వినియోగదారులకు, వ్యాపారులకు కేంద్ర ప్రభుత్వం శుభవార్త అందించేందుకు సిద్ధమవుతోంది. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అధ్యక్షతన ఈరోజు జరుగుతున్న 56వ జీఎస్టీ కౌన్సిల్ సమావేశంలో పన్ను రేట్లపై కీలక నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉంది. ప్రధాని నరేంద్ర మోదీ గతంలో చెప్పినట్లుగా, ఈసారి 'దీపావళి గిఫ్ట్' రూపంలో పన్నుల తగ్గింపు ఉండవచ్చని మార్కెట్ వర్గాల్లో బలమైన అంచనాలు నెలకొన్నాయి. ప్రస్తుతం ఉన్న 5, 12, 18, 28 శాతం అనే నాలుగు అంచెల పన్ను విధానాన్ని రద్దు చేసి, దాని స్థానంలో కేవలం రెండు శ్లాబులతో కూడిన సరళమైన విధానాన్ని తీసుకురావడంపై ఈ సమావేశంలో ప్రధానంగా చర్చించనున్నారు. వస్తువులు, సేవలను 'మెరిట్', 'స్టాండర్డ్' అనే రెండు కేటగిరీలుగా విభజించి, తదనుగుణంగా కొత్త పన్ను రేట్లను నిర్ణయించే అవకాశం ఉంది. ఈ మార్పుల వల్ల సామాన్యులు వాడే పలు వస్తువుల ధరలు గణనీయంగా తగ్గే అవకాశాలు ఉన్నాయి. తాజా ప్రతిపాదనల ప్రకారం, 1200సీసీ లోపు చిన్న కార్లు, 350సీసీ లోపు మోటార్‌సైకిళ్లపై పన్నును 28 శాతం నుంచి 18 శాతానికి తగ్గించవచ్చు. సబ్బులు, షాంపూలు, నూనెలు వంటి నిత్యావసరాలు 18 శాతం నుంచి 5 శాతం శ్లాబులోకి మారవచ్చు. పన్నీర్, ఐస్‌క్రీమ్, పండ్ల రసాలు, హోటల్ గదులు, సినిమా టికెట్లపై కూడా పన్ను భారం తగ్గనుంది. క్యాన్సర్ మందులపై జీఎస్టీని పూర్తిగా మినహాయించే అవకాశం ఉంది.అయితే, కొన్ని వస్తువులు, సేవల ధరలు పెరిగే సూచనలు కూడా ఉన్నాయి. రూ. 20 లక్షల నుంచి రూ. 40 లక్షల మధ్య ధర ఉన్న ఎలక్ట్రిక్ వాహనాలపై జీఎస్టీని 5 శాతం నుంచి 18 శాతానికి పెంచే యోచనలో ప్రభుత్వం ఉంది. రూ. 2,500 కంటే ఎక్కువ విలువైన దుస్తులు కూడా ప్రియం కానున్నాయి. మరోవైపు, పొగాకు ఉత్పత్తులు, పాన్ మసాలా, లగ్జరీ ఆటోమొబైల్స్ వంటి వాటిపై 40 శాతం 'సిన్ ట్యాక్స్' విధించే ప్రతిపాదన పరిశీలనలో ఉంది. ఈ మార్పుల వల్ల ప్రభుత్వానికి సుమారు రూ. 50,000 కోట్ల ఆదాయం తగ్గినా, దేశీయంగా కొనుగోలు శక్తి పెరిగి ఆర్థిక వ్యవస్థకు ఊతమిస్తుందని నిపుణులు విశ్లేషిస్తున్నారు. ఈ సమావేశంలో ఆమోదం పొందిన కొత్త జీఎస్టీ రేట్లు సెప్టెంబర్ 22 నుంచి అమల్లోకి రావచ్చని విశ్వసనీయ వర్గాలు తెలిపాయి.

## కాంగ్రెస్, బీజేపీ కలిసి కుట్ర చేస్తున్నాయి: కేటీఆర్

హైదరాబాద్: కాంగ్రెస్, బీజేపీలు కలిసి బీఆర్ఎస్ మీద కుట్ర చేస్తున్నాయని ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అనుమానం వ్యక్తం చేశారు. ఎర్రవల్లిలోని కేసీఆర్ నివాసంలో కేటీఆర్ సమక్షంలో పినపాక నియోజకవర్గం, మణుగూరుకు చెందిన కాంగ్రెస్ నాయకుడు ప్రభాకర్ రావు, ఆయన అనుచరులు బీఆర్ఎస్‌లో చేరారు. అనంతరం కేటీఆర్ మాట్లాడుతూ, కాంగ్రెస్ 21 నెలల పాలనలో ఏ ఒక్క వర్గమూ సంతోషంగా లేదని అన్నారు. ప్రతి రైతూ అప్పటి రోజులే బాగుండేవని చెబుతున్నారని అన్నారు. కాళేశ్వరం ఎత్తిపోతల ద్వారా హుస్సేన్ సాగర్ వంటివి రోజుకు రెండు నింపవచ్చని ఆయన అన్నారు. కేసీఆర్ ఆ ప్రయత్నమే చేశారని చెప్పారు. అంతటి గొప్ప కాళేశ్వరం కట్టిన కేసీఆర్‌పై సీబీఐ కేసులు పెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సీబీఐ అనేది బీజేపీ జేబు సంస్థ అని రాహుల్ గాంధీ చెబుతుంటే, రేవంత్ రెడ్డి మాత్రం కాళేశ్వరం కేసును సీబీఐకి అప్పగించారని విమర్శించారు. తెలంగాణ పచ్చబడుతుంటే కొందరి కళ్లు ఎర్రబడుతున్నాయని కేటీఆర్ ఎద్దేవా చేశారు. తెలంగాణ బాగుపడుతుంటే, ప్రజలు అనుక్షణం కేసీఆర్‌ను గుర్తు చేసుకుంటుంటే కొందరికి నచ్చడం లేదని అన్నారు. తెలంగాణలో దరిద్రం తాండవిస్తేనే తమ రాజకీయం సాగుతుందని కొంతమంది భావిస్తున్నారని విమర్శించారు.

## కేంద్రమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌తో తెలంగాణ మంత్రి భేటీ

హైదరాబాద్: తెలంగాణ రైతుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం కేంద్రంపై ఒత్తిడి పెంచుతోంది. ఇందులో భాగంగా, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు బుధవారం ఢిల్లీలో కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌తో సమావేశమయ్యారు. రాష్ట్ర రైతులు ఎదుర్కొంటున్న పలు కీలక సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లి, వాటి పరిష్కారానికి తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరుతూ ఒక వినతి పత్రాన్ని అందజేశారు. ముఖ్యంగా, రాష్ట్రంలో ఆయిల్ పామ్ రైతులను ఆదుకునేందుకు టన్ను గెలలకు కనీస మద్దతు ధర రూ. 25,000గా ప్రకటించాలని మంత్రి తుమ్మల విజ్ఞప్తి చేశారు. ఈ లక్ష్యాన్ని చేరుకోవాలంటే, విదేశాల నుంచి దిగుమతి చేసుకునే పామాయిల్‌పై దిగుమతి సుంకాన్ని ప్రస్తుత స్థాయి నుంచి 44 శాతానికి పెంచాల్సిన అవసరం ఉందని ఆయన కేంద్ర మంత్రికి వివరించారు. ఈ చర్య వల్ల దేశీయ రైతులకు గిట్టుబాటు ధర లభించి, ఆర్థికంగా నిలదొక్కుకుంటారని తెలిపారు. అదేవిధంగా, వ్యవసాయంలో పెట్టుబడి ఖర్చులను తగ్గించేందుకు రైతులు ఉపయోగించే యంత్ర పరికరాలు, సూక్ష్మ సేద్యం పరికరాలపై విధిస్తున్న 12 శాతం జీఎస్టీని పూర్తిగా రద్దు చేయాలని తుమ్మల కోరారు. జీఎస్టీ మినహాయింపు ఇస్తే చిన్న, సన్నకారు రైతులకు ఎంతో ఊరట కలుగుతుందని ఆయన పేర్కొన్నారు. వీటితో పాటు, పీఎండీడీకేవై పథకంలో తెలంగాణలోని వెనుకబడిన ప్రాంతాలైన నారాయణపేట, ములుగు, ఆసిఫాబాద్, సంగారెడ్డి, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలను చేర్చాలని ఆయన వినతి పత్రంలో పేర్కొన్నారు. ఈ జిల్లాలను పథకంలో చేర్చడం ద్వారా అక్కడి వ్యవసాయ రంగ అభివృద్ధికి మరింత చేయూత లభిస్తుందని తెలిపారు.

## ఏపీలో మిగిలిపోయిన 428 బార్లకు రీ నోటిఫికేషన్

అమరావతి: ఆంధ్రప్రదేశ్‌లో ఖాళీగా ఉన్న 432 బార్ల (428 ఓపెన్, 4 రిజర్వ్) లైసెన్సుల జారీకి ఎక్సైజ్ శాఖ మరోసారి నోటిఫికేషన్ విడుదల చేసింది. నూతన బార్ పాలసీ 2025 - 28 ప్రకారం డ్రా ఆఫ్ లాట్స్ విధానంలో లైసెన్సులు మంజూరు చేయనున్నారు. గత నెలలో రాష్ట్ర వ్యాప్తంగా 924 బార్ల (840 ఓపెన్, 84 రిజర్వ్) లైసెన్సు జారీకి నోటిఫికేషన్ విడుదల చేసి దరఖాస్తులను ఆహ్వానించగా, మద్యం వ్యాపారుల నుంచి ఆశించిన స్పందన లేకపోవడంతో 492 (412 ఓపెన్, 80 రిజర్వ్) బార్లకు మాత్రమే లైసెన్సులు ఖరారు చేశారు. మిగిలిన బార్లకు నాలుగు కంటే తక్కువ దరఖాస్తులు రావడంతో లాటరీ నిర్వహించలేదు. ఈ నేపథ్యంలో మిగిలిన బార్లను భర్తీ చేసేందుకు ఎక్సైజ్ శాఖ రీ-నోటిఫికేషన్ జారీ చేసింది. ఈ నెల 14వ తేదీ సాయంత్రం 6 గంటల వరకు దరఖాస్తులు స్వీకరిస్తారు. 15వ తేదీ ఉదయం జిల్లా కలెక్టరేట్‌లలో లాటరీ నిర్వహించి లైసెన్సుదారులను ఖరారు చేస్తారు.

## బాబూ అంటే గ్యారెంటీ అన్నారు. యూరియా బస్తా ఇచ్చే దిక్కే లేదు

అమరావతి: చంద్రబాబు గారూ మీకు ఓటేస్తే భవిష్యత్తుకు గ్యారంటీ అన్నారు. కాని, రైతులకు గతంలో సులభంగా దొరికే బస్తా యూరియా కూడా ఇవ్వలేకపోతున్నారుని జగన్ ఫైర్ అయ్యారు. ఇంత అధ్వాన్నంగా ప్రభుత్వాన్ని నడుపుతారా? మీరు అధికారంలోకి వచ్చింది మొదలు వరుసగా ఈ రెండేళ్లపాటు రైతులకు ఎరువుల కష్టాలే. బస్తా యూరియా కోసం రోజుల తరబడి రైతులు క్యూల్లో నిలబడే దారుణ పరిస్థితిని ఎందుకు తీసుకొచ్చారు? అని నిలదీశారు. మరోవైపు తాజాగా ఉల్లి, చీనీ, మినుము ధరలు కూడా పతనమై రైతులు లబోదిబో మంటున్నారు. పరిస్థితులు ఇంత దారుణంగా ఉన్నా మీలో కనీసం చలనం లేదు చంద్రబాబుగారూ? అని నిప్పులు చెరిగారు. ఏటా ఏ సీజన్‌లో ఎంత విస్తీర్ణంలో పంటలు సాగవుతాయి, ఎరువులు ఎంత పంపిణీ చేయాలన్నదానిపై ప్రతిఏటా ప్రభుత్వంలో జరిగే కసరత్తే కదా. మరి యూరియా సమస్య ఎందుకు వచ్చింది? ఐదేళ్ల మా పాలనలో ఇలాంటి సమస్య ఎప్పుడూ లేదన్నది వాస్తవం కాదా? ఇవాళ మీరు వైఫల్యం చెందారంటే ప్రభుత్వం అనేది సరిగ్గా పనిచేయడంలేదనే కదా అర్థం అని ట్వీట్ చేశారు జగన్.

## 'జూనియర్ ఎన్టీఆర్ పోటీకి వస్తారని లోకేష్‌కు భయం'

గుంటూరు: 9వ తేదీన రైతుల తరుపున ఉద్యమిస్తాం. రాష్ట్రంలో అన్నీ ఆర్డీఓ కార్యాలయాల్లో రైతుల తరుపున వైఎస్సార్‌సీపీ వినతి పత్రాలు సమర్పిస్తోందని మాజీ మంత్రి అంబటి రాంబాబు స్పష్టం చేశారు. బుధవారం అంబటి రాంబాబు మీడియాతో మాట్లాడారు. లోకేష్ సంస్కార హీనంగా మాట్లాడుతున్నారు. టీడీపీ సోషల్ మీడియా ఫేక్ న్యూస్ ఫ్యాక్టరీ. వైఎస్ జగన్ కుటుంబాన్ని వ్యక్తిత్వ హననం చేయాలని చూస్తున్నారు. ఎడిట్ చేసిన వీడియో లోకేష్ పోస్టు చేసి ప్రేలాపనలు పేలుతున్నారు. లోకేష్.. మీ బాబాయిని సంకెళ్లతో కట్టేశారు. జూనియర్ ఎన్టీఆర్ పోటీకి వస్తారని లోకేష్ భయం. జూనియర్ ఎన్టీఆర్‌తో పాటు ఆయన తల్లిని కూడా తిట్టించాడు. వీకెండ్‌లో లోకేష్ మాయమై ఎక్కడ తేలుతాడు కూడా చెబుతా. ఏపీలో నాదే రాజ్యమని లోకేష్ అనుకుంటే చాలా పొరపాటు. దౌర్భాగ్యమైన పద్దతుల్లో చంద్రబాబు,లోకేష్‌లు ప్రభుత్వాన్ని నడుపుతున్నారు. రాష్ట్ర సమస్యల్ని పట్టించుకోకుండా వైఎస్ జగన్‌పై మీరు బురదజల్లే పనిలో ఉన్నారు. లోకేష్ మాటలు జాగ్రత్తగా మాట్లాడు.. అధికారం శాశ్వతం కాదు. వైఎస్ జగన్ మీద బురదజల్లడం మానుకోవాలి. దౌర్భాగ్యమైన పరిస్థితిలో చంద్రబాబు,లోకేష్‌లు ప్రభుత్వాన్ని నడుపుతున్నారని మండిపడ్డారు.

# వెయ్యి, రూ.5000, గిఫ్ట్ లు ఇస్తేనే వీసీ అండ్ ఎండీలతో భేటీకి అవకాశం

### రాష్ట్ర సచివాలయంలోని ఐదారు డిపార్ట్ మెంట్ లలో ఇదెం నీచస్థితి

### కొందరు అధికారులు, సిబ్బంది చేతివాటంతో సీఎం రేవంత్ రెడ్డి సర్కారుకు చెడ్డ పేరు




హైదరాబాద్, సెప్టెంబర్ 3 (లోకల్ గైడ్) : కాంగ్రెస్ నేతృత్వంలోని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా పాలన ప్రభుత్వంలో సాధారణ ప్రజలకు కష్టాలు తప్పడం లేదు. ప్రజా ప్రతినిధులు, మంత్రులు, ముఖ్యమంత్రులను కలిసేందుకు అవకాశం ఉన్నా... బ్యూరోక్రాట్స్ ను కలవాలంటే ప్రజలకు ఇబ్బందులు తప్పడం లేదు. చేతులు తడపకుంటే రోజుల తరబడి ఆయా కార్యాలయాల చుట్టూ తిరగవలసి వస్తోందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దేవుడు వరమిచ్చిన పూజారి కనుకరించడం లేదన్న అన్నచందంగా కొంతమంది ఐఏఎస్ లు వ్యవహరిస్తున్నారనే ఆరోపణలున్నాయి. వీరిలో సెర్ఫ్ సీఈఓ దివ్య దేవరాజన్, ఇంటర్ మీడియాట్ బోర్డు కమిషనర్ కృష్ణ ఆదిత్య, టీజీఐఐసీ వీసీ అండ్ ఎండీ శశాంక్ లు ఉన్నారు. ప్రజా పాలనలో ఉదయం సీఎం రేవంత్ రెడ్డి ఇంటి వద్ద అపాయింట్ మెంట్ లేకపోయిన సాధారణ ప్రజలు తమ విజ్ఞప్తులు ఇవ్వచ్చు. అంతే కాదు వీటికోసం ప్రత్యేకంగా ప్రజావాణి కార్యక్రమాన్ని కూడా ఏర్పాటు చేశారు. ముఖ్యమంత్రి, ఐఏఎస్ అధికారులు అభివృద్ధి, డిపార్ట్మెంటల్ పనులు, మంత్రులు, ముఖ్యమంత్రి మీటింగ్ ల పేరుతో వీరి కార్యాలయాలకు వచ్చే సందర్శకులు అనుమతినివ్వడం లేదని పలువురు ఆరోపిస్తున్నారు. సచివాలయంలో కూడా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు కూడా ఇదే తీరును వ్యవహరిస్తున్నట్లు పలువురు వాపోతున్నారు. ఫలితంగా ప్రజా పాలన ప్రభుత్వంలో సామాన్యుల కష్టాలు వారి విజ్ఞప్తులకు పరిష్కారం లభించడం లేదని, ఫలితంగా రేవంత్ రెడ్డి సర్కార్ కు చెడ్డ పేరు వస్తోంది. ఇక ఈ ఐఏఎస్ అధికారుల వద్ద పనిచేసే సిబ్బందితో అధికారులకు కూడా ఇబ్బందులు తప్పడం లేదని తెలుస్తుంది. సాయంత్రం పూట సందర్శకుల సమయంలో సాధారణ ప్రజలు ఐఏఎస్ లను కలవడానికి అనుమతి లభించాలంటే కింది స్థాయి సిబ్బంది, పేషీ అధికారుల చేయి తడపాల్సిందేనని ఈ అధికారుల వద్దకు వస్తున్నా సాధారణ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కింది స్థాయి అటెండర్లకు, పేషీ సిబ్బందికి రూపాయలు 500, 1000, 5000, స్వీట్స్, గిఫ్ట్ ఇస్తేనే... ఐఏఎస్ లను కలవడానికి రెడ్ కార్పెట్ ను వేస్తున్నారని పలువురు బాధితులు తమ గోడు వెళ్ళబోస్తున్నారు. ఇలా చేయి తడిపే వారిని, బిజినెస్ మెన్ లను గుర్తించి వెంటనే ముఖ్య అధికారి ఛాంబర్ల లోకి పంపిస్తున్నారు. వివిధ సమస్యల పరిష్కారం కోసం సుదూర ప్రాంతాల నుంచి హైదరాబాద్ నగరానికి వచ్చే వారికి ఇబ్బందులు తప్పడం లేదని చెప్పవచ్చు. దీనికి తోడు వారికి ఈ కార్యాలయాల చుట్టూ ప్రదక్షిణలు చేసి చేతి చమురు వదులుకోవాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇకనైనా ఈ అంశాలపై ముఖ్యమంత్రి కార్యాలయ ఉన్నతా ధికారులు దృష్టి సారించాలని ప్రజలు కోరుతున్నారు.

# బీఆర్ఎస్‌కు, ఎమ్మెల్సీ పదవికి కవిత రాజీనామా

గులాబీ పార్టీ కండువా కప్పుకుని పార్టీ తరఫున ప్రజా సమస్యలపై పోరాడటం పార్టీ వ్యతిరేకమా?. ఎక్కడ అన్యాయం జరిగితే అక్కడికి వెళ్లి మాత్రమే నేను మాట్లాడాను. లేఖలో ఉన్న రెండు అంశాలపై నేను మాట్లాడాలి అనుకుంటున్నాను.

కోట్లలో ఒక్కరు కేసీఆర్..

కేసీఆర్ నుంచే సామాజిక తెలంగాణ ఎజెండా నేర్చుకున్నాను. పని గట్టుకుని నాపై తప్పుడు ప్రచారం చేశారు. నా తండ్రి చిటికెన వేలు పట్టుకుని రాజకీయాల్లో ఓనమాలు నేర్చుకున్నాను. కేసీఆర్ లాంటి తండ్రి కోట్లలో ఒక్కరు ఉంటారు. అలాంటి వ్యక్తి నాకు తండ్రిగా ఉన్నారు. అది నా అదృష్టం. ప్రస్తుత పరిస్థితుల కారణంగా నా తల్లితో కూడా నేను మాట్లాడటం లేదు. ఆమెను కలవలేకపోతున్నారు. ఇలాంటి కష్టం ఏ బిడ్డకు రాకూడదు. ఇద్దరు వ్యక్తులు నా కుటుంబాన్ని విచ్చినం చేశారు. నాశనం చేయాలని చూశారు. విధి అనేది ఒక్కటి ఉంది. కచ్చితంగా వారికి కాలమే సమాధానం చెబుతుంది. తప్పకుండా అనుభవిస్తారు.

రేవంత్‌తో కలిసి హరీష్ కుట్రలు..

నేను మొన్న చెప్పిన ఇద్దరు నేతలు నాపై చిలువలు పలువలుగా ప్రచారం చేశారు. హరీష్ రావు, సంతోష్‌రావు ఇంట్లో ఉన్న బంగారంతో సామాజిక తెలంగాణ అయితదా?. నాపై కుట్రలు జరుగుతుంటే చెల్లిగా.. వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఉన్న కేటీఆర్‌ని నాపై ప్రచారాన్ని ఆపాలని వేడుకున్నాను. పార్టీలో ఏం జరుగుతుందో చూడండి నాన్న. నేను కూడా మీలాగానే ముఖం మీదనే మాట్లాడతాను. రేపు కేటీఆర్, మీపై కూడా కుట్ర జరగొచ్చు. రేవంత్ రెడ్డితో కలిసి హరీష్ ఒకే విమానంలో ప్రయాణించారు. రేవంత్‌కు హరీష్ సరెండర్ అయిన తర్వాతే నాపై కుట్రలు మొదలయ్యాయి. వ్యక్తిగత లబ్ధి కోరుకునే వ్యక్తులు పార్టీ నుంచి నన్ను బయటపడేశారు. పార్టీని హస్తగతం చేసుకోవడానికి జరుగుతున్న కుట్ర ఇది.

రేపటి రోజు రామన్నకు ప్రమాదమే..

రేపు ఇదే ప్రమాదం రామన్నకు కూడా పొంచి ఉంది. హరీష్ రావు బీజేపీతో కూడా టచ్‌లో ఉన్నారు. హరీష్, రేవంత్ ఒకే విమానంలో పర్యటించినప్పటి నుంచే నాపై కుట్రలు ప్రారంభమయ్యాయి. డబ్బు సంపాదించాలని, వ్యక్తిగత ప్రయోజనాల కోసం నన్ను పార్టీ నుంచి బయటకు పంపారు. రేవంత్, హరీష్ కుమ్మక్కై నాపై కుట్రలు చేశారు. తుమ్మిడిహట్టి నుంచి మేడిగడ్డకు సైట్ మార్చినప్పుడు మంత్రి హరీష్‌రావే కదా?. ఎస్సీ, ఎస్టీ, బీసీ హస్టళ్లకు హరీష్ డెయిరీ నుంచి పాల పంపిణీ జరిగింది. నాపై తప్పుడు ప్రచారం జరుగుతుంటే వర్కింగ్ ప్రెసిడెంట్ స్పందించరా?. 103 రోజులైనా వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అడగరా?. నన్ను సస్పెండ్ చేసినా.. పార్టీలో నేను కోరుకున్న ప్రజాస్వామ్యం వచ్చింది.

హరీష్ వల్లే ఓటములు..

హరీష్ ట్రబుట్ షూటర్ కాదు.. డబుల్ షూటర్. ట్రబుట్ క్రియేట్ చేసి దీన్ని సాల్వ్ చేసినట్టు చెప్పుకుంటారు. మీడియా మేనేజ్‌మెంట్‌లో హరీష్ సూపర్. 2018 ఎన్నికల్లో 25 మంది ఎమ్మెల్యేలకు హరీష్ అడిషనల్ ఫండింగ్ ఇచ్చారు. ఆయన ఫండింగ్ చేసిన వ్యవహారం నాకు స్పష్టంగా తెలుసు. రామన్నను ఓడించడానికి సిరిసిల్లకు 60 లక్షలు పంపారు. తెలంగాణ ఉద్యమం మొదటి నుంచి డే-1 నుంచి హరీష్ రావు లేరు. ఎమ్మెల్యే పదవికి, డిప్యూటీ స్పీకర్ పదవికి కేసీఆర్ రాజీనామా చేస్తుంటే హరీష్‌రావు వద్దన్నారు. తొమ్మిది, పది నెలల తర్వాత వచ్చారు. హరీష్ రావు నక్క జిత్తులను గమనించండి. నిజామాబాద్‌లో నా ఓటమిలో కూడా కుట్రలు చేశారు. కామారెడ్డిలో కేసీఆర్‌ను కూడా ఓడించే ప్రయత్నం చేశారు. ఇందులో సంతోష్ రావు హస్తం కూడా ఉంది. హుజురాబాద్‌లో ఈటల రాజేందర్ గెలుపునకు కూడా హరీషే కారణం. హరీష్ వల్లే రఘునందన్ రావు, ఇతర కీలక నేతలు బయటకు వచ్చారు. దుబ్బాకలో బీఆర్ఎస్ ఓడిపోయింది. ఇలాంటివి చాలానే జరిగాయి. జగ్గారెడ్డి, విజయశాంతి, విజయరామారావు కూడా పార్టీ వీడింది హరీష్ రావు వల్లే. ఆరడుగుల బుల్లెట్ ఇప్పుడు నాకు గాయం చేసింది. తర్వాత మీకు గాయం చేస్తుంది.

గ్రీన్ ఇండియా పేరుతో సంతోష్ రావు ఓవరాక్షన్..

హరితహారం కేసీఆర్ పెడితే.. గ్రీన్ ఇండియా చాలెంజ్ పేరుతో నకిలీ కార్యక్రమం చేపట్టాడు. సంతోష్ రావు కూరలో ఉప్పు లాంటి వాడు. చిరంజీవి, ప్రభాస్ లాంటి సినీ నటులను మోసం చేసిన గ్రీన్ ఇండియా కార్యక్రమంలో పాల్గొనేలా చేసి ఫారెస్ట్‌ను కొట్టేద్దామనుకున్నారు. సిరిసిల్లలో ఏడుగురు దళిత బిడ్డలను పోలీసులు ఇసుక వ్యవహారంలో కొట్టడానికి సంతోష్ రావు బాధ్యుడు. ఆయన కారణంగా కేటీఆర్, పార్టీకి నష్టం కలిగింది. సంతోష్ రావుతోనూ రేవంత్ మ్యాచ్ ఫిక్సింగ్ ఉంది. తెలంగాణ ఆత్మగా జాగృతి పని చేసింది. బీఆర్ఎస్ పార్టీకి నేనేమీ చేయలేదా?. పార్టీలో నా కాంట్రిబ్యూషన్ లేదా?. హరీష్, సంతోష్‌లదే ఉందా?. వాళ్లు మేకవన్నె పులులు నాన్న. కలికాలం కాబట్టి వాళ్ల టైమ్ నడుస్తోంది. బీఆర్ఎస్ హార్డ్ వేర్ అయితే.. జాగృతి సాఫ్ట్‌వేర్ అని చెప్పుకొచ్చారు.

ఏ పార్టీలో చేరను..

చివరగా.. తాను ఏ పార్టీలో చేరడం లేదని క్లారిటీ ఇచ్చారు. కాంగ్రెస్, బీజేపీలో గానీ చేరడం లేదన్నారు. తన భవిష్యత్ గురించి జాగృతి నేతలు, బీసీ నాయకులు, అన్ని వర్గాల వారితో చర్చించిన తర్వాతే నిర్ణయం తీసుకుంటామని చెప్పారు. నాకు పదవులు ముఖ్యం కాదు. తెలంగాణ ప్రజలే ముఖ్యం అని చెప్పుకొచ్చారు.

## రాజకీయ లబ్ధికోసం రెండు వర్గాల మధ్య చిచ్చు పెట్టి ...చేసే ప్రయత్నం మానుకోవాలని

సేవాలాల్ సేన రాష్ట్ర నాయకులు భూక్య రవి నాయక్



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి లోకల్ గైడ్ :మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండల కేంద్రంలోని లంబాడి సంఘాల సమావేశంలో లంబాడి జేఏసీ నాయకులు ఆంగోతు శ్రీకాంత్ నాయక్ సేవాలాల్ సేన రాష్ట్ర నాయకులు భూక్య రవి నాయక్ లంబాడి ఐక్యవేదిక బయ్యారం మండల అధ్యక్షులు జరుప్లా శ్రీను మాట్లాడుతూ... ఇటీవల ఎస్టీ జాబితా నుండి లంబాడీలను తొలగించాలనే అంశంపై సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేసిన సందర్భంగా సమావేశం ఏర్పాటు చేస్తూ తెలంగాణ రాష్ట్రంలో గిరిజన లంబాడి బిడ్డలు ఆదివాసి బిడ్డలు కలిసి మెలసి సంతోషంగా జీవిస్తున్న క్రమంలో కొందరు రాజకీయ లబ్ధికోసం రెండు వర్గాల మధ్య చిచ్చు పెట్టి రాష్ట్రంలో అశాంతిని కలిగే విధంగా చేసే ప్రయత్నం మానుకోవాలని భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు మాజీ ఎంపీ సోయం బాబురావు ప్రతినిధిగా ఉంటూ పిటిషన్ దాఖలు చేసిన వారికి మేము లంబాడి బిడ్డలుగా సూచిస్తున్నాము. ఎస్టీ జాబితాలో లంబాడీలు 1976లో రాజ్యాంగబద్ధంగా ఆర్టికల్ 342 ద్వారా పొందుపరిచి రిజర్వేషన్లు అనుభవిస్తున్నారు. ఇటువంటి తరుణంలో రెండు వర్గాల మధ్య విభేదాలు సృష్టించొద్దని షెడ్యూల్ తెగల జాతులు అందరూ కలిసి ఐక్యంగా ఉండాలని విభేదాలు సృష్టించే వార్తలు నమ్మొద్దని మేము వారికి సూచిస్తున్నాము. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బాధ్యత తీసుకొని పరిస్థితిని చక్కబట్టే ప్రయత్నం చేయాలని అదేవిధంగా జి ఓ 3 నీ రద్దు చేస్తూ సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును పున:సమీక్షించాలని ఆర్డినెన్స్ చట్టం ద్వారా జి ఓ 3 ని అమలు చేయాలని ప్రభుత్వానికి డిమాండ్ చేస్తున్నాం ఈ కార్యక్రమంలో అజ్మీర సునీల్ నాయక్ దేవుజి నాయక్ రాజు నాయక్ లచ్చి రామ్ నాయక్ దేవ్ కుమార్ నాయక్ రమేష్ నాయక్ మోహన్ నాయక్ రాజేష్ నాయక్ నరేష్ నాయక్ రాజశేఖర్ రాంజీ నాయక్ తదితరులు పాల్గొన్నారు

## వినాయక నిమజ్జనాన్ని శాంతియుతంగా జరపండి

## సామాజిక బాధ్యతతో వినాయక నిమజ్జనం నిర్వహించండి,

భక్తులందరూ అధికారులు చెప్పిన నియమాలు పాటించాలి,

నిమజ్జన ఏర్పాట్లపై కలెక్టర్ బధవత్ సంతోష్ ప్రత్యేక దృష్టి



నాగర్ కర్నూల్ జిల్లాలోకల్ గైడ్ :భక్తులు వినాయక నిమజ్జనాన్ని నిరాటంకంగా, ఆనందోత్సవాలతో జరుపుకునేందుకు భక్తులు అధికారులు సూచించిన మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటించాలని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అన్నారు.నాగర్‌కర్నూల్ జిల్లా పట్టణ శివారులోని నాగనూల్ చెరువు వద్ద గణేష్ విగ్రహాల నిమజ్జనం కోసం జరుగుతున్న ఏర్పాట్లను పరిశీలించారు, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగిన చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. చెరువులో నీటి మట్టం పెరిగినందున, భక్తుల భద్రతకు ప్రాధాన్యత ఇస్తూ కట్టుదిట్టమైన బారికేడింగ్ ఏర్పాటు చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. నిమజ్జనం కోసం క్రేన్‌లు, లైటింగ్, శానిటేషన్, తాగునీరు, వైద్య సదుపాయాలు, టాయిలెట్లు వంటి అన్ని అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నారు. పోలీసులు, ట్రాఫిక్, రెవెన్యూ, మత్స్య శాఖ, అగ్నిమాపక శాఖ అధికారులు తమకు కేటాయించిన విధులను సమర్థవంతంగా నిర్వర్తించాలని కలెక్టర్ సూచించారు. వినాయక నిమజ్జనానికి వచ్చే వాహనాలకు ఆటంకం లేకుండా రోడ్లు పైన గుంతలను మరమ్మత్తులు చేయాలని మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు. విగ్రహాలను నిమజ్జనానికి తీసుకొచ్చేటప్పుడు ప్రజలు జాగ్రత్తగా ఉండాలని, ఎలాంటి పొరపాట్లు చేయకుండా చూసుకోవాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ...... భక్తులకు విజ్ఞప్తి చేస్తూ, వినాయక నిమజ్జనం వేడుకలు ఎలాంటి ఆటంకాలు లేకుండా, శాంతియుతంగా, ఆనందోత్సవ వాతావరణంలో జరగాలనే ఉద్దేశంతో జిల్లా అధికారులచే జారీ చేసిన మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. ప్రతి ఒక్క భక్తుడు సామాజిక బాధ్యతతో వ్యవహరించి, నిబంధనలు పాటించడం ద్వారా నిమజ్జన కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహించవచ్చని ఆయన అన్నారు. పండుగ వేళ భద్రతా చర్యలను కచ్చితంగా పాటించాలని, నిమజ్జన స్థలాలకు భక్తులు సమయానికి చేరుకోవాలని, స్థానిక పోలీసులు మరియు మున్సిపల్ సిబ్బంది ఇచ్చే సూచనలను గౌరవించాలని ఆయన కోరారు. పర్యావరణ పరిరక్షణ దృష్ట్యా పర్యావరణహిత విగ్రహాలను ప్రోత్సహించడమే కాకుండా చెరువులు, కలుషితం కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కూడా కలెక్టర్ సూచించారు. అందరి సహకారంతో వినాయక నిమజ్జనం పండుగను సాంస్కృతిక రంగుల మధ్య విజయవంతంగా, సురక్షితంగా నిర్వహించవచ్చని ఆయన భక్తులను కోరుతూ తెలిపారు.జిల్లా కలెక్టర్ వెంట ఆర్డీఓ సురేష్ బాబు, డి.ఎస్.పి శ్రీనివాసులు, మున్సిపల్ కమిషనర్ నాగిరెడ్డి, తాహసిల్దార్ తబిత రాణి తదితరులు ఉన్నారు.

## కబ్జాకోరల్లో కొత్ర ఎస్సీల స్మశాన వాటిక ఎమ్మార్వోకి వినతిపత్రం



నాగర్ కర్నూల్ జిల్లాలోకల్ గైడ్ : నాగర్ కర్నూల్ జిల్లా వెల్దండ మండలం కొత్ర గ్రామంలోని ఎస్సీల స్మశాన వాటిక అస్తవ్యస్తంగా మారింది సర్వేనెంబర్ 241/2 గల ప్రభుత్వ భూమి దాదాపు 40 గుంటల భూమి ఉంటుంది అక్కడ కొన్ని ఏళ్ల తరబడి అక్కడ స్మశాన వాటికలో ఎస్సీల బొందలు పెడతారు కానీ ఇప్పుడు అక్కడ పరిస్థితి అస్తవ్యస్తంగా మారింది పోవడానికి బాటలేదు అక్కడ ఉన్న పట్టాదారుడు కొత్ర గ్రామవాసి డి శంకర్ జి శివాజీ అను వ్యక్తి మా బొందలను మొత్తం అక్రమంగా కబ్జా చేయడంతో మాకు రాకపోక లకు అస్తవ్యస్తంగా మారింది ఒకరిని బొంద పెట్టిన దాంట్లోనే మరొక్కరిని అందులో పెట్టవలసి వస్తుంది చుట్టుపక్కల మొత్తం దున్ని దున్ని స్వాధీనం చేసుకున్నాడు దయచేసి ఎస్సీల స్మశాన వాటిక పై దయవుంచి ఈ విషయంపై దృష్టి పెట్టి వెంటనే యాక్షన్ తీసుకొని మా సర్వే నెంబర్లో ఎంతైతే భూమిని సర్వే చేసి సరిహద్దులు చూపించినచో మేము కట్టుదిట్టమైన బౌండరీ వేసుకుంటాము అదేవిధంగా అక్కడ స్నానాలు ఆచరించడానికి ఒక బోరు వేసి వసతులు కల్పించగలరని ఎమ్మార్వో కు వినతి పత్రం అందజేశారు ఈ కార్యక్రమంలోని కొప్పు వెంకటయ్య మాజీ వార్డు సభ్యులు బూత్కురి మల్లేష్ కొప్పు హరి ప్రసాద్ బచ్చలకూర కృష్ణయ్య కొప్పు మల్లేష్( ఆర్ఎంపీ) డాక్టర్ శివ మధు నిరంజన్ శేఖర్ తదితరులు పాల్గొన్నారు

## కొత్ర గ్రామంలోని బిజెపి రిలే నిరాహార దీక్ష



నాగర్ కర్నూల్ జిల్లాలోకల్ గైడ్ : నాగర్ కర్నూల్ జిల్లా వెల్దండ మండలం కొత్ర గ్రామంలోని భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో మాజీ సర్పంచ్ జూలూరి గీతారాణి బాలస్వామి ఆధ్వర్యంలో బిజెపి రిలే నిరాహార దీక్షలు నిర్వహించారు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన 6 గ్యారంటీలు 420 హామీలతో గద్దెనెక్కిన ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 22 నెలలు అవుతున్న ప్రజలకు ఇచ్చిన హామీలు తుంగలో తొక్కాడని నిరసిస్తూ కొత్ర గ్రామంలోని గ్రామపంచాయతీ కార్యాలయం ముందు బిజెపి కార్యకర్తలు నాయకులు ఒకరోజు రిలే నిరాహార దీక్షలు చేపట్టారు ఈ కార్యక్రమంలోని ముఖ్య అతిథులుగా మహిళా మోర్చా అధ్యక్షురాలు శిల్పారెడ్డి పాల్గొని మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో మోసపూరిత హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిందని విమర్శించారు ఆరు గ్యారెంటీలు 420 హామీలు ఇచ్చి రేవంత్ రెడ్డి 20 నెలలు గడిచిన నేటికీ నెరవేర్చడం లేదన్నారు మహిళలకు 2500 భృతి కల్యాణ లక్ష్మి పథకంలో తులం బంగారం వృద్యాప పింఛన్ పెంపు ఇంట్లో ఇద్దరు వృద్ధులకు నూతన పింఛన్ రైతులకు రైతు భరోసా 15 వేల తుదితర హామీలను వూసే లేకుండా పోయిందని వారు మండిపడ్డారు దేశంలో బిజెపి పాలనలో ప్రజలకు పూర్తిస్థాయిలో సంక్షేమ పథకాలను అందిస్తున్నట్లు వివరించారు ఈ కార్యక్రమంలోని కొత్ర గ్రామ బిజెపి ముఖ్య నాయకులు జూలూరి బాలస్వామి రాజు చారి బూతు అధ్యక్షులు పరమేష్ బలరాం యాదవ్ జంగయ్య ముదిరాజ్ గాలయ్య తదితరులు భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు౮

## RMP డాక్టర్ మల్లేష్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం



నాగర్ కర్నూలు జిల్లా లోకల్ గైడ్ :నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం వెల్దండ మండలం కొత్ర గ్రామంలోని ఎస్సీ కాలనీలో శ్రీ వినాయక భక్త బృందం ఆధ్వర్యంలో నెలకొల్పిన శ్రీ విఘ్నేశ్వరునికి ప్రత్యేక పూజలు నిర్వహించిన కొప్పు మల్లేష్ చందన శ్రీ గణేష్ ని పూజలు నిర్వహించి అనంతరం అన్నదాన కార్యక్రమం ప్రారంభించారు కాలనీ యొక్క గణనాథునికి ఆరు రోజులుగా పూజలు చేశారుఈ సందర్భంగా మల్లేష్ మాట్లాడుతూ ఇలా కాలనీ లో ఏర్పాటు చేసిన గణపతి ని పూజించడం చాలా అనందంగా ఉందని అన్నారు ఇక్కడ వినాయకుడు పూజలు అందుకోవడమేకాక భక్తుల కోరికలు తీరుస్తూ ఆశీర్వదిస్తున్నాడని అయన అన్నారు ఇక నుంచి మా కాలనీలో నిర్వహించిన శ్రీ వినాయక భక్త బృందానికి అయన కృతజ్ఞతలు తెలిపారు రాబోయే సంవత్సరాలలో ఈ పండుగ ఇంకా ఘనంగా చేస్తామని అన్నారు ఇక్కడ ప్రతిష్టించిన గణనాథునికి ప్రత్యేక పూజలు నిర్వహించడం వలన కాలనీ యే కాకుండా రాష్ట్రం సుబిక్షంగా ఉంటుంది అని అందుకే భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీ గణనాథునికి ఇష్టమైన పదార్థాలు వండి ఉండ్రాళ్లు మరియు పులిహోర అన్ని వంటలు సమర్పించి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించాలని

## విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు బాట వేయండి

ఉపాధ్యాయుల సేవను వెలకట్టలేం పాఠశాల విద్యలో జిల్లా ఆదర్శంగా నిలవాలి జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి



కరీంనగర్ సెప్టెంబర్ 3:లోకల్ గైడ్ : ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు విద్యారంగంలో ఉపాధ్యాయుల సేవలు వెలకట్టలేనివని, అవకాశాన్ని వినియోగించుకొని విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు బాటలు వేయాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సూచించారు. పాఠశాల విద్యాశాఖ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఆడిటోరియంలో ముందస్తుగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. జిల్లాస్థాయి ఉత్తమ ఉపాధ్యాయుల అవార్డులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమానికి హాజరైన జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ ఉపాధ్యాయులు తల్లి లాంటి వారని, వారు పిల్లలను ఆదరించి చక్కటి విద్యాబుద్ధులు నేర్పాలని అన్నారు. చాలామంది పేద, మధ్యతరగతి విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలకు వస్తారని, వారికి సేవ చేసే అవకాశాన్ని వినియోగించుకోవాలని అన్నారు. వేలాదిమంది భవిష్యత్తును సన్మార్గంలో నడిపే అవకాశం ఉపాధ్యాయులకు ఉందని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు గ్రామాలలో ఇంటింటికి వెళ్లి పాఠశాలల్లో తమ పిల్లల విద్యా విషయాలను వివరించాలని, తద్వారా హాజరు శాతాన్ని మరింతగా పెంచుకోవచ్చని అన్నారు. ఉపాధ్యాయులు 100% పాఠశాలకు హాజరైతే విద్యార్థుల హాజరు కూడా అదేవిధంగా నమోదవుతుందని అన్నారు. పాఠశాల విద్యలో జిల్లాను రాష్ట్రంలోనే ఆదర్శంగా నిలపాలని కోరారు. అవార్డు స్వీకరించిన వారు మాత్రమే కాకుండా చాలామంది ఉపాధ్యాయులు తమ సేవలను గోప్యంగా అందిస్తున్నారని అన్నారు. వారందరికీ అభినందనలు తెలిపారు. అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే మాట్లాడుతూ పాఠశాల స్థాయిలో ఉపాధ్యాయులు విద్యార్థులను గమనిస్తూ ఉండాలని, వారు ఎలాంటి ఒత్తిళ్లకు లోనవ్వకుండా చూసుకోవాలని అన్నారు. చెడు అలవాట్ల బారిన పడకుండా సంరక్షించాలని సూచించారు. విద్యార్థులను తల్లిలా ఆదరిస్తూ సన్మార్గంలో నడిపించాలని అన్నారు. అనంతరం ప్రభుత్వ పాఠశాలలకు చెందిన 43 మంది ఉపాధ్యాయులకు, ప్రైవేట్ పాఠశాలలకు చెందిన 17 మంది ఉపాధ్యాయులకు ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాలు అందజేశారు. రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులను సత్కరించారు. గత విద్యా సంవత్సరం 10వ తరగతిలో నూరు శాతం ఫలితాలు సాధించిన 95 ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు గోడ గడియారాలను బహుమతులుగా అందజేశారు. జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సృజనాత్మకతతో ఈ గడియారంలో పాఠశాల విద్యలో అవలంబించాల్సిన 12 అంశాలను సూచికలుగా పొందుపరిచి రూపొందించారుఅనంతరం ప్రభుత్వ పాఠశాలల్లో ఇటీవల ప్రవేశపెట్టిన "లాంగ్వేజ్ లాంతర్న్" ( ఇంగ్లీష్/ హిందీ/ తెలుగు క్లబ్)కు సంబంధించిన లోగోను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మానకొండూరు శాసనసభ్యులు కవ్వంపల్లి సత్యనారాయణ, జిల్లా విద్యాధికారి చైతన్య జైనీ, విద్యాశాఖ కోఆర్డినేటర్లు అశోక్ రెడ్డి, మిల్కూరి శ్రీనివాస్, ఆంజనేయులు, కృపారాణి, జిల్లా సైన్స్ అధికారి జైపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## శేరిలింగంపల్లిలో బీసీల మద్దతు తీన్మార్ మల్లన్నకె

-రమేష్ యాదవ్, పటేల్ కృష్ణ, నర్సింగ్ ముదిరాజ్ ఆధ్వర్యంలో



శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి): శేరిలింగంపల్లి నియోజకవర్గం లో ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న స్థాపించబోతున్న బీసీ పార్టీకి విస్తృత మద్దతు లభించింది. బీసీ అధ్యక్షులు అడ్వకేట్ బండారి రమేష్ ఆధ్వర్యంలో జరిగిన ప్రత్యేక సమావేశంలో వివిధ బీసీ సంఘాల ప్రతినిధులు, మహిళా నాయకులు, యువత పాల్గొని తమ అఖండ మద్దతును ప్రకటించారు. ఈ బీసీ ప్రధాన కార్యదర్శి పటేల్ కృష్ణ, ఉపాధ్యక్షులు నర్సింగ్ ముదిరాజ్, కన్వీనర్ లలితారాణి, డివిజన్ అధ్యక్షురాలు విజయలక్ష్మి, సంగమ్మ, సంగుబాయి, వాసుకి, ప్రశాంత్, శ్రీనివాస్, రాజు, తాబసుమ బేగం, సాజిదా బేగం లు కలిసి సమావేశంలో మాట్లాడిన నాయకులు బీసీలు, ఎస్సీలు, ఎస్టీలు, మైనారిటీ లకు సమాన హక్కుల కోసం తీన్మార్ మల్లన్న నాయకత్వంలో బిసి, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలు కదిలే సమయం ఆసన్నమైందని స్పష్టం చేశారు. బిసిల గొంతుకగా, అణగారిన వర్గాల ఆశాకిరణంగా నిలిచే శక్తి ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న, రాజకీయ జేఏసి చైర్మన్ సుధాగాని హరిశంకర్ గౌడ్ వద్ద ఉంది. ఈ ఉద్యమం తెలంగాణ రాజకీయాలలో కొత్త దిశను చూపుతుంది అని, శేరిలింగంపల్లి బిసిలు అంత ఏకమై బీసీ రాజకీయ జేఏసీకి మద్దతుగా పనిచేస్తాం అని అన్నారు. బిసి నాయకులు అందరూ ఏకకంఠంతో మాట్లాడుతూ.. మల్లన్న ధైర్యం, నిజాయితీ, బీసీ సమాజానికి అండగా నిలిచే తపన మాకు ప్రేరణ. శేరిలింగంపల్లిలో నుంచే బీసీ రాజకీయ శక్తి కొత్త చరిత్ర సృష్టిస్తుంది అని హామీ ఇచ్చిన శేరిలింగంపల్లి బిసిలు, ఎస్సీ ఎస్టీ మైనార్టీలు.శేరిలింగంపల్లి బీసీల అఖండ మద్దతుతో తీన్మార్ మల్లన్న బీసీ ఉద్యమానికి బలమైన బాటలు వేస్తున్నదని సమావేశం ముగిసింది

## బి.ఫార్మ్ సీట్లు పెంపునకు పీసీఐ ఆమోదం

## గీతం స్కూల్ ఆఫ్ ఫార్మసీకి 60 నుంచి 100 సీట్లు




పఠాన్ చేరు, (లోకల్ గైడ్ ప్రతినిధి): హైదరాబాద్‌లోని గీతం స్కూల్ ఆఫ్ ఫార్మసీలో బ్యాచిలర్ ఆఫ్ ఫార్మసీ (బి.ఫార్మ్) సీట్లు 60 నుంచి 100కు పెంచడానికి ఫార్మసీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా (పీసీఐ) ఆమోదం తెలిపింది. ఈ విద్యాసంవత్సరం (2025-26) నుంచే అదనంగా పెంచిన 40 సీట్లలో కూడా ప్రవేశాలు కల్పించనున్నట్టు ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జి.శివకుమార్ తెలిపారు.అదే విధంగా ఎం.ఫార్మ్‌లోని ఫార్మాస్యూటికల్ అనాలిసిస్, ఫార్మాస్యూటిక్స్, ఫార్మకాలజీ విభాగాల్లో 15 సీట్లు యథాతథంగా కొనసాగించేందుకు కూడా పీసీఐ అనుమతినిచ్చింది.గీతం హైదరాబాదు అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు, రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, ఇతర అధికారులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ విస్తరణతో ఆరోగ్యరంగ అవసరాలను తీర్చగల ఫార్మసీ నిపుణుల తయారీలో గీతం మరింత ముందడుగు వేస్తుందని వారు అభిప్రాయపడ్డారు. ప్రవేశాలపై వివరాలకు లేదా 08455-221401, 402ని సంప్రదించవచ్చని సూచించారు.

## అమీన్ పూర్ లో వినాయక మండపల దర్శనంలో

-ప్రత్యేక పూజలు నిర్వహించిన

-తుమ్మల సునీత పాండురంగా రెడ్డి



పఠాన్ చేరు, (లోకల్ గైడ్ ప్రతినిధి): వినాయక చవితి నవరాత్రుల ఉత్సవాల సందర్భంగా అమీన్ పూర్ లో ఏర్పాటు చేసిన వినాయక మండపాన్ని అమీన్ పూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి సతీమణి తుమ్మల సునీత పాండురంగా రెడ్డి దర్శించుకున్నారు. గణనాథు డికి ప్రత్యేక పూజలు నిర్వహించి, గ్రామ ప్రజల అభివృద్ధి, సుఖసమృద్ధులు కలగాలని ప్రార్థించారు. భక్తి శ్రద్ధలతో సాగసాగిన ఈ ఉత్సవాలు స్థానిక వాతా వరణాన్ని ఆధ్యాత్మికంగా మార్చాయి. ఈ కార్యక్రమంలో తుమ్మల ప్రసన్న ప్రతాపరెడ్డి, సంధ్య నరసింహ రెడ్డి, కాలనీ వాసులు, పలువురు భక్తులు పాల్గొన్నారు.

## ఎన్నికల వాయిదాకే మొగ్గు?




హైదరాబాద్, (లోకల్ గైడ్ ప్రతినిధి): స్థానిక సంస్థల ఎన్నికలు మరో రెండు, మూడు నెలలు వాయిదా పడే అవకాశాలు ఎక్కువగా కనిపిస్తున్నాయి. ఇందుకోసం ప్రభుత్వం హైకోర్టును ఆశ్రయించే ఆలోచనలో ఉన్నట్టు ప్రచారం జరుగుతోంది. ఈ నెల 30లోగా ఎన్నికలు జరపాలని కోర్టు గతంలో ఆదేశించినా, ప్రస్తుతం అది సాధ్యం కాదని ప్రభుత్వం భావిస్తున్నట్లు సమాచారం. రిజర్వేషన్ల సమస్యే ప్రధాన ఆటంకంగా మారింది. స్థానిక సంస్థల్లో 50 శాతం రిజర్వేషన్ల పరిమితిని ఎత్తివేస్తూ అసెంబ్లీలో బిల్లు ఆమోదించి గవర్నర్‌కు పంపారు. కానీ ఆ బిల్లుపై గవర్నర్ ఇంకా నిర్ణయం తీసుకోలేదు. న్యాయ సలహా కోసం బిల్లును నిపుణులకు పంపించారు. ఒకవేళ రాష్ట్రపతికి పంపినా వెంటనే నిర్ణయం వచ్చే అవకాశాలు తక్కువగానే ఉన్నాయి. దీంతో బీహార్ అసెంబ్లీ ఎన్నికల తర్వాతే రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలు జరగొచ్చని చెబుతున్నారు.బీసీ రిజర్వేషన్ల ఖరారు, ఎస్టీ కోటా నిర్ణయం, చాయతీరాజ్ శాఖ రిజర్వేషన్ల ఫార్ములా ప్రక్రియ పూర్తి కావటానికి మరికొంత సమయం అవసరమని అధికారులు చెబుతున్నారు. మరోవైపు ప్రభుత్వం నిర్ణయాన్ని ఎదురుచూడకుండా రాష్ట్ర ఎన్నికల సంఘం మాత్రం ఎన్నికల సన్నాహాలను వేగవంతం చేస్తోంది.మొత్తానికి, రిజర్వేషన్ల సమస్య తీరకపోవడంతో స్థానిక ఎన్నికలు వాయిదా పడే అవకాశాలు బలంగా వ్యక్తమవుతున్నాయి అని అన్నారు

## హరీశ్ ట్రబుల్ షూటర్ కాదు..బబుల్ షూటర్

-ఎమ్మెల్సీ..కవిత



శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి): బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత, హరీశ్‌రావుపై ఘాటుగా విమర్శలు చేశారు. ఆయనను ట్రబుల్ షూటర్‌గా కాదు, బబుల్ షూటర్ గా ఎద్దేవా చేశారు. హరీశ్ స్వయంగా సమస్యలు సృష్టించి, వాటినే పరిష్కరించుకున్నట్లు చెప్పుకుంటారు అని ఎమ్మెల్సీ కవిత వ్యాఖ్యానించారు.కాళేశ్వరం అంశంలో సీఎం రేవంత్‌రెడ్డి, హరీశ్‌రావు మధ్య మ్యాచ్ ఫిక్సింగ్ జరిగిందని ఆరోపించారు.గతంలో కేసీఆర్‌కు వ్యతిరేకంగా హరీశ్ వైఎస్‌ను కలిశారు. కానీ నా ప్రాణం పోయినా కేసీఆర్, కేటీఆర్, ఇద్దరిలో ఎవరికి హాని కావాలని నేను కోరుకోను అని కవిత స్పష్టం చేశారు. కాళేశ్వరం వివాదం చుట్టూ జరుగుతున్న రాజకీయ దాడులలో భాగంగానే కవిత ఈ వ్యాఖ్యలు చేసినట్లు భావిస్తున్నారు.౦

## 69 వ ఆల్ ఇండియా పోలీస్ డ్యూటీ మీట్ కి అసిస్టెంట్ కోచ్ గా ఎంపికైన మహబూబాబాద్ జిల్లా పోలీస్ కానిస్టేబుల్ అంజయ్య



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి లోకల్ గైడ్ :మహబూబాబాద్ జిల్లా ఎస్పీ కార్యాలయంలోగతంలో లో జరిగిన 61,68 వ ఆల్ ఇండియా పోలీస్ డ్యూటీ మీట్ చెన్నై లో బ్రాంజ్ , జార?ండ్ లో సిల్వర్ మెడల్ సాధించిన అంజయ్య అభినందనలుతెలిపిన జిల్లా ఎస్పీ శ్రీ సుధీర్ రాంనాథ్ కేకాన్, ఐపీఎస్ మహారాష్ట్ర, పూణే 2025 ఆక్టోబర్ లో జరిగే 69 వ ఆల్ ఇండియా పోలిస్ డ్యూటీ మీట్ కు నెల రోజుల పాటు సెక్యూరిటీ వింగ్ మొయినాబాద్ లో రూమ్ సెర్చ్,వెహికల్ సెర్చ్,గ్రౌండ్ సెర్చ్ ,యాక్సిస్ కంట్రోల్ లో పాల్గొనే వాళ్లకు చీఫ్ కోచ్ ఎస్పీ రామకృష్ణ ఆధ్వర్యంలో అసిస్టెంట్ కోచ్ గా మహబూబాబాద్ జిల్లా నుండి బాంబ్ స్క్వాడ్ కానిస్టేబుల్ అంజయ్య ఎంపికైన సందర్భంగా ఈరోజు జిల్లా ఎస్పీ శ్రీ సుధీర్ రాంనాథ్ కేకాన్ ఐపిఎస్ మర్యాదపూర్వకంగా కలిసి పూల బొకే నీ అందజేశారు,ఎస్పీ వారికి శాలువా కప్పి అభినందనలు తెలిపారు

## ఆధునిక వసతులతో ప్రభుత్వ కార్యాలయాలు

-పరిశీలించిన..ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



పఠాన్ చేరు, (లోకల్ గైడ్ ప్రతినిధి): పఠాన్ చేరులో ప్రజలకు మెరుగైన పరిపాలన అందించేందుకు ఆధునిక వసతులతో ప్రభుత్వ కార్యాలయాల నిర్మాణ పనులు వేగంగా కొనసాగుతున్నాయి. బుధవారం ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి బ్లాక్ ఆఫీస్ ప్రాంగణంలో జరుగుతున్న పీవీ నరసింహారావు ఆడిటోరియం, ఇంజనీరింగ్ బిల్డింగ్ పనులను స్వయంగా పరిశీలించారు. 16 కోట్ల రూపాయల వ్యయంతో అత్యాధునిక సౌకర్యాలతో ఆడిటోరియం నిర్మాణం జరుగుతుండగా, రెండు కోట్ల రూపాయలతో ఇంజనీరింగ్ శాఖల కోసం ప్రత్యేక భవనం నిర్మాణం జరుగుతోంది. పంచాయతీరాజ్, నీటిపారుదల, ఆర్ అండ్ బి, గ్రామీణ నీటిపారుదల శాఖలు ఒకే చోట సేవలు అందించేలా 5 వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో జి ప్లస్ వన్ పద్ధతిలో భవనం రూపుదిద్దుకుంటోంది. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. నిర్దేశిత గడువులోనే పనులు పూర్తి చేసి, త్వరలోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ఆడిటోరియం, ఇంజనీరింగ్ భవనం, సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి ప్రారంభోత్సవాలు నిర్వహించనున్నాం. ఆడిటోరియంలో ఒకేసారి రెండు అంతస్తులలో 2 వేల మందికి పైగా సమావేశాలు నిర్వహించే అవకాశం ఉంటుంది. ఇది నియోజక వర్గానికి తలమానికంగా నిలుస్తుంది అని అన్నారు. అలాగే ఆడిటోరియం ఎదురుగా మాజీ ప్రధాని పీవీ నరసింహారావు కాంస్య విగ్రహం ఏర్పాటు చేస్తామని ప్రకటించారు. అనంతరం గౌతమ్‌నగర్ ప్రభుత్వ



ప్రాథమిక పాఠశాలను సందర్శించిన ఆయన, విద్యార్థుల సంఖ్య పెరుగుతున్న దృష్ట్యా కొత్త భవనం నిర్మాణానికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. ఈ పరిశీలన కార్యక్రమంలో పంచాయతీ రాజ్, నీటిపారుదల, జిహెచ్ఎంసి, విద్యాశాఖ అధికారులతో పాటు స్థానిక ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు

# నేడు పాత వస్తువుల వేలంపాట

గద్వాల, లోకల్ గైడ్ :గురువారం ఉదయం 10 గంటలకు జిల్లా పోలీస్ సాయుధదళ కార్యాలయం ( రెండో రైల్వే గేట్ దగ్గర ఉన్న) లో పాత వస్తువుల వేలంపాట నిర్వహించడం జరుగుతుందని జిల్లా ఎస్పీ టి. శ్రీనివాస రావు ఒక ప్రకటనలో తెలిపారు. పోలీస్ మోటార్ ట్రాన్స్పోర్ట్ సెక్షన్ కి సంబంధించి పాత వస్తువులైన టైర్స్, ట్యూబ్స్, బ్యాటరీస్, ఇతర స్పేర్ పోర్ట్స్ బహిరంగ వేలంపాటలో అమ్మకానికి పెట్టడం జరిగిందన్నారు. ఆసక్తి గల బిడ్డర్స్ పాత సాయుధదళ పోలీస్ కార్యాలయంలో నిర్వహించే వేలం పాటలో పాల్గొనాలని జిల్లా ఎస్పీ తెలిపారు. పూర్తి వివరాలకు 8712670281, 9010962342 నెంబర్ లను సంప్రదించాలని తెలిపారు.

## మసీద్ బండలో శివాలయం యూత్ అసోసియేషన్

### -ఆధ్వర్యంలో ఘనంగా వినాయక నిమజ్జనం





శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి): మసీద్ బండలోని శివాలయం యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వినాయక నవరాత్రుల సందర్భంగా విగ్రహ నిమజ్జనం అంగరంగ వైభవంగా జరిగింది. డోలు బాజాలతో, నృత్యాలతో, యువత ఉత్సాహభరితంగా పాల్గొనడంతో ఊరేగింపు సందడి వాతావరణాన్ని నెలకొల్పింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మారబోయిన రవి యాదవ్ స్థానిక యువతతో కలిసి నిమజ్జనంలో పాలుపంచు కున్నారు. ఈ సందర్భంగా రవి యాదవ్ మాట్లాడుతూ.. వినాయక చవితి పండుగ కులమత భేదాలు లేకుండా అందరిని ఒకే వేదికపైకి తీసుకువచ్చే సమైక్యతా పండుగ అని, ప్రతి సంవత్సరం ఇలాంటి ఉత్సవాలు సోదరభావాన్ని మరింత బలపరుస్తాయి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కె ఎన్ రాములు, నాయకులు, కార్యకర్తలు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులతో పనులు చేయిస్తే చట్టపరమైన చర్యలు




గట్టు,లోకల్ గైడ్ :పాఠశాలలో చదువుకుంటున్న బాల, బాలికలతో పొలం, ఇతర పనులు చేయిస్తే వారిపై చర్యలు తప్పవని గట్టు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నల్లా రెడ్డి హెచ్చరించారు. ఇక్కడి పాఠశాలలో ఇటీవల హాజరు శాతం తగ్గిపోతున్న కారణంగా, బుధవారం ఉపాధ్యాయులు పొలాలకు చేరుకొని విద్యార్థుల తల్లి దండ్రులతో మాట్లాడారు. పిల్లలను బడి మాన్పించి వ్యవసాయం పనులు చేయించడం మంచిది కాదని, వారిని చదువులకు దూరం చేయొద్దని సూచించారు. పొలాల్లో ఉన్న బాలలను పాఠశాలకు చేర్చారు. కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం, తదితరులు పాల్గొన్నారు.

## ఫీజు రీయింబర్స్‌మెంట్ స్కాలర్‌షిప్‌లను వెంటనే రిలీజ్ చేయాలి : ఏబీవీపీ గేట్ మీటింగ్ - ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సంగన మోని బంగారు బాబు



నాగర్ కర్నూల్ జిల్లాలోకల్ గైడ్ :అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు ఈరోజు నాగర్ కర్నూల్ జిల్లా లోని ప్రభుత్వ డిగ్రీ సైన్స్ కళాశాల వద్ద గేట్ మీటింగ్‌లు నిర్వహించబడ్డాయి. పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లను వెంటనే రిలీజ్ చేయాలని డిమాండ్ చేస్తూ ఏబీవీపీ వనపర్తి శాఖ ఆధ్వర్యంలో విద్యార్థులు ఆందోళన చేపట్టారు.ఈ సందర్భంగా ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బంగారు బాబు మాట్లాడుతూ:%-%"ఇప్పటికి రాష్ట్రం అంతటా దాదాపు 13 లక్షల మంది బడుగు, బలహీన వర్గాల విద్యార్థులు బోల్డంత కష్టాలు పడ్తున్నారు. ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ డబ్బులు రాకపోవడంతో ప్రైవేట్ కాలేజీ యాజమాన్యాలు విద్యార్థులపై ఒత్తిడి పెంచి, బలవంతంగా ఫీజులు వసూలు చేస్తున్నారు. అప్పులు తెచ్చి కాలేజీలు నడపలేమంటూ పరీక్షలకే బహిష్కరిస్తున్నారు. చివరికి మోసపోతున్నది మాత్రం నిరపరాధ విద్యార్థులే" అని ఆయన మండిపడ్డారు.సర్టిఫికెట్ల కోసం విద్యార్థులు కాలేజీ చుట్టూ తిరుగుతూ అవమానాలు ఎదుర్కుంటున్నారు. రాష్ట్ర ప్రభుత్వం మాత్రం చేతులు కట్టుకుని కూర్చుంది. గత ప్రభుత్వం విద్యార్థుల్ని పట్టించుకోలేదు, అందుకే ప్రజలు దించేశారు. ఇప్పుడు అధికారంలో ఉన్న ప్రభుత్వం కూడా అదే నిర్లక్ష్య వైఖరి చూపుతోంది. ఇది విద్యార్థుల భవిష్యత్తుతో ఆటలాడటమే" అని ఆయన తీవ్రంగా విమర్శించారు.ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లు వెంటనే రిలీజ్ చేయకపోతే ఏబీవీపీ రాష్ట్రం అంతా పెద్ద ఎత్తున ఆందోళనలు చేస్తుంది. అవసరమైతే ఉద్యమం మరింత ఉధృతం చేస్తాం" అని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ ప్రసాద్ కుమార్, జిల్లా కేలో భారత్ కన్వీనర్ రమేష్, నగర సంయుక్త కార్యదర్శి మల్లేష్ యాదవ్, కళాశాల ప్రెసిడెంట్ శివ, ఏబీవీపీ నాయకులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## మియాపూర్ లో వినాయక చవితి వేడుకలలో

### -పాల్గొన్న కార్పొరేటర్..ఉప్పలపాటి శ్రీకాంత్



శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి): మియాపూర్ వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించు కుని మియాపూర్ డివిజన్ పరిధిలోని మియాపూర్ విలేజ్, చిరంజీవి నగర్, న్యూ కాలనీ, ఏం.ఏ.నగర్, పిఎ నగర్ కాలనీలలో ఏర్పాటు చేసిన వినాయక మండపా లలో ప్రత్యేక పూజలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాలలో మియాపూర్ డివిజన్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ ముఖ్యఅతిథిగా పాల్గొని కాలనీ వాసులతో కలిసి విఘ్నేశ్వరునికి పూజలు చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ శ్రీకాంత్ మాట్లాడుతూ..విఘ్నాలు తొలగించే విఘ్నేశ్వరుడు మన మియాపూర్ డివిజన్ ప్రజలందరికి సుఖశాంతులు, ఆనందాలు నింపాలని కోరుకుంటున్నాను. ప్రతి కుటుంబం అభివృద్ధి చెందాలని, ఆరోగ్యంగా ఉండాలని విఘ్నేశ్వరుని ప్రార్థిస్తున్నాను అని అన్నారు.వినాయక మండపాల వద్ద స్థానిక భక్తులు, కాలనీ వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొని పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ కాలనీల కమిటీ సభ్యులు, భక్తులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎ సి బి వలలో మున్సిపల్ ఉద్యోగి




నిజామాబాదు ,లోకల్ గైడ్ :తరుచూ ఏసిబి ఆకస్మిక దాడులు చేస్తున్న అవినీతిపరుల్లో మారుపు రావడం లేదు . కార్యాలయాల్లో పనుల నిమిత్తం వచ్చే వారి నుంచి ఏదో రూపంలా లంచాలు తీసుకొంటేనే ఉన్నారు . నిజామాబాద్? నగరపాలక సంస్థలో బుధవారం ఏసీబీ దాడులు కలకలం కల్గించింది . కార్యాలయంలో అధికారులు సోదాలు చేపట్టారు . మొదట రెవెన్యూ సెక్షన్?లో సోదాలు నిర్వహించారు . మున్సిపల్ ఆర్?ఐ శ్రీనివాస్? ఓ వ్యక్తి నుంచి లంచం తీసుకుంటుండగా.. అధికారులు రెడ్? హ్యాండెడ్?గా పట్టుకున్నట్లు కార్యాలయ వర్గాలు తెలిపాయి . ఇంకా పూర్తివివరాలు ఎసీబీ నుండి తెలియాల్సి ఉంది.

## కొందర్గు మండలానికి కొత్త వెలుగులు..

### రూ. 12 లక్షల చొప్పున మూడు అంగన్వాడీ భవనాలు మంజూరు

### కల్వర్టులు, వంతెనల మరమ్మత్తులకు భారీగా నిధులు

### ఎమ్మెల్యే శంకర్ సమక్షంలో కాంగ్రెస్ నాయకుడు పురుషోత్తం రెడ్డి వెల్లడి



( లోకల్ గైడ్ కొందుర్గ్ )కొందుర్గు మండలానికి కొత్త అభివృద్ధి వెలుగులు పరిచే దిశగా అడుగు ముందుకు వేసినట్లు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఏర్పాటుచేసిన మీడియా సమావేశం సందర్భంగా కాంగ్రెస్ పార్లమెంటరీ నాయకుడు పురుషోత్తం రెడ్డి తెలిపారు. క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో అభివృద్ధికి సంబంధించిన వివరాలను పార్టీ పార్లమెంటరీ నాయకుడు పురుషోత్తం రెడ్డి వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలానికి ఎమ్మెల్యే వీళ్ళపల్లి శంకర్ సహకారంతో



మహర్దశ వచ్చిందని అన్నారు. రూ.36 లక్షలతో మండలంలోని శ్రీరంగాపూర్, చెరుకుపల్లి, వెంకిర్యాలలో రెండు భవనాలు మంజూరు చేసినట్లు వెల్లడించారు. అదేవిధంగా ఉత్తరాస్పల్లి-టేకులపల్లి మధ్యన రోడ్డు మరమ్మతులకు రూ. 1 కోటి 26 లక్షలు, తంగేళ్లపల్లి, చించోడు గ్రామాల మధ్యన వందన మరమ్మత్తులకు 1 కోటి 98 లక్షలు, అదేవిధంగా రేగడి చిలకమర్రి, తంగేళ్లపల్లి, గంగన్నగూడ రహదారుల పరిధిలో కల్వర్టులు, చిన్న వంతెనల మరమ్మతులకు 1 కోటి 36 లక్షలతో మరమ్మత్తు పనులు చేపట్టనున్నట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ఏకీకృత పాఠశాల కొందుర్గు మండలానికి మంజూరు చేయడంతో పాటు, పలు రహదారులకు ఎమ్మెల్యే నిధులు మంజూరు చేశారని, ఆయన ఆధ్వర్యంలో కొందర్గుకు మండలం అభివృద్ధి దిశగా వేగంగా అడుగులు ముందుకు వేస్తుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సమక్షంలో గురువారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశం సందర్భంగా పురుషోత్తం రెడ్డి మీడియా ముందు వివరాలను వెల్లడించారు. ఈ విలేకరుల సమావేశంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మహమ్మద్ అలీ ఖాన్ బాబర్, పార్టీ అధ్యక్షులు కృష్ణారెడ్డి, కే చెన్నయ్య, వీరేశం, చెంది తిరుపతిరెడ్డి, రఘునాయక్, మసూద్ అలీ ఖాన్, మొహమ్మద్ ఇబ్రహీం, జాకారం చంద్రశేఖర్, సయ్యద్ ఖదీర్, లింగారెడ్డిగూడెం అశోక్, సింగారం దర్శన్, రాయికల్ శ్రీనివాస్, ముబారక్ అలీ ఖాన్, కుందుర్గు నాయకులు జితేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## తాటికుంట రిజర్వాయర్ లో భార్య భర్తలు గల్లంతు

### - సంఘటన స్థలాన్ని పరిశీలించిన జిల్లా ఎస్పీ టి. శ్రీనివాస రావు, ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి.





గద్వాల, లోకల్ గైడ్ :మల్దకల్ మండలంలోని తాటికుంట గ్రామ శివారులో గల రిజర్వాయర్లో అదే గ్రామానికి చెందిన భార్య భర్తలు బోయరాముడు, సంధ్య లు మంగళవారం సాయంత్రం గల్లంతయ్యారు. సాయంత్రం సమయంలో చేపల వేటకు అని రిజర్వాయర్లోకి వెళ్లినట్లు తెలుస్తోంది. రాత్రి ఇంటికి, పొలం దగ్గరకు తిరిగి రాకపోవడంతో ప్రమాదానికి గురైనట్లు గ్రామస్తులు తెలిపారు. విషయం తెలుసుకున్న జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు, గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి, జిల్లా అధికారులు బుధవారం తాటికుంట రిజర్వాయర్ దగ్గరకు చేరుకున్నారు.



జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు డిఎస్పి మొగులయ్య పోలీస్ సిబ్బందితో కలిసి బోటులో రిజర్వాయర్ లో గాలింపు చర్యలు చేపట్టారు. గ్రామస్థులు ఇచ్చిన సమాచారంతో ప్రభుత్వం యంత్రాగం వారిని గుర్తించేందుకు పోలీస్, ఫైర్ ఎస్.డి.ఆర్.ఎఫ్ బృందాలతో రిజర్వాయర్ లో గాలింపు చేపట్టింది. అనంతరం సంఘటనకు సంబంధించి జిల్లా ఎస్పీ, గద్వాల ఎమ్మెల్యే కు పోలీస్, ఫైర్ సిబ్బంది, ఎస్.డి.ఆర్.ఎఫ్ సిబ్బంది ఇప్పటి వరకు తీసుకున్న చర్యలను, లాస్ట్ ఫోన్ సిగ్నల్ అందిన వివరాలు వారికీ వివరించారు. మరిన్ని చర్యలు తీసుకొని వీలైనంత త్వరగా గుర్తించాలని తెలియజేస్తూ ఎస్.డి.ఆర్.ఎఫ్ కి తగిన సూచించారు. తాటికుంట రిజర్వాయర్ లో గల్లంతైన దంపతుల పిల్లలను జిల్లా ఎస్పీ, గద్వాల ఎమ్మెల్యే పరామర్శించి ప్రభుత్వం తరపున అన్ని విధాలుగా అండగా ఉంటామని తెలియజేశారు. వీరి వెంట డి.ఎస్.పి. వై. మొగిలయ్య, గద్వాల సిఐ శ్రీను, ఎస్.డి.ఆర్.ఎఫ్. ఆర్.ఐ. ఎమ్మార్వో జాన్సీ, గట్టు ఎస్సై కే.టీ. మల్లేష్, పోలీస్ సిబ్బంది, ఫైర్ సిబ్బంది, ఎస్.డి.ఆర్.ఎఫ్. బృందాలు, పాల్గొన్నారు.

# ఐ.డీ.ఓ.సీలో వినాయకునికి ప్రత్యేక పూజలు





నిజామాబాద్, లోకల్ గైడ్ : వినాయక చవితి వేడుకల్లో భాగంగా నిజామాబాద్ సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ ప్రాంగణం (కలెక్టరేట్)లో ప్రతిష్ఠించిన వినాయకుడికి మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులు భక్తి శ్రద్ధలతో పాల్గొన్నారు. వేద బ్రాహ్మణులచే సాంప్రదాయబద్ధంగా కుంకుమ పూజ నిర్వహించి ప్రసాద వితరణ గావించారు. రోజువారీగా వివిధ శాఖల ఆధ్వర్యంలో వినాయకుడికి భక్తి శ్రద్ధలతో పూజలు జరిపిస్తున్నారు. పూజలో అధిక సంఖ్యలో మహిళా భక్తులు పాల్గొన్నారు

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను

### ప్రారంభించిన ప్రభుత్వ విప్



తుర్కపల్లి, సెప్టెంబర్ 3 (లోకల్ గైడ్)తుర్కపల్లి మండలం వీరారెడ్డిపల్లి గ్రామంలో 25 ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వగా 15 మంది లబ్ధిదారులు ఇండ్లకు ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ముగ్గు పోసి, కొబ్బరికాయలు కొట్టి పనులను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇచ్చిన ఇండ్లను త్వరితగతిన నిర్మాణం చేసుకోవాలని, మిగతా అర్హులైన వారికి రెండో విడతలో ఇల్లు ఇవ్వడం జరుగుతుందని అన్నారు. ఆర్థిక సమస్య ఉంటే మహిళ సంఘాలలో లక్ష రూపాయల వరకు సహాయం అందిస్తామని, దానితోపాటు వికలాంగులకు బీర్ల ఫౌండేషన్ సౌజన్యంతో 50 బస్తాల సిమెంట్ కూడా సహాయం చేస్తామని అన్నారు. గ్రామంలో ఎవరు మొదటగా ఇల్లు నిర్మాణం చేస్తారో వారి గృహప్రవేశానికి వచ్చి పట్టుబట్టలతో పాటు, యాట పొట్టేలు అందజేస్తామని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో రాష్ట్రంలో ఆలేరు నియోజకవర్గ మొదటి స్థానంలో ఉందని అన్నారు. ఆలేరు నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి పథంలో నడుపుతున్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రి చొరవతో ఆలేరు నియోజకవర్గానికి మొదటి విడత 3700 ఇండ్లు మంజూరైనాయని అన్ని నిర్మాణ పనులు సాగుతున్నట్లు తెలిపారు. రాని వాళ్ళు అధైర్యపడవద్దని రెండో విడతలో అర్హులందరికీ అందజేస్తామని అన్నారు. గత పది ఏళ్ల పాలనలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఒక్క ఇల్లు కూడా ఇవ్వలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన 20 నెలల్లోనే నియోజకవర్గంలో 3700 ఇండ్లు ఇవ్వడం ప్రజా పాలనకు నిదర్శనం అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలేరు మార్కెట్ కమిటీ చైర్పర్సన్ అయినాల చైతన్య మహేందర్ రెడ్డి, ఎంపీడీవో లెంకల గీతారెడ్డి ,కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ధనావత్ శంకర్ నాయక్, వర్కింగ్ ప్రెసిడెంట్ చాడ భాస్కర్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు భాస్కర్ నాయక్, మాజీ ఎంపీటీసీ కానుగంటి శ్రీనివాస్ యాదవ్, జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ దొంకని వెంకటేష్ యాదవ్. ఓ బి సి జిల్లా కోఆర్డినేటర్ దేవరుప్పల ఐలయ్య, బీసీ సెల్ మండల అధ్యక్షుడు రామగొని వెంకటేష్ గౌడ్ యూత్ అధ్యక్షుడు వల్లపు రమేష్, మండల ఉపాధ్యక్షులు భూక్య రాజారాం నాయక్, పనగట్ల సుదర్శన్ గౌడ్ బొత్త రాములు, కిసాన్ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు ఎడ్ల చంద్రశేఖర్ రెడ్డి, మాజీ సర్పంచులు ఏలగల వెంకటేశ్వర్లు, బాబు నాయక్, మాజీ ఉపసర్పంచులు సముద్రాల వెంకటేష్, మనోహర్ రెడ్డి నాయకులు బాలు యాదవ్, జింకల ఎల్లేష్ యాదవ్, గుర్రాల కనకరాజు, సురేందర్ నాయక్ పాల్గొన్నారు.

## పార్కు కబ్జాపై హైడ్రాకు ఫిర్యాదు

### -చేసిన మిద్దెల..మల్లారెడ్డి





శేరిలింగంపల్లి, లోకల్ గైడ్ (ప్రతినిధి): హాఫీజ్ పేట్ డివిజన్ పరిధిలోని హుడా కాలనీలో, మంజీరా రోడ్ వద్ద ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ సమీపంలో ఉన్న సుమారు 200 గజాల పార్కు స్థలం (ప్రస్తుతం మార్కెట్ రేట్ ప్రకారం దాదాపు 4 కోట్ల విలువ ఉన్నది కబ్జా అయిందని కాంగ్రెస్ పార్టీ సిఎం రేవంత్ రెడ్డి తలపెట్టిన ప్రజావాణి కార్యక్రమం నుండి ఇప్పటివరకు దాదాపు పదిసార్లు జిహెచ్ఎంసి సర్కిల్ 21 అధికారులకు ఫిర్యాదు చేసినా స్పందన రాలేదు అని, శేరిలింగంపల్లి నియోజకవర్గం బిఆర్ఎస్ ఉపాధ్యక్షులు మిద్దెల మల్లారెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో మల్లారెడ్డి మంగళవారం హైడ్రా కమిషనర్ రంగనాథ్ కు ఫిర్యాదు చేయగా, వారు సానుకూలంగా స్పందించి ఈ విషయాన్ని సిఐ రాజశేఖర్ కు అప్పగించినట్లు తెలిపారు. రేపటిలోగా పరిశీలించి చర్యలు తీసుకుంటామని సిఐ హామీ ఇచ్చినట్టు ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వ స్థలాలు, ముఖ్యంగా పార్కులు ప్రజలకు ఎంతో ఉపయోగకరమైనవి. వాటిని కబ్జా చేయడం రాబోయే తరాలకు ఇబ్బందులు కలిగించే ప్రమాదం ఉంది. అందువల్ల ఈ పార్కును అభివృద్ధి చేసి ప్రజలకు అంకితం చేయాలని నేను డిమాండ్ చేస్తున్నాను అని అన్నారు.

## ఎరువుల గోడౌన్, పల్లె దవాఖాన ను తనిఖీ చేసిన కలెక్టర్



నిజామాబాద్, లోకల్ గైడ్ :నిజామాబాదు జిల్లా జక్రాన్ పల్లి, డిచ్పల్లి మండలాల్లో కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి బుధవారం ఆకస్మిక తనిఖీలు చేశారు. డిచ్పల్లి మండలం నడిపల్లి గ్రామంలోని పల్లె దవాఖానాను కలెక్టర్ సందర్శించారు . ప్రజలకు అందిస్తున్న వైద్య సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. సిబ్బంది హాజరును తనిఖీ చేశారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని, సీజనల్ వ్యాధులు సోకకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. అంతకుముందు కలెక్టర్ జక్రాన్పల్లి మండలం పడకల్ గ్రామంలో సహకార సంఘం ఆధ్వర్యంలో కొనసాగుతున్న ఎరువుల గోడౌన్ ను తనిఖీ చేశారు. గిడ్డంగిలో నిలువ ఉన్న ఎరువులను పరిశీలించారు. ఈ సీజన్ లో ఇంకా ఎంత మొత్తంలో యూరియా ఎరువుల అవసరం పడుతుందని ఆరా తీశారు. స్టాక్ కొంత మిగిలి ఉండగానే, ఇండెంట్ పెట్టి కొత్త స్టాక్ తెప్పించుకోవాలని మండల వ్యవసాయ అధికారిణి దేవికకు సూచించారు. ప్రస్తుత ఖరీఫ్ తరహాలోనే వచ్చే యాసంగి సీజన్ కు సంబంధించి కూడా ఎరువుల కొరత తలెత్తకుండా రైతుల అవసరాలకు సరిపడా ఎరువులు అందుబాటులో ఉండేలా ఇప్పటి నుండే ప్రణాళికాబద్ధంగా వ్యవహరించాలని అన్నారు. కాగా, పడకల్ గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల ప్రగతి గురించి కలెక్టర్ గ్రామ పంచాయతీ కార్యదర్శి రాకేష్ ను అడిగి తెలుసుకున్నారు. ఇల్లు మంజూరు అయిన లబ్ధిదారులు అందరూ నిర్మాణాలు చేపట్టేలా క్షేత్రస్థాయిలో పక్కాగా పర్యవేక్షణ జరపాలన్నారు. కలెక్టర్ వెంట స్థానిక అధికారులు ఉన్నారు

# సపోషిత్ గ్రామ పంచాయితీ అభియాన్



నిజామాబాదు , లోకల్ గైడ్ :నిజామాబాదు మహిళా శిశు సంక్షేమ శాఖాజిల్లా సంక్షేమ అధికారి ఆధ్వర్యంలో బుధవారం సపోషిత్ గ్రామ పంచాయతీ అభియాన్ సమావేశం ఏర్పాటు చేశారు . సపోషిత్ గ్రామ పంచాయతీ అభియాన్ లో ఎన్నిక కాబడిన మునిపల్లి, నల్లూరు దుబ్బ తాండ, వెంకటాపూర్ గ్రామాలలో రాజస్థాన్ నుండి వచ్చిన ఓం ప్రకాష్ డిప్యూటీ డైరెక్టర్ , సి డి పి వో రావత్ రామ్ , స్టేట్




కోఆర్డినేటర్ మెర్విన్ పాల్గొని మూడు రోజుల నుండి క్షేత్ర స్థాయిలో అంగన్వాడీ కేంద్రాలలో గమనించిన అంశాల గురించి సీ డీ పి వో లకు, సూపర్ వైజర్ లకు పోషణ్ అభియాన్ సిబ్బందికి దిశా నిర్దేశం చేశారు . పోషణ్ ట్రాకర్ లో నింపబడిన వివరాల ఆధారముగా సపోషిత్ గ్రామ పంచాయతీ లు ఎన్నిక కాబడతాయి . కాబట్టి సరైన వివరాలు నమోదు చేయాలని చెప్పారు . ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ కార్యాలయము నుండి వచ్చిన ఎక్బాల్ కు జల్లాకి మంజూరు ఐన 300 అంగన్వాడీ కేంద్రాలలో న్యూట్రి గార్డెన్ లు పెంచడానికి సహాయ సహకారాలు అందించాలని జిల్లా సంక్షేమ అధికారి కోరారు.

# మహా అన్నప్రసాదం గుండ్లగడ్డ కిష్టబావి గణపతి ఆలయం



జనగామ జిల్లా. లోకల్ గైడ్ ప్రతినిధి):- జనగామ పట్టణంలో గుండ్లగడ్డ కృష్ణభావి వద్ద ఉన్న గణపతి ఆలయం వద్ద జరుగుతున్న మహా అన్నప్రసాదం కార్యక్రమం. శ్రీ లక్ష్మి గణపతి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో. బుధవారం రోజు అన్న ప్రసాదం చేయడం జరిగింది. అన్నప్రసాదం దాత దుబ్బాక బాలయ్య -పద్మ దంపతులు రాఘవేంద్ర బిజానకి, మెట్టు సురేష్ -వందన,, మనుమడు ఆర్యన్ తేజ్, మనుమరాలు



ధ్రువంషా, ఈ కార్యక్రమంలో గణపతి కార్యకర్తలు మాట్లాడుతూ గత 38 సంవత్సరాల నుండి గణపతి నవరాత్రులు చేయడం జరుగుతున్నది. గణపతి చాలా మహిమగల గణపయ్య కోరిన కోరికలు నెరవేర్చేవారు అని తెలిపారు. శ్రీ లక్ష్మి గణపతి ఉత్సవ కమిటీ. కార్యకర్తలు గుదినేని త్రియంబకేష్, ఆకుల నరేష్, చేల్లోజు నవీన్ కుమార్, గట్టు దామోదర్,గట్టు రమేష్, శివ కుమార్. లింగమూర్తి , మంచి కట్ల రాజేష్, శంకర్ ప్రసాద్.బాబురావు, సత్తయ్య, గోగీకర్ శివాజీ , సిరిమల్లె అనిల్, బొల్లం నరేష్ కట్కూరి రామకృష్ణ, నార్ల సాయి, మిట్టు తదితరులు పాల్గొన్నారు,

# అమీన్ పూర్ లో వినాయక నవరాత్రి ఉత్సవాలు

-అన్నప్రసాద వితరణను ప్రారంభించిన

-మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి, రుశ్వంత్ రెడ్డి



పఠాన్ చేరు, (లోకల్ గైడ్ ప్రతినిధి): వినాయక నవరాత్రి ఉత్సవాల సందర్భంగా అమీన్ పూర్ మున్సిపల్ పరిధిలోని వివిధ కాలనీలలో ఏర్పాటు చేసిన వినాయక మండపాలను మాజీ మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి, యువ నాయకుడు తుమ్మల రుశ్వంత్ రెడ్డి దర్శించుకుని అన్నప్రసాద వితరణ కార్య క్రమాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా స్థానికులు హర్షం వ్యక్తం చేస్తూ పెద్ద సంఖ్యలో కార్యక్రమంలో పాల్గొన్నారు. వినాయక మండపాలను సందర్శించిన పాండురంగా రెడ్డి, రుశ్వంత్ రెడ్డి కాలనీ వాసులతో మాట్లాడుతూ.. గణనాథుని ఆశీస్సులతో ప్రజలందరూ సుఖశాంతు లతో ఆయురారోగ్యాలతో ఉండాలని వారు ఆకాంక్షించారు. సాంప్రదాయాల పరిరక్షణతో పాటు ఐక్యత, సోదరభావం పెంపొందించేలా వినాయక నవరాత్రి ఉత్సవాలు ఎంతో గొప్పవని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ కల్పన ఉపేందర్ రెడ్డి, సదువు మల్లేష్, సీనియర్ నాయకులు దాసు యాదవ్, కొల్లూరి యాదగిరి, సత్యనారాయణ, కొండకళ్ళ రవీందర్, టీపిఆర్ యువసేన సభ్యులు, కాలనీ వాసులు, తదితరులు పాల్గొన్నారు.

# కొందుర్గు లో గణపతి హెూమం పాల్గొన్న కొందుర్గ్ మాజీ వైస్ ఎంపీపీ రాజేష్ పటేల్




( లోకల్ గైడ్ కొందుర్గ్ )రంగారెడ్డి జిల్లా కొందుర్గు మండల కేంద్రం లోని ఉమా మహేశ్వర కాలనీలో ఏర్పాటు చేసిన వినాయక మంటపం వద్ద కాలనీ వినాయక కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణపతి హెూమంలో కొందుర్గు మాజీ వైస్ ఎంపీపీ రాజేష్ పటేల్ పాల్గొన్నారు.స్థానిక పూజారి భరత్ పంతులు ఆధ్వర్యంలో ఈ రోజు గణపతి హెూమం కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన అన్న ప్రసాద వితరణ కార్యక్రమం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలోరాజేష్ పటేల్, రామకృష్ణ, సున్నాల శ్రీనివాస్, దర్గా రాంచంద్రయ్య, కృష్ణ, ప్రభాకర్, లింగం, సచిన్, చెన్నయ్య, శ్రీశైలం, ప్రేమ్,శేఖర్, ప్రశాంత్ రెడ్డి,కమిటీ సభ్యులు: శ్రీకాంత్,తేజ, సాయి,రఘు, నరేష్, వినోద్, విష్ణు, వంశి, శేఖర్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.




# అకాల వర్షాలకు నష్టపోయిన రైతులకు ప్రభుత్వం ఆదుకోవాలి

సిపిఐ జిల్లా కమిటీ సభ్యులు గోపాల్ రెడ్డి



పరిగి/వికారాబాద్ జిల్లా లోకల్ గైడ్:పరిగి మండలం అకాల వర్షాలతోపంటనష్టం జరిగిన వివిధ గ్రామాలలో సీపీఐ బృందం పర్యటించడం జరిగింది ఈసందర్భంగా సీపీఐ జిల్లా కమిటీ సభ్యులు గోపాల్ రెడ్డి,ఎం.వెంకటేష్ లు మాట్లాడుతూ అరుకాలం కష్టపడి పండించిన పంటలు అకాల వర్షాలతో పత్తి మొక్కజొన్న,కంది, పెసర, బెబ్బరా, వివిధ పంటలు నష్టం జరిగింది .ప్రభుత్వ సంబంధించిన అధికారులు పరిశీలన చేసి రైతులకు ఎకరాకు ( 30000 ) ముప్పై వేల రూపాయలు నష్ట పరిహారం చెల్లించాలని వారు డిమాండ్ చేయడం జరిగింది.ఈకార్యక్రమంలో సీపీఐ నాయకులు రాంచెంద్రయ్య, యాదయ్య, నజీర్, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# కొత్తపేట గ్రామంలో 156,157,158,159 బూతులలో శక్తి కేంద్రం ఇంచార్జ్ పులి శ్రీకాంత్ ఆధ్వర్యంలో కరపత్రాల పంపిణీ

ముఖ్య అతిథులుగా కేశంపేట మండలం స్థానిక సంస్థల ఎన్నికల కన్వీనర్ కంచుకోట మహేష్ బిజెపి మాజీ వైస్ ఎంపీపీ పసుల నరసింహ యాదవ్



లోకల్ గైడ్ కేశంపేట:కేశంపేట మండలం కొత్తపేట గ్రామంలో 156,157, 158,159 బూతులలో భారతీయ జనతా పార్టీ కేశంపేట నాయకులు కరపత్రాల పంపిణీ చేశారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో కచ్చితంగా భారతీయ జనతా పార్టీ ఎంపీటీసీ, సర్పంచులను కచ్చితంగా గెలిచే దిశగా కార్యకర్తలు పని చేయాలని కోరారు. గ్రామాలలో కాంగ్రెస్ మరియు బిఆర్ఎస్ పార్టీల పైన ప్రజలు నమ్మకం కోల్పోయారు. ఈ రెండు పార్టీల పాలన చూసి, భారతీయ జనతా పార్టీ పై ప్రజలు నిండు విశ్వాసంతో ఉండి నరేంద్ర మోడీ ని ఆదరిస్తున్న విషయం గుర్తుంచుకొని కార్యకర్తలు మరింత ఉత్సాహంతో పని చేయాలని దిశా నిర్దేశం చేశారు.ఈ కార్యక్రమంలో కేశంపేట మండల ప్రధాన కార్యదర్శిలు తట్టెపల్లి నరసింహ, కల్వకోలు తిరుపతి, మండల కోశాధికారి పాలది శ్రీనివాస్ బిజెపి సీనియర్ నాయకులు కుమారస్వామి గుప్తా యాదగిరి గౌడ్, పుట్నాల పాండు, తలసాని పవన్ కుమార్ రెడ్డి,పారసాని జగన్, పారసానీ శివ, పుట్నాల రాఘవేందర్, సిద్ధమోని శ్రీనివాస్ గౌడ్, పుట్నాల గణేష్ , పాపని రాజేష్ ,దాసరిమహేశ్ మరియు భారతీయ జనతా పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# హైదరాబాద్ వెళ్ళడానికి అన్ని ఏర్పాట్లు చేయాలి

- రెవెన్యూ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ లోకేష్ కుమార్.




గద్వాల, లోకల్ గైడ్ :ఈ నెల 5న హైదరాబాద్ హై టెక్స్ లో రాష్ట్ర ముఖ్యమంత్రి చేతుల మీదుగా జీపీఓలకు నియామక పత్రాలు అందుకోవడానికి ఎంపికైన అభ్యర్థులు హైదరాబాద్ వెళ్ళడానికి అన్ని ఏర్పాట్లు చేయాలని రెవెన్యూ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ లోకేష్ కుమార్ తెలిపారు. బుధవారం హైదరాబాద్ నుండి జిపిఓ అభ్యర్థులు హైదరాబాద్ వెళ్ళడానికి చేయాల్సిన ఏర్పాట్లు పై అన్ని జిల్లాల కలెక్టర్లుతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జీపీఓ పరీక్షకు ఎంపికైన అభ్యర్థులకు ఈ నెల 5 వ తేదీన సీఎం రేవంత్ రెడ్డి, ఇతర మంత్రుల చేతుల మీదుగా నియామక పత్రాలు అందజేయనున్నట్లు తెలిపారు. భూ భారతి చట్టం అమలులో భాగంగా జీపీఓల నియామకానికి రాష్ట్ర ప్రభుత్వం పరీక్ష నిర్వహించి ఎంపిక చేసినట్లు తెలిపారు. ఇందులో భాగంగా ఉత్తీర్ణత సాధించిన అభ్యర్థులకు ఈ నెల 5న సీఎం రేవంత్ రెడ్డి, ఇతర మంత్రుల చేతుల మీదుగా నియామక పత్రాలు అందజేసేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని వెల్లడించారు. అన్ని జిల్లాల్లో పరీక్ష రాసి ఉత్తీర్ణత సాధించిన అభ్యర్థులకు ముందస్తు సమాచారం అందించి హైదరాబాద్ వెళ్లేందుకు అన్ని పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ఆయా జిల్లాల నుంచి ప్రత్యేక బస్ లలో వారిని నిర్ణీత సమయానికి తరలించాలని కావాల్సిన ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. నియామకాలకు సంబంధించిన సమాచారాన్ని ఆయా జిల్లాల్లోని మంత్రులు, ప్రభుత్వ సలహాదారులు, ఎమ్మెల్యేలకు సమాచారం ఇవ్వాలని సూచించారు. కలెక్టరేట్ వీడియో కఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్, అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ, ఏఓ భూపాలరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# శివాజీ నగర్‌లో ఘనంగా అన్నప్రసాదంలో

-పాల్గొన్న..బేరి రామచందర్ యాదవ్



శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి): శివాజీనగర్ కాలనీలోని శివశక్తి వినాయక ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో మహాగణనాథుడి పూజలు, అన్నప్రసాద కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ పాల్గొని మహాగణనాథుని దర్శించుకున్నారు. కాంట్రాక్టర్ వెంకట్రావు కుటుంబసభ్యులు, బంధుమిత్రులు, ప్రజాప్రతినిధులు, కాలనీ పెద్దలు, మహిళలు, యువజన నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొని తీర్థప్రసాదాలు, అన్న ప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా బేరి రామచందర్ యాదవ్ మాట్లాడుతూ.. భక్తులందరికీ గణనాథుడి కటాక్షం ఉండాలని, ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎన్ రెడ్డి టెక్స్ టైల్స్, మెన్స్ బోటిక్ ప్రొప్రైటర్ కుశల్ రెడ్డి, సూర్యచంద్ర రెడ్డి, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

# రోటరీ క్లబ్ నూతన కమిటీ ఎన్నిక



మిడ్జిల్ సెప్టెంబర్ 3 (లోకల్ గైడ్): రోటరీ క్లబ్ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు రోటరీ క్లబ్ కోశాధికారి. సత్యం గుప్తా బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. రోటరీ క్లబ్ చైర్మన్ గా కృష్ణారెడ్డి, కార్యదర్శిగా భూపాల్ రెడ్డి,న్యూ జనరేషన్ గా అరుణ రెడ్డి, వైస్ చైర్మన్గా శ్రీనివాస్ రెడ్డి, సర్వీస్ ప్రాజెక్టు చైర్మన్గా విజయ్ రెడ్డి,మెంబర్షిప్ చైర్మన్గా రాజ వర్ధన్ రెడ్డి,పబ్లిక్ ఇమేజ్ చైర్మన్ నరేందర్ రెడ్డిలు ఎన్నికైనట్లు ఆయన తెలిపారు. జైంట్ కోశాధికారిగా అలవాల్ రెడ్డి,ఎన్నికైనట్లు ఆయన తెలిపారు కమిటీ ఎన్నిక తర్వాత మండల పరిధిలోని అయ్యవారిపల్లి జడ్పీహెచ్ఎస్ పాఠశాలకు 5 కంప్యూటర్లను బహుకరించారు. ఈ కార్యక్రమంలో డిస్టిక్ గవర్నర్ రాంప్రసాద్, హర హర ప్రసాద్న,నరేష్, రామన్ ఫాస్ట్ ప్రెసిడెంట్ జి.ఎం.రావు, రమణమూర్తి, సుమన్, వెంకట మురళి,రామేశ్వరరావు, రాజు తదితరులు పాల్గొన్నారు

# గ్రామాల అభివృద్ధికి సహకరిస్తున్న ఎంపీ డీకే అరుణ

రంగారెడ్డి జిల్లా భారతీయ

జనతా పార్టీ సాంస్కృతిక శాఖకో కన్వీనర్ కర్రెడ్ల నరేందర్ రెడ్డి



కేశంపేటలోకల్ గైడ్ :మహబూబ్ నగర్ పార్లమెంట్ సభ్యురాలు డి కే అరుణ గ్రామాల అభివృద్ధి కై గతంలో పలు పనుల అభిర్వుధి నిమిత్తం బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో ఎంపీ అరుణ వినతిపత్రాలు అందజేశారు. అందులో భాగంగానే ఎంపీ నిధులతో కేశంపేట్ మండలం సంతాపూర్ గ్రామానికి ఐ మాక్స్ లైట్ రావడం పట్ల అరుణమ్మ పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి భారతీయ జనతాపార్టీ సాంస్కృతిక శాఖ రంగారెడ్డి జిల్లా కొకన్వీనర్ కర్రెడ్ల నరేందర్ రెడ్డి గ్రామ ప్రజల తరఫున ధన్యవాదములు తెలిపారు అతి త్వరలో మరిన్ని పనులు రావడం జరుగుతుంది అని అన్నారు..

# వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ జండా ఎగరడం ఖాయం

- బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు తుళ్ళ కుమారస్వామి



వరంగల్ (లోకల్ గైడ్) : వర్ధన్నపేట మండలంలోని మెజార్టీ ఎంపిటిసి స్థానాలను గెలుచుకొని మా బీఆర్ఎస్ పార్టీ సత్తా చాటుతామని మండల పార్టీ అధ్యక్షుడు తుళ్ల కుమారస్వామి అన్నారు. మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు వర్ధన్నపేట మండల పరిధిలోగల ఎంపీటీసీ గ్రామాలైన చెన్నారం, ఉప్పరపల్లి, నల్లబెల్లి గ్రామాలలో బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల సమావేశం మండల పార్టీ అధ్యక్షుడు తుళ్ళ కుమారస్వామి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా తుళ్ల కుమారస్వామి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన వాగ్దానాలను గాలికి వదిలేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి తన కుర్చీని కాపాడుకోవడానికి నిరంతరం శ్రమిస్తున్నాడని ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించకుండా గ్రామాల అభివృద్ధిని కుంటుపరుస్తూ కాలయాపన చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన వాగ్దానాలను విస్మరించడమే కాకుండా కనీసం రైతులకు కూడా సకాలంలో యూరియా అందియలేని పరిస్థితిలో రాష్ట్ర ప్రభుత్వం ఉందని అన్నారు. అసమర్థ పాలన సాగిస్తున్న కాంగ్రెస్ పార్టీకి వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలలో ప్రజలు బుద్ధి చెప్తారని, మండలంలోని మెజార్టీ ఎంపిటిసి,సర్పంచి స్థానాలను బిఆర్ఎస్ పార్టీ కైవసం చేసుకుని గులాబీ జెండా ఎగరవేస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి మార్గం బిక్షపతి, ఆత్మ చైర్మన్ గుడ్ జాబ్ గోపాలరావు, మాజీ మార్కెట్ చైర్మన్ సంపత్ రెడ్డి, ఇల్లంద రాజరాజేశ్వర స్వామి దేవాలయం చైర్మన్ ఏరుగొండ వేణుగోపాలరావు,వర్ధన్నపేట పట్టణ అధ్యక్షులు గోధుమల మధుసూదన్, గ్రామాల ఇన్చార్జిలు మాధవరావు,పెంచికల కుమారస్వామి, బొచ్చు యాదగిరి ఎండి రహీం, కొండేటి శ్రీనివాస్,కంచర్ల మహేష్, తిరుపతి సురేష్,మాజీ సర్పంచులు భాస్కరరావు, స్రవంతి అంజాన్ రావు,ముత్యాల దేవేంద్ర సంపత్,మాజీ ఎంపీటీసీలు జ్యోతి మాధవరావు,చినపెల్లి రజిత శంకర్, గ్రామ పార్టీ అధ్యక్షులు మంద నరసయ్య,పఠాన్,దాడి రాజు, తాటికాయల సురేష్, రైతు వేమన చారి, అన్నమనేని రంగారావు,గోక రవి మార్కెట్ డైరెక్టర్లు,ఆత్మ,పిఏసిఎస్ డైరెక్టర్లు, పార్టీ ముఖ్య నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



# కొండాపూర్ డివిజన్‌లో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు

- పాల్గొన్న ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ, కార్పొరేటర్ హమీద్ పటేల్



శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి): కొండాపూర్ డివిజన్ పరిధిలో పలు అభివృద్ధి పనులకు కార్పొరేటర్ హమీద్ పటేల్ తో కలిసి శంకుస్థాపన చేసిన పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ, రాజరాజేశ్వరి నగర్ జెమ్ మోటార్స్ పక్కన, గెలాక్సీ అపార్ట్మెంట్ దగ్గర రూ.17.50 లక్షల అంచనా వ్యయంతో సీసీ రోడ్లు, రాజరాజేశ్వరి నగర్ సంతోష్ ధాబా వెనుక 5వ వీధిలో అవంతి అపార్ట్మెంట్స్ దగ్గర రూ.19.50 లక్షలతో సీసీ రోడ్లు, రాజరాజేశ్వరి నగర్ ఓయూ కాలనీ మెయిన్ రోడ్డులో అపోలో ఫార్మసీ దగ్గర రూ.108 లక్షలతో సీసీ రోడ్లు, గౌతమి ఎంక్లేవ్ దగ్గర కొల్లా లగ్జారియా విల్లాస్ ఎదురుగా రూ.105 లక్షలతో బీటీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ, కార్పొరేటర్ హమీద్ పటేల్ మాట్లాడుతూ..కాలనీలు, బస్తీలను సమగ్ర అభివృద్ధి దిశగా తీసుకెళ్లడమే తమ లక్ష్యమని తెలిపారు. ప్రజలు కోరుకునే మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం కృషి చేస్తోందని వారు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఊట్ల కృష్ణ, ఊట్ల దశరథ్, కాకి నిర్మల, షేక్ చాంద్ పాషా, రాజేష్ యాదవ్, నీరుడి గణేష్ ముదిరాజ్, ఎర్రగుండ్ల శ్రీనివాస్ యాదవ్, ఇర్ఫాన్ పటేల్, శ్రీనివాస్ చౌదరి, బుడుగు తిరుపతిరెడ్డి, బసవరాజు, కృష్ణమోహన్ రెడ్డి, గోపి, శ్రీకాంత్, వెంకటేష్, కాకి అవినాష్, అభి అక్షయ్, మహమ్మద్ జమీల్, రవిశంకర్, అనిల్ కుమార్, టి. వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.



# ఓపెన్ టెన్త్ పై ఆశ వర్కర్లకు అవగాహన



మిడ్జిల్ సెప్టెంబర్ 3 (లోకల్ గైడ్):మిడ్జిల్ మండల కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో బుధవారం ఆశా వర్కర్లు, నర్స్ లకు ఓపెన్ టెన్త్, ఇంటర్ పై టాస్ కోఆర్డినేటర్ సందీప్ కుమార్ అవగాహన కల్పించారు.ఓపెన్ టెన్త్ ఓపెన్ ఇంటర్ ఆవశ్యకతను తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో గీతాంజలి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ శివకాంత్, వైద్య సిబ్బంది ప్రసాద్, జంగయ్య, దేవయ్య, లతోపాటు తదితరులు పాల్గొన్నారు

# హెలిప్యాడ్ దిగే ప్రదేశం .....

పంట నష్టం ప్రాంతం .....నేడు కామారెడ్డి కి ముఖ్యమంత్రి రాక



కామారెడ్డి,లోకల్ గైడ్ : ఇటీవల కురిసిన భారీవర్షాలకు దెబ్బతిన్న ప్రాంతాలను పరిశీలించడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేడు కామారెడ్డి జిల్లాలో పర్యటించనున్నారు . ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి గురువారం పర్యటించనున్న జిల్లాలోని వివిధ ప్రాంతాలను జిల్లా ఎస్పీ రాజేష్ చంద్రతో కలిసి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ బుధవారం పర్యటించి పరిశీలించారు . తాడ్వాయి మండలం ఎర్ర పహాడ్ వద్ద ముఖ్యమంత్రి హెలిక్యాప్టర్ దిగేందుకు ఏర్పాటుచేసిన హెలిపాడ్ ను పరిశీలించి ఇన్చార్జిలుగా చూసుకోవాలని ఆర్డీవో కామారెడ్డి మరియు తహసిల్దార్ తాడ్వాయి లకు సూచించారు. అనంతరం లింగంపేట్ మండలంలో లో దెబ్బతిన్న లింగంపల్లి కుర్దు వంతెనను పరిశీలించి ముఖ్యమంత్రి వచ్చే సమయంలో ట్రాఫిక్ ఇబ్బందులు కలగకుండా చూడాలని, వరద వల్ల బ్రిడ్జి కి కలిగిన డామేజ్ ను చూపించేలా బాధ్యతలు చూసుకోవాలని ఎల్లారెడ్డి ఆర్డీవో పార్థసింహారెడ్డికి సూచించారు. లింగంపేట్ మండలం బుడిగిద్దా గ్రామంలో దెబ్బతిన్న వరి పంటను పరిశీలించి ముఖ్యమంత్రికి జిల్లాలో నష్టపోయిన పంటల వివరాలు తెలపాలని వ్యవసాయ అధికారులకు సూచనలు చేశారు. అనంతరం కామారెడ్డి పట్టణంలోని జి ఆర్ కాలనీలో పర్యటించి సీఎం పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లను పరిశీలించారు. కలెక్టరేట్ లో ముఖ్యమంత్రి నిర్వహించనున్న జిల్లా అధికారులతో వరదలపై సమీక్ష, ఫోటో ఎగ్జిబిషన్, ఏర్పాట్లను పరిశీలించి , ముఖ్యమంత్రి కార్యక్రమం సాఫీగా జరిగేలా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి, జిల్లా అదనపు ఎస్పీ చైతన్యరెడ్డి , జిల్లా అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ చందర్ నాయక్ , రెవిన్యూ, పోలీస్, ఇరిగేషన్,ఆర్ అండ్ బి, మున్సిపాలిటీ, వ్యవసాయ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# అరకొర యూరియాతో రైతుల పాట్లు.

- యూరియా కోసం ఉదయం నుంచి బారులు తీరిన రైతులు.
- రైతు సమస్యలను గాలికి వదిలేసిన వ్యవసాయ శాఖ అధికారులు.
- కనీసం ప్రత్యామ్నాయ మార్గాలు చూపని వైనం.



లోకల్ గైడ్/ తాండూర్: పంటలకు అత్యవసరంగా కావలసిన యూరియా ఎరువును అరకొరగా అందించడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. బుధవారం పెద్దేముల్ మండల కేంద్రంలోని రైతు సేవ సహకార సంఘం వద్ద యూరియా కోసం తెల్లవారుజామున నుంచి మధ్యాహ్నం వరకు క్యూల్లో నిలబడి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.కొద్దిపాటి యూరియానే ఇస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ఒక్క ఎకరానికి సరిపడా యూరియా ఇవ్వకుండా, కేవలం అరకొర స్టాక్ ఇచ్చేస్తున్నారు. మిగిలిన పంటకు ఏమి చేయాలి అని అధికారులను ప్రశ్నిస్తున్నారు. పంటలకు సరైన మోతాదులో నత్రజని అందక ఆకులు పసుపు పచ్చగా మారుతున్నాయని అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.రైతులకు తక్షణమే పూర్తి యూరియా సరఫరా చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు. ఈ పరిస్థితి కొనసాగితే రోడ్లపైకి వచ్చి ఆందోళనలు చేయక తప్పదు అని హెచ్చరిస్తున్నారు.అధికారులు వెంటనే స్పందించి యూరియా కొరతను తీరుస్తేనే పంటలు కాపాడగలమని అన్నారు. ఇదిలా ఉంటే, రైతులకు ఎరువుల కొరత లేకుండా, ప్రత్యామ్నాయంగా ఎలాంటి సౌకర్యాలు కల్పించకపోవడం వ్యవసాయ అధికారుల తీరు ఆశ్చర్యానికి గురిచేస్తుందని రైతులు ఆరోపించారు.ఈ నేపథ్యంలో పరిస్థితిని గమనించిన స్థానిక ఎస్సై వేణు కుమార్ ఘటన స్థలానికి చేరుకొని, రైతులు,రైతు సేవ సహకార సంఘం సిబ్బందితో మాట్లాడి రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని ఆయన అన్నారు.

## వ్యాపార సంఘం గణపతి లడ్డు వేలం లక్ష 32 వేల 116



మిడ్జిల్ సెప్టెంబర్ 3 (లోకల్ గైడ్): మిడ్జిల్ మండల కేంద్రంలో వ్యాపార సంఘం ఆధ్వర్యంలో ప్రతిష్టించిన గణపతి లడ్డూ బుధవారం వేలంపాట నిర్వహించారు. వేలంపాటలో మండల కేంద్రానికి చెందిన ఎడ్ల మల్లేష్ 1,32,116 రూపాయలకు లడ్డును సొంతం చేసుకున్నాడు. అనంతరం 8 రోజులు ఘనంగా పూజలు అందుకున్న గణపతిని వ్యాపార సంఘం నాయకులు, కుటుంబ సభ్యులతో కలిసి భజనలు కోలాటాలతో అంగరంగ వైభవంగా ఊరేగింపు చేస్తూ గణపతిని నిమజ్జనానికి తరలించారు. ఈ కార్యక్రమంలో వ్యాపార సంఘం అధ్యక్షులు గంజి కృష్ణ, ఉత్సవ కమిటీ అధ్యక్షులు మిడిదొడ్డి విజయ్ కుమార్, ఎల్మశెట్టి శ్రీనివాసులు, రాజేష్, అశోక్, శేఖర్గౌ, గోపాల్, ప్రదీప్ రెడ్డి, శ్రీధర్, కృష్ణ గౌడ్ల, గంజి శేఖర్, గంజి వెంకటేష్, గంజి లింగం, భాష బాల నారాయణ, భీమ్ రాజ్, మిడిదొడ్డి శ్రీనివాసులు, మిడిదొడ్డి పురుషోత్తం, చెరుకు శ్రీనివాసులు, మద్ది వెంకటరెడ్డి, ఎండి జాంగిర్, రాజు నాయక్, చెన్నకేశవులు, వరిగెల శ్రీనివాసులు, శేఖర్, చెరుకు తిరుపతయ్య, సురేందర్, శ్రీనివాసులు, వెంకటేష్,రమేష్ నాయక్, మద్ది నరసింహారెడ్డి, ఏదుల శివ, సతీష్ నాయక్, లతోపాటు పలువురు వ్యాపార సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు



## విఘ్నాలు తొలగాలి.. విజయాలు అందాలి
## విఘ్నేశ్వరుడి దయవల్ల ప్రజలంతా చల్లగా ఉండాలి

ఎమ్మెల్సీ నాగరకుంట నవీన్ రెడ్డి

శివభారత్ యూత్ వినాయక మండపంలో ప్రత్యేక పూజలు

పాల్గొన్న మున్సిపల్ మాజీ చైర్మన్ నరేందర్,

బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కడెంపల్లి శ్రీనివాస్ గౌడ్



( లోకల్ గైడ్ షాద్ నగర్ )విఘ్నేశ్వరుడి దయవల్ల ప్రజలకు ఉన్న విఘ్నాలు తొలగిపోయి ఏ పని ప్రారంభించినా విజయాలు పొందేలా ఆ భగవంతుడి ఆశీర్వాదాలు ఉండాలని కోరుతూ మహబూబ్నగర్ ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు.బుధవారం షాద్ నగర్ పట్టణంలోని శివభారత్ యూత్ ఆధ్వర్యంలో పద్మావతి కాలనీ, ఎల్ ఎన్ కాలనీలో ఏర్పాటు చేసిన వినాయక మండపంలో ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. పూజ కార్యక్రమం అనంతరం ఎమ్మెల్సీ మాట్లాడుతూ ఆధ్యాత్మికత ద్వారా మానసిక ప్రశాంతత కలుగుతుందని ప్రతి ఒక్కరు ఆధ్యాత్మికతను పెంపొందించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మెన్ కొందూటి నరేందర్, కడెంపల్లి శ్రీనివాస్ గౌడ్, మాజీ కౌన్సిలర్స్ నందకిశోర్,బండారు రమేష్, బెజుగాం రమేష్, వెంకట్ రెడ్డి, దండు వాసు, జర్నలిస్ట్ లక్కాకుల రమేష్ కుమార్, టాప్సన్ వెంకటేష్, మహేష్, పల్లె శ్రీనివాస్ రెడ్డి, హరిబాబు, రఘుమా రెడ్డి, చిన్న, నంద కిషోర్, అడ్వకేట్ నరేందర్,అందె ప్రభులింగం,మహేశ్వర్, బద్రప్పతదితరులు పాల్గొన్నారు.



# అందమైన, వినూత్నమైన వినాయక మండపాలకు అభినందన పురస్కారాలు

సంస్కార భారతి.వారిచే.షాద్ నగర్ లోని ఐదు మండపాలకు ఘన సన్మానం



( లోకల్ గైడ్ షాద్ నగర్ )వినాయక చవితిని పండుగ ను పురస్కరించుకునిసంస్కార భారతి. జాతీయ సాంస్కృతిక సేవా సంస్థ షాద్ నగర్ విభాగ్ మరియు తెలుగు రుచులు షాద్ నగర్ వారి సహకారంతో నిన్న రాత్రి షాద్ నగర్ లో అందంగాఅత్యంత ఆకర్షణీయంగా, వినూత్నరీతిలో మండపాలను ఏర్పాటుచేసి భక్తి శ్రద్ధలతో పూజిస్తున్న ఐదు మంటపాలను ఎంపిక చేసి మంటపాల నిర్వాహకులను ఘనంగా జ్ఞాపిక,శాలువా,సర్టిఫికెట్ లతో సత్కరించడం జరిగింది.ఈ సందర్భంగా సంస్థ రాష్ట్ర ఉపాధ్యక్షులు టీ. వీ. రంగయ్య గారు మాట్లాడుతూ సంస్కారభారతి జాతీయ సాంస్కృతిక సేవా సంస్థ,ఇది జాతీయ స్థాయిలో మన సంస్కృతిని సాంప్రదాయ కళలను ప్రో త్సహిస్తూ అనేక సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహిస్తుందని ఉగాది ఉత్సవాలు శ్రీ కృష్ణాష్టమి, గురుపూజోత్సవం సంక్రాంతి ముగ్గుల పోటీలు కళా సేవకులకు అవ్వార్డ్ల ప్రధానం లాంటి ఎన్నో కార్యక్రమాలు నిర్వహిదుతుందని అందులో భాగంగా ఈ సంవత్సరం మన సంస్కృతి లో ముఖ్య మైన మరియు మొదటి పండుగ పిల్లలు యువత పెద్దలు అందరూ ఎంతో సంతోషం తో ఆనందంగా జరుపుకునే. వినాయక చవితి పండుగను పురస్కరించుకొని షాద్ నగర్లో అనేక మంటపాలు ఎంతో ఆకర్షణీయంగా,రంగురంగుల విద్యుత్ దీపాలతో రకరకాల సెట్టింగలతో వివిధ రకాల సామాజిక అంశాలు స్ఫురించేలా సృజనాత్మకంగా ఒక మండపాన్ని మించి మరొక మండపం తయారు చేసి మన సంస్కృతి ఉట్టిపడేలా ఏర్పాటు చేసి భక్తిశ్రద్ధలతో ఉత్సాహంగా పూజలు నిర్వహిస్తున్నారని

**వారిని ప్రోత్సహించాలనే ఉద్దేశ్యంతో**

అందమైన మంటపాలకు అభినందన పురస్కారాలు పేరుతో షాద్ నగర్ పరిధిలోని మా సభ్యుల దృష్టిలో ఉన్న అందంగా,ఆకర్షణీయంగా వినూత్నంగా ఉన్న ఐదు మంటపాలు 1.వివేకానంద సేవాసమితి పద్మావతి కాలనీ, 2.దోస్తానీ గణేష్ మండలి విజయనగరం కాలనీ 3.వినాయక మండలి గంజ్ 5.బాల గణేష్ మండలి పటేల్ రోడ్ నందు గల ఐదు మంటపాలను ఎంపికచేసి పురస్కారాలు అందించి సత్కరించడం జరిగింది అన్నారు. సంస్కార భారతి గౌరవ సలహాదారులు మరియు సామాజిక సేవకులు బెజగం రమేష్ మాట్లాడుతూ ఈసారి షాద్ నగర్ లో చక్కగా మంటపాలను నిర్వహిస్తున్న వారిలో చాలా మంది యువత ఉన్నారని వారిని ప్రోత్సాహిస్తే వారు ముందు ముందు మన పండుగలకు సంస్కృతికి వారధులుగానిలుస్తారని అందుకే ఎక్కువగా యువతనుప్రోత్సహిస్తూ ఈ కార్యక్రమం చేపట్టామన్నారు. సత్కారాన్ని అందించినందుకు.మండపాల నిర్వాహకులు ఎంతో సంతోషాన్ని వ్యక్తం చేశారన్నారు.కార్యక్రమంలో సంస్కార భారతి రంగారెడ్డి జిల్లా గౌరవ అధ్యక్షులు కె.రంగనాథం, ప్రధాన కార్యదర్శి ఎస్. రవీందర్ శివ ఉపాధ్యక్షులు వద్దరమేష్ గౌరవ సలహాదారు మరియు నవోదయ సేవాశ్రమం నిర్వాహకులు జి. రంగారెడ్డి సరస్వతీ శిశు మందిర్ ప్రధానోపాధ్యాయులు వీరేశం సంస్కారభారతి మాతృశక్తి కన్వీనర్ స్వాతిరెడ్డి ప్రిన్సిపాల్, ఆర్ ఎస్ ఎస్ ప్రముఖ్ నాగిళ్ల కిషోర్ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు అవార్డుల కార్యక్రమము విజయవంతం కావడానికి సహకరించిన బెజగం రమేష్ తెలుగు రుచులు రవీందర్ శివకు మంటపాల నిర్వాహకులకు సంస్థ గౌరవ అధ్యక్షులు కె. రంగనాథం అభినంద నలు తెలియజేశారు

## శ్రీరామ్ నగర్ బి.బ్లాక్‌లో ఏకదంతా

-యూత్ కమిటీ లడ్డూ వేలం పాటలో రికార్డు



శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి): శ్రీరామ్ నగర్ కాలనీ బి.బ్లాక్ మూడవ గల్లీలో ప్రశాంతన్న ఆధ్వర్యంలో ఏకదంతా యూత్ కమిటీ ఆధ్వర్యంలో జరిగిన గణపతి నవరాత్రి ఉత్సవాలలో లడ్డూ వేలంపాట హెూరాహెూరీగా జరిగింది. 21 కిలోల లడ్డూను భీమ్ శెట్టి శివ ప్రణీత్ 7,11116 కు సొంతం చేసుకున్నారు. అలాగే 5 కిలోల లడ్డూను జోషి శ్రీకాంత్ 3,11,116 కు సొంతం చేసుకున్నారు. శ్రీరామ్ నగర్‌లో తొలిసారిగా జరిగిన ఈ గణనాథుడు లడ్డూ వేలంపాట భక్తి శ్రద్ధల నడుమ విజయవంతంగా ముగిసింది. ఇంత భారీ స్థాయిలో జరిగినందుకు ఆనందం వ్యక్తం చేస్తున్నామని యూత్ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు, కాలనీ వాసులు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా సర్వేపల్లి జయంతి



గట్టు, లోకల్ గైడ్ : మండలంలో బుధవారం డాక్టర్. సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి కార్యమాన్ని విద్యార్థులు, ఉపాధ్యాయులు ఘనంగా జరుపుకున్నారు. ఇందులో భాగంగా మాచర్ల ఉన్నత పాఠశాల లో విద్యార్థులకు జై నడిగడ్డ యు వత ఆధ్వర్యంలో వ్యాసరచన పోటీలను ఏర్పాటు చేశారు. మండలం లోని పలు పాఠశాల ల విద్యార్థులు పోటీల్లో పాల్గొన్నారు. విజేతలకు బహుమతులను దాతలు అందజేశారు. కార్యక్రమం లో ఎం పీ డీ ఓ చిన్నయ్య, ఎమ్ ఈ ఓ వెంకటేశ్వర్లు, జై నడిగడ్డ యు వత నాయకులు పల్లె రాజు, రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## మిడ్జిల్లో ఎస్ జి ఎఫ్ క్రీడలు ప్రారంభం

మిడ్జిల్ సెప్టెంబర్ 3(లోకల్ గైడ్): మిడ్జిల్ మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో గురువారం ఎస్ జి ఎఫ్ క్రీడలు నిర్వహిస్తున్నట్లు జడ్పీహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయురాలు సరస్వతి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు క్రీడలలో మండలంలోని ఉన్నత పాఠశాల విద్యార్థులు అందరూ పాల్గొనాలని ఆమె తెలిపారు ఈ కార్యక్రమంలో పిడి రాజశేఖర్ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు

## భూ భారతి దరఖాస్తులను పరిష్కరించాలి - జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్.



గద్వాల, లోకల్ గైడ్ :భూ భారతి దరఖాస్తులను వేగవంతంగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ అధికారులను ఆదేశించారు. బుధవారం ఎర్రవల్లి మండలంలోని తహసీల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. భూ భారతి రిజిస్ట్రేషన్ ల ప్రక్రియను పరిశీలిస్తూ అందుకు సంబంధించిన పలు విషయాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ,భూ సమస్యల దరఖాస్తులను వేగంగా పరిష్కరించాలన్నారు. భూ భారతి పోర్టల్ లో డేటా ఎంట్రీ పనులను వేగంగా,ఖచ్చితంగా పూర్తి చేయాలన్నారు. దరఖాస్తులకు సంబంధించి భూ భారతి ఆన్‌లైన్ పోర్టల్ లో నోటీసులు జారీ చేయాలన్నారు. భూ భారతి పోర్టల్ నియమ నిబంధనల మేరకు సక్సెషన్, పెండింగ్ మ్యుటేషన్, మిస్సింగ్ సర్వే, పీవోపీ,డీ.ఎస్. పెండింగ్ అన్ని దరఖాస్తులు పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవాలన్నారు. సాదా బైనమా అప్లికేషన్లన్నీ ముందుగా సిద్ధం చేసి ఉంచాలని, ప్రభుత్వ ఆదేశాలు వచ్చిన వెంటనే వాటిని త్వరగా పూర్తి చేయవచ్చని అన్నారు. దరఖాస్తుని ఆధార్ కార్డు,పట్టాదార్ పాస్‌బుక్, సాక్షుల ఆధార్ కార్డులు సక్రమంగా పరిశీలించా లన్నారు. భూ భారతీకి సంబంధించిన అన్ని రికార్డులు స్పష్టంగా ఉండాలని పేర్కొన్నారు. ప్రతి రిజిస్ట్రేషన్‌లో బయోమెట్రిక్ సరిగా, తప్పులేకుండా చేయాలన్నారు. రెవెన్యూ కార్యాలయాల్లో రేషన్ కార్డుల వివరాలు, మీ సేవ ద్వారా సర్టిఫికేట్లు, ఆఫీస్ రికార్డులు,ఇతర అన్ని డాక్యుమెంట్లను సక్రమంగా, స్పష్టంగా, అప్-టు-డేట్‌గా ఉంచి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సేవలు సమయానికి, పారదర్శకంగా అందించేలా చూడాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ నరేష్,రెవెన్యూ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు

## ఆశా వర్కర్ నిజాయితీకి నల్గొండ టూ టౌన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రాఘవులు అభినందనలు



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .(లోకల్ గైడ్).నల్గొండ టూ టౌన్ సి.ఐ రాఘవులు ఆశా వర్కర్ ఎలిజాల ధనలక్ష్మి ని అభినందించారు.వివరాల ప్రకారం, నల్గొండ పట్టణం 48వ వార్డులో విధులు నిర్వహిస్తున్న ఆశా వర్కర్ ధనలక్ష్మి కి రోడ్డుపై ఒక పర్సు దొరకడంతో వెంటనే నల్గొండ టూ టౌన్ పోలీసులను సంప్రదించారు. పోలీసులు దానిని పరిశీలించి, అది తిప్పర్తి సిలార్మియగూడెం గ్రామానికి చెందిన చెదురుపల్లి వేణు కుమార్ ది అని గుర్తించారు.తరువాత నల్గొండ టూ టౌన్ సిఐ రాఘవులు ఆ పర్సును స్వయంగా యజమానికి అందజేశారు. ఈ సందర్భంగా నిజాయితీని చాటుకున్న ధనలక్ష్మి ని అభినందిస్తూ సిఐ రాఘవులు, ఎస్సై సైదులు లు ఆమెను ప్రశంసించారు.

## అబాకస్ కాంపిటేషన్లో కెవి (కేంద్రీయ విద్యాలయం)విద్యార్థులకు రాష్ట్రస్థాయి ట్రోఫీ.

ట్రోఫీ అందజేసిన స్కూల్ ప్రిన్సిపల్ శ్రీనివాస్.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .(లోకల్ గైడ్).ఇటీవల రాష్ట్రస్థాయిలో నిర్వహించిన అబాకస్ కాంపిటీషన్లో కేంద్రీయ విద్యాలయం విద్యార్థులకు రాష్ట్రస్థాయిలో బహుమతులు రావడం సంతోషకరమని కేంద్రీయ విద్యాలయం ప్రిన్సిపాల్ శ్రీనివాసులు పేర్కొన్నారు .బుధవారం కేంద్రీయ విద్యాలయంలో పిల్లలకు ట్రోఫీలు సర్టిఫికెట్లు బహుకరించి అభినందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లలు గణితంలో పట్టు సాధించి శాస్త్రవేత్తలుగా ఎదగాలని అబాకస్ అందుకు బాగా దోహదపడుతుందని పేర్కొన్నారు. అబాకస్ ద్వారా విద్యార్థులు గణిత నైపుణ్యాన్ని పెంపొందించుకోవడానికి అవకాశాలు ఉందని అన్నారు. పోటీ ప్రపంచంలో విద్యారంగంలో గణితంతో పోటీపడి విద్యార్థులు పరిగెత్తాల్సిన అవసరం ఉందని అన్నారు. చిన్నారుల్లో మానసిక ఘనన నైపుణ్యాల మెరుగుదల కోసం సంఖ్యా సామర్థ్యాల అభివృద్ధికి ఏకాగ్రతకు మేధస్సు పెరుగుదలకు అబాకస్ ఎంతగానో ఉపయోగపడుతుందని ఆయన అన్నారు. విద్యారంగంలో కీలక మార్పులు వస్తున్న నేపథ్యంలో కొత్త టెక్నాలజి తో చిన్నప్పటినుంచి గణితము మీద పట్టు సాధించుకునేందుకు అబాకస్ ఒక కీలక సాధనంగా పనిచేస్తుందని అన్నారు.ఇటీవల హైదరాబాద్ లో జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో రాష్ట్రవ్యాప్తంగా 66 ఇన్స్టిట్యూట్ ల నుంచి 3200 మంది విద్యార్థులు పాల్గొనగా నల్లగొండ లోని కేంద్రీయ విద్యాలయం విద్యార్థిని మనుశ్రీకి రాష్ట్ర స్థాయిలో థర్డ్ విన్నర్ ట్రోఫీ మరియు అభిజ్ఞకు కన్సోలేషన్ ట్రోఫీ రావడం సంతోషకరమని అన్నారు. ఈ కార్యక్రమంలో సిప్ అబాకస్ నల్లగొండ హెడ్ పి.భవాని మరియు స్కూలు ఉపాధ్యాయ బృందం, పేరెంట్స్ ఎస్ ఆంజనేయులు ,మనుశ్రీ అభిజ్ఞ ,యువిన్ రెడ్డి పాల్గొన్నారు

## గణేష్ నిమజ్జనం జరిగే చెరువుల వద్ద అని ఏర్పాట్లు చేయండి - కలెక్టర్ సి నారాయణ రెడ్డి



రంగారెడ్డి జిల్లా బ్యూరో, ( లోకల్ గైడ్ ): గణేష్ నిమజ్జనం సందర్భంగా చెరువుల వద్ద భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు.బుధవారం సరూర్ నగర లోని మినీ ట్యాంక్ బండ్ ను జీహెచ్ఎంసీ, పోలీసు, ఇతర శాఖల అధికారులతో కలిసి కలెక్టర్ సందర్శించి నిమజ్జన ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మినీ ట్యాంక్ బండ్లో నిమజ్జనానికి గణనాథులు భారీ సంఖ్యలో వస్తాయని, అందుకోసం రూట్ మ్యాప్ ఆధారంగా ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా నిమజ్జనం సాఫీగా జరిగేలా చూడాలని, అవసరమైన చోట బారికేడ్లను ఏర్పాటు చేసుకోవాలని పోలీసు శాఖకు సూచించారు. భారీ గణనాథులు నిమజ్జనం చేసే చోట అధికారులు అప్రమత్తంగా ఉండాలని, నిమజ్జనం పూర్తయే వరకు గజ ఈతగాళ్లను అప్రమత్తంగా ఉంచాలని కలెక్టర్ తెలిపారు. చెరువు కట్టపై వైద్య శిబిరాలతో పాటు అత్యవసర పరిస్థితి దృష్ట్యా అంబులెన్స్లను సిద్ధంగా ఉంచాలని వైద్యాధికారులను ఆదేశించారు. ఎక్కడైతే నిమజ్జనానికి ఏర్పాట్లు చేశారో అక్కడ మాత్రమే నిమజ్జనం చేయాలని, మరో చోట చేస్తే భద్రతాపరంగా ఇబ్బందులు తలెత్తుతాయన్నారు. చెరువు కట్టపై పారిశుద్ధ్య సమస్య రాకుండా ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలన్నారు. భక్తులకు త్రాగునీటి వసతి కల్పించాలని, నిమజ్జన ప్రక్రియ ప్రశాంతంగా జరిగేలా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ తెలిపారు.అనంతరం కలెక్టర్ బాలాపూర్ గణనాథున్ని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా బాలాపూర్ గణేష్ ఉత్సవ సమితి ప్రతినిధులు కలెక్టర్ను శాలువాతో ఘనంగా సత్కరించి ప్రసాదాన్ని అందజేశారు.కలెక్టర్ వెంట ఈస్ట్ జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్, ఎల్బీనగర్ డీసీపీ ప్రవీణ్ కుమార్, కందుకూరు ఆర్డీఓ రాజేశ్వరెడ్డి, ఇతర అధికారులు ఉన్నారు.



# గణేష్ నిమజ్జన శోభ యాత్ర ప్రశాంత వాతావరణములో నిర్వహించుకోవాలి

నిఘా నీడలో శోభాయాత్ర నిరంతర పర్యవేక్షణ

950 మంది సిబ్బందితో శోభాయాత్రకు పటిష్ట బందోబస్తు

జిల్లా వ్యాప్తంగా 5984 విగ్రహాల ఏర్పాటు

శోభ యాత్ర సందర్భంగా పట్టణ కేంద్రంలో ట్రాఫిక్ డైవర్షన్

నిమజ్జన ప్రాంతాల్లో గజ ఈతగాళ్ల ఏర్పాట్లు

దేవరకొండ సబ్ డివిజన్ పరిధిలో నిమజ్జన ప్రాంతాలనీ పరిశీలించిన జిల్లా ఎస్పీ

దేవరకొండ పోలీస్ స్టేషన్ సందర్శించి తనిఖీ చేసిన ఎస్పీ

నల్లగొండ జిల్లా ఎస్పీ శరత్చంద్ర పవర్.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి . (లోకల్ గైడ్). జిల్లా వ్యాప్తంగా ఈ నెల 5 వ తేదీ శుక్రవారం రోజున నిర్వహించే గణేష్ నిమజ్జన శోభాయాత్ర ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అన్ని శాఖల సమన్వయంతో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జిల్లా పోలీస్ యంత్రాంగం అన్ని రకాల ముందస్తు భద్రతా ఏర్పాటు చర్యలు తీసుకుందని జిల్లా యస్.పి తెలిపారు. దేవరకొండ సబ్ డివిజన్ పరిధిలో అజ్మాపూర్ మరియు దేవరకొండ లోకల్ లోని కొన్ని నిమజ్జన ప్రాంతాలనీ దేవరకొండ ఏఎస్పి మౌనిక ఐపీఎస్, ఆర్.డి.ఓ మరియు ఇతర శాఖ అధికారులతో కలిసి పరిశీలించి భక్తులకు ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని ఆదేశించారు.అనంతరం దేవరకొండ పోలీస్ స్టేషన్ తనిఖీ చేసి పోలీస్ స్టేషన్ లో సిబ్బంది పని తీరు,పోలీసు స్టేషన్ పరిధిలోని భౌగోళిక పరిసరాలు, స్థితిగతులు వివరాలు గురించి సిఐ ని అడిగి తెలుసుకుని రిసెప్షన్ మేనేజ్మెంట్, ఉమెన్ హెల్ప్ డెస్క్,స్టేషన్ రైటర్, లాక్ అప్, యస్.హెచ్.ఓ రూమ్ తదితర ప్రదేశాలను పరిశీలించి, తనిఖీ చేయడం జరిగింది.అనంతరం స్టేషన్ పరిధిలో నమోదు అవుతున్న, నమోదైన కేసుల వివరాలు,స్టేషన్ క్రైమ్ రికార్డ్,జనరల్ రికార్డ్స్ లు తనిఖీ చేసి మాట్లాడుతూ కేసుల దర్యాప్తు విషయంలో అధికారులు అలసత్వం వహించవద్దని అన్నారు. పోలీస్ స్టేషన్ కి వచ్చే బాధిత ఫిర్యాదులలో ఎటువంటి జాప్యం చేయకుండా వారి పట్ల తక్షణమే స్పందించి విచారణ చేపట్టి బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలని అన్నారు.ఈ సందర్భంగా గణేష్ శోభాయాత్రకు పోలీస్ యంత్రాంగం శాంతియుతంగా నిర్వహించుటకు తీసుకున్న చర్యలను ఉద్దేశించి జిల్లా ఎస్పీ గారు మాట్లాడుతూ గణేష్ శోభాయాత్ర జిల్లాలోని అన్ని ప్రధాన రహదారులతో పాటు వివిధ కాలనీల్లో ఏర్పాటు చేసిన కమ్యూనిటీ సీసీటివి కెమెరాలతో పాటు ప్రత్యేకంగా సీసీ కెమెరాలను ఏర్పాటు చేసి,జిల్లా పోలీసు కార్యాలయానికి అనుసంధానం చేసి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జిల్లా కేంద్రంలోని కమాండ్ కంట్రోల్ నుంచి అధికారులు నిరంతరం పర్యవేక్షించనున్నారు.ఇప్పటికే జిల్లాలోని అన్ని గణేష్ విగ్రహాలు, మండపాలకు జియో ట్యాగింగ్ చేసి తమకు కేటాయించిన నంబర్లతో శోభాయాత్ర ప్రశాంత వాతావరణంలో జరిగేలా చర్యలు తీసుకోనున్నారు. నల్లగొండ పట్టణ కేంద్రంలోని 9 అడుగుల లోపు విగ్రహాలు నల్లగొండ పట్టణంలోని వల్లభ రావు చెరువు వద్ద నిమజ్జనం ఏర్పాటు చేయడం జరిగింది.9 అడుగుల పై బడిన విగ్రహాలు 14వ మైలురాయి వద్ద నిమజ్జనం ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. నిమజ్జనం సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండ నిఘా పెట్టామని తెలిపారు.



### నిమజ్జన భద్రత కోసం 950 మంది సిబ్బంది

గణేష్ నిమజ్జన శోభాయాత్ర సందర్భంగా జిల్లా పోలీసు శాఖ భారీ భద్రతను ఏర్పాటు చేసింది. జిల్లాలో ఎస్పీ గారి పర్యవేక్షణలో ఒక ఏఎస్పీ , ఆడిషనల్ ఎస్పీ, ఐదుగురు డీఎస్పీలు, 23 మంది సీఐలు, 60 మంది ఎస్సైలు, 850 మందికి పైగా ఏఎస్ఐలు, కానిస్టేబుళ్లు, మహిళ కానిస్టేబుల్స్, హెూంగార్డులు, బాంబ్ స్క్వాడ్,డాగ్ స్క్వాడ్, ఏ.ర్ సిబ్బంది స్పెషల్ పార్టీ తో కలిపి మొత్తం 950 బందోబస్తు విధులు నిర్వహించనున్నారు.

### సిసిటివి కెమెరాల పర్యవేక్షణ లో శోభ యాత్ర

జిల్లాలోని పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రధాన రహదారులు, నల్గొండ పట్టణంతో పాటు మిర్యాలగూడ మరియు దేవరకొండ వంటి ప్రధాన పట్టణాలలో గణేష్ నిమజ్జన శోభయాత్రను 24/7 జిల్లా పోలీసు కార్యాలయం కమాండ్ కంట్రోల్ పర్యవేక్షిస్తుంది. జిల్లావ్యాప్తంగా పోలీస్ శాఖ తరపున నేను సైతం, కమ్యూనిటీ పోలీసింగ్ ద్వారా మా ప్రాజెక్టు కింద ఏర్పాటు చేసిన సుమారు 1500 సీసీటీవీ కెమెరాలను ఆయా పోలీస్ స్టేషన్లకు అనుసంధానం చేశామని అన్నారు.

### నిమజ్జన ప్రాంతాల్లో ఏర్పాట్లు పూర్తి .

జిల్లాలోని ప్రధాన నిమజ్జన ప్రాంతాలైన నల్గొండ పట్టణంలోని వల్లభరావు చెర్వు, మూసి రివర్,14 వ మైలు రాయి, మిర్యాలగూడ వాడపల్లి, నాగార్జునసాగర్,దయ్యాలగండి, అడవిదేవులపల్లి,దేవరకొండ కొండబీమనపల్లి,డిండి వద్ద పోలీసు శాఖ భారీ బందోబస్తు ఏర్పాటు చేసి,పోలీసు పికెట్లు ఫ్లడ్ లైట్లు,క్రేన్లు , ఏర్పాటు చేశామని,నిమజ్జనం జరిగే ప్రాంతాల్లో గజ ఈతగాళ్లను అందుబాటులో ఉన్నారు. ఎక్కడా ఎలాంటి సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవడంతో పాటు జిల్లాలో ఏ ప్రాంతానికి వెళ్లినా ఐదు నుంచి పది నిమిషాల వ్యవధిలో పెట్రో వాహనాలు, బ్లూకోట్స్, సంబంధిత పోలీసు అధికారులు అప్రమత్తమయ్యేలా ఆన్లైన్ విధానంలో భద్రతను పర్యవేక్షిస్తున్నారు.

### పట్టణ కేంద్రంలో ట్రాఫిక్ అంతరాయం కలగకుండా ట్రాఫిక్ డైవర్షన్

నిమజ్జనం రోజున జిల్లా కేంద్రంలోని ప్రజలకు,వాహనదారులకు శోభ యాత్ర సందర్భంగా ట్రాఫిక్ అంతరాయం కలగకుండా శోభ యాత్ర నిర్వహించే మార్గం గుండా ట్రాఫిక్ డైవర్షన్ ఏర్పాటు చేయడం జరిగింది. వినాయక ఉత్సవ కమిటీ నిర్వాహకులు శోభ యాత్రకు నిర్దేశించిన మార్గం గుండా వెళ్తూ ట్రాఫిక్ అంతరాయం కలగకుండా పోలీసు వారికి సహకరించాలి.5 వ తేదీ శుక్రవారం రోజున పట్టణ కేంద్రంలోకి వచ్చే ప్రజల కు విజ్ఞప్తి.. హాలియ - దేవరకొండ నుంచే హైదరాబాద్ కు వెళ్ళే వాహనదారులు గౌడ్ రోడ్డు, ఈద్గా వయా మునుగోడు బై పాస్ ఐటీ హబ్ మీదిగా మళ్ళించనైనది. మిర్యాలగూడ నుంచి హైద్రాబాద్ వెళ్లే వాహనాలు తిప్పర్తి, నకేరేకల్,నార్కట్ పల్లి మీదిగా హైద్రాబాద్ వైపు మళ్లించనైనది. హైద్రాబాద్ నుంచి మిర్యాలగూడ వెళ్లే వాహనాలు నార్కట్పల్లి నకేరేకల్ వయా తిప్పర్తి మీదిగా మిర్యాలగూడ మళ్లించనైనది. హైదరాబాద్ నుంచి హాలియ - దేవరకొండ కు వెళ్ళే వాహనదారులు ఐటీ హబ్ మునుగోడు బై పాస్,ఈద్గా వయా, గౌడ్ రోడ్డు మీదిగా మళ్ళించనైనది

**దేవరకొండ నుంచి మిర్యాలగూడ వెళ్ళే వాహనదారులు డి.ఈ.ఓ ఆఫీసు నుంచి మళ్లించడం జరిగింది.**

### శోభయాత్ర లో పాల్గొనే భక్తులు పాటించ వలసిన నిబంధనలు

1.శోభయాత్ర జరిగే ప్రాంతాలలో యాత్ర జరిగేటప్పుడు ట్రాఫిక్ డైవెర్షన్ ఉంటాయి.కాబట్టి ప్రజలు దానికి అనుకూలంగా సిద్ధం కావాలి.2) గణపతి విగ్రహాల్ని తీసికొని వెళ్ళే వాహానాలను చెకప్ చేయించుకోవాలి . 3 ) మద్యం త్రాగి వాహానాలను నడుపరాదు . మద్యం త్రాగి వాహానాలు నడిపే వారిపై ఆల్కామీటర్ పరీక్షలు జరుపబడును,మద్యం త్రాగివున్నట్లుయితే వారిపై చర్యలు తీసుకొనబడును . 4 ) డి.జేలకు ఎట్టి పరిస్థితిలో అనుమతి లేదు . 5) టపాకాయలు కాల్చరాదు . 6) మహిళలు , విలువైన వస్తువులు ధరించకుండా ఉంటే మేలు . 7) ఊరేగింపులో చిన్న పిల్లలు తప్పిపోయే అవకాశం ఉంటుంది . కాబట్టి తగు జాగ్రత్తలు తీసికోవాలి . 8)నిమజ్జనం జరిగే ప్రాంతంలో చెరువుల, కాలవల వద్ద చిన్న పిల్లలు అనుమతించబడరు . 9) మహిళ పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తే చర్యలు తప్పవు.ఆకతాయిల పట్ల షి టీం బృందాలు నిఘా ఏర్పాటు చేయడం జరిగింది.10) ప్రజలు పోలీసులకు సహకరించి శోభాయాత్ర విజయవంతంగా పూర్తి అయేటట్లు చూడాలి నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు జిల్లాలో గణేష్ నిమజ్జన శోభాయాత్ర ప్రశాంత వాతావరణంలో జరిగేలా అన్ని చర్యలు తీసుకున్నాం. ఇందుకోసం పోలీసు శాఖ ప్రత్యేకంగా నిర్వాహకులకు ఇప్పటికే పలు సూచనలు తెలపడం జరిగింది. నిమజ్జనం సందర్భంగా డీజే లు, సౌండ్ సిస్టంలు,బాణాసంచా కాల్చడం వంటివి చేయరాదని తెలిపారు. ముఖ్యంగా యువకులు నిమజ్జనం సమయంలో సంయమనం పాటించాలని అన్నారు.ఎవరైనా నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.

## వినాయక నవరాత్రి సందర్భంగా అన్నదాన కార్యక్రమం



శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి): శ్రీ రామ్నగర్ బి-బ్లాక్ నాలుగో గల్లీలో ఏ. వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో వినాయకుడి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా అన్నదాన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏ-బ్లాక్ అసోసియేషన్ అధ్యక్షులు శివకుమార్తో పాటు వెంకటరమణ, ప్రసాద్ రావు, ఎల్లారెడ్డి, ఓబుల్ రెడ్డి, నాయుడు, నరసింహారెడ్డి, దయాకర్, చంద్ర మౌళి, శ్రీనివాస్, గణేష్ యాదవ్, విజయ్, తదితరులు పాల్గొన్నారు

## కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల హామీలు అమలు చేయాలని ఈనెల 8న కలెక్టరేట్ , తాసిల్దార్ కార్యాలయాల ముందు ముందు ధర్నాలు.

వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు కలకొండ కాంతయ్య.




నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్).తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం నల్లగొండ జిల్లా కౌన్సిల్ సమావేశం బుధవారం సిపిఐ జిల్లా కార్యాలయం మగ్దుంబవన్ లో లొడంగి శ్రావణ్ కుమార్ అధ్యక్షతన జరిగినది ఈ సమావేశంలో వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు కలకొండ కాంతయ్య మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఎన్నికలు ఇచ్చిన హామీల అమలుకై సెప్టెంబర్ 8న జిల్లా కలెక్టర్ కార్యాలయాలు, మండల తాహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నాలు జయప్రదం చేయండి .కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పథకాన్ని 2 లక్షల 70 వేల కోట్లు కేటాయించాలని 200 రోజులు పని దినాలు కల్పించి రోజువారి వేతనము 700 రూపాయలు ఇవ్వాలని పట్టణ ప్రాంతంలోని మున్సిపాలిటీలో కూడా ఉపాధి హామీ పనిని విస్తరించాలని ఆయన డిమాండ్ చేశారు పని ప్రదేశాలలో మౌలిక వసతులు కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు,సమగ్ర కేంద్ర వ్యవసాయ కార్మిక సంక్షేమ చట్టాన్ని ప్రతిష్టంగా అమలు చేయాలని ఎస్సీ ఎస్టీ బీసీల బలహీన వర్గాల పై జరుగుతున్న దాడులను మహిళలపై జరుగుతున్న దాడులను అత్యాచారాలను అరికట్టాలని, రాష్ట్ర ప్రభుత్వము ఇందిరమ్మ ఆత్మీయ భరోసాను అమలు జరిపి వ్యవసాయ కార్మిక కుటుంబాలకు 12 వేల రూపాయలు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బొలుగురి నరసింహా మాట్లాడుతూ 2016నుండి4016, 4016 నుండి 6016వేలకు ఇవ్వాలని డిమాండ్ చేశారు వ్యవసాయ కార్మికులు 50 సంవత్సరాలు నిండిన వారికి వృద్ధాప్య పెన్షన్ 6000 రూపాయలు ఇవ్వాలని మహిళలకు గృహలక్ష్మి పథకం అమలు జరిపి నెలకు 2500 ఇవ్వాలని పేదలు సాగు చేసుకుంటున్న ప్రభుత్వ భూములకు పట్టాలి బీ ప్రభుత్వ స్థలాలలో గుడిసెలు వేసుకున్న వారికి ఇంటి స్థలాలు ఇవ్వాలని స్థలాలిచ్చి ఇంటి నిర్మాణం చేపట్టాలని వ్యవసాయ కార్మికుడు ప్రమాదవశాత్తు మరణిస్తే 25 లక్షల ఎక్స్గ్రేషన్ ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు ఈ సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు సిహెచ్ ఉషయ్య జిల్లా సహాయ కార్యదర్శి యం వెంగళయ్య వేముల బుచ్చయ్య ఎండి జాన్మియా ఉప్పునూతలరమేష్ శంకర్ నాయక్ ,లాలయ్య ఇంజమూరు నరసింహ వల్లపు పెంటయ్య జి పెద్ద నరసింహ దొటి బిక్షం తదితరులు పాల్గొన్నారు

## పాలమూరు జిల్లా అభివృద్ధికి అండగా ఉంటా

సీఎం రేవంత్ రెడ్డి .

మహబూబ్ నగర్ జిల్లా సెప్టెంబర్ 3( లోకల్ గైడ్ ):దేవరకద్ర నియోజకవర్గం : మూసాపేట్ మండలం వేముల గ్రామ సమీపంలో ఎస్ జి డి ఫార్మా రెండో యూనిట్ ప్రారంభోత్సవంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , జిల్లా మంత్రులు జూపల్లి కృష్ణారావు, వాకిటి శ్రీహరి,దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి నిర్వహించిన సభలో ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ. దేవరకద్ర నియోజకవర్గానికి






యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్, అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్, కురుమూర్తి దేవస్థానం వద్ద ఘాట్ రోడ్ తో కూడిన ఎలివేటేడ్ కారిడార్, దేవరకద్ర నియోజకవర్గ కేంద్రంలో డిగ్రీ కాలేజ్, చిన్నచింతకుంట




మండలంలో జూనియర్ కాలేజ్, దేవరకద్ర పట్టణంలో వంద పడకల ఆసుపత్రి, కొత్తకోట మున్సిపాలిటీ కేంద్రంలో 30 పడకల ఆసుపత్రి తో పాటు దేవరకద్ర నియోజకవర్గం అభివృద్ధికి పెద్ద ఎత్తున నిధులు కేటాయించినందుకు గాను ముఖ్యమంత్రి కి దేవరకద్ర నియోజకవర్గ ప్రజల తరపున ధన్యవాదాలు తెలియజేశారు.కొత్తకోట మున్సిపాలిటీ కేంద్రంలో డిగ్రీ కళాశాల, నియోజకవర్గంలో ఎన్ హెచ్ -44 విస్తరించి ఉన్నందున ఇక్కడ యువతకు ఉద్యోగాలు కల్పించేందుకు డ్రై పోర్ట్, ఇండస్ట్రియల్ కారిడార్, డిఫెన్స్ కారిడార్, స్కిల్ డెవలప్మెంట్ సెంటర్, నూతనంగా ఏర్పడ్డ దేవరకద్ర మున్సిపాలిటీకి 30 కోట్ల నిధులు మంజూరు చేయాలని, డిగ్రీ మరియు జూనియర్ కాలేజీలకు నూతన భవనాలను మంజూరు చేయాలని, జానంపేట వద్ద ట్రామ కేర్ సెంటర్ ను మంజూరు చేయాలని కోరారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రతిపాదనల పట్ల సానుకూలంగా స్పందించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ ఒకప్పుడు పాలమూరు వలసల జిల్లాగా ఉండేదని, ఎక్కడ తట్ట పని, పార పని ఉన్నా పాలమూరు జిల్లా వారే ఉండేవారని, అందుకు ప్రధాన కారణం మనం చదువులో వెనకబడి ఉండటమే అని పేర్కొన్నారు. స్వరాష్ట్రం వస్తే.. అభివృద్ధి జరుగుతుందని భావించామని.కానీ తెలంగాణ వచ్చాక కూడా అభివృద్ధి జరగలేదని ఆవేదన వ్యక్తం చేశారుచదువుకుంటేనే తలరాత మారుతుందని, మీరు చదువుకోవాలంటే కావలసిన వసతుల కల్పన బాధ్యత తాను తీసుకుంటానని భరోసా ఇచ్చారు. గ్రీన్ ఛానల్ ద్వారా జిల్లా ప్రాజెక్టులకు పెద్ద ఎత్తున నిధులు మంజూరు చేస్తున్నామని తెలిపారు.కుర్చీలో కూర్చున్న ప్రతి నాయకుడు.. ఆయనను నమ్ముకున్న ప్రజలకు మొదటి ముద్దను పెట్టాలని అనుకుంటారని, తనకు ఏ అవకాశం వచ్చినా.. మొదటి పాలమూరు జిల్లా ప్రజలకు పెడతా అని తేపియజేశారు. ఒకప్పుడు రాష్ట్రంలో ఏ పార్టీ ఉండకూడదని చూసిన వారు.. ఇపుడు వాళ్లకు వాళ్లే కడుపులో కత్తులు పెట్టుకుని.. కౌగిలించుకుంటున్నారని కీలక వ్యాఖ్యలు చేశారు. తాను హరీష్ రావు, సంతోష్ రావు వెనకాల ఉన్నానని ఒకరు, కవిత వెంట ఉన్నానని మరొకరు అంటున్నారని.. ఎవరి వెనకాల తాను ఎందుకు ఉంటా.. అని ప్రశ్నించారు. తాను ప్రజల అభివృద్ధి కోసం ముందు ఉంటానని సభ ముఖంగా పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో నాగర్ కర్నూల్ ఎంపీ, డాక్టర్ మల్లు రవి, మహబూబ్నగర్ ఎమ్మెల్యే, యన్నెం శ్రీనివాసరెడ్డి, జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి, షాద్నగర్ ఎమ్మెల్యే, వీర్లపల్లి శంకర్, ఫార్మా కంపెనీ యజమానులు మరియు పార్టీ ప్రజాప్రతినిధులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# గణేష్ నవరాత్రి ఉత్సవాలో భాగంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి శోభ యాత్ర ప్రారంభించిన జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. (లోకల్ గైడ్ ).జిల్లా పోలీస్ కార్యాలయంలో గణేష్ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ప్రతి రోజు ప్రత్యేక పూజలు నిర్వహించి ఈ రోజు గణనాధుని నిమజ్జన శోభాయాత్ర నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ గారు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి మాట్లాడుతూ జిల్లాలో గణేష్ శోభాయాత్ర శాంతియుతంగా కులమతాలకు అతీతంగా సోదరభావంతో ఘనంగా నిర్వహించుకావాలని అన్నారు.శోభ యాత్రకు పోలీస్ శాఖ పటిష్ఠ భద్రతా ఏర్పాట్లు చేయడం జరిగిందనీ తెలిపారు.జిల్లా ప్రజలు, యువత పోలీస్ వారి సూచనలు సలహాలు పాటిస్తూ సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పి రమేష్, యస్బి డీఎస్పీ మల్లారెడ్డి నల్లగొండ డీఎస్పీ శివరాం రెడ్డి, ఏ.ఓ శ్రీనివాసులు,సిఐలు రాఘవ రావు,రాము,రాజశేఖర్ రెడ్డి,మహా లక్ష్మయ్య,కరుణాకర్, ఆర్.ఐలు సంతోష్,



సూరప్ప నాయుడు, శ్రీను,నరసింహ,ఎస్.ఐలు సైదులు, సైదా బాబు, రాజీవ్, సాయిరాం, డి.పి.ఓ సిబ్బంది మరియు ఉత్సవ కమిటీ సభ్యులు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

# బీసీ రిజర్వేషన్ బిల్లుకు ప్రతిపక్షాలు మద్దతు తెలపాలి.

### బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్.

### ఉమ్మడి వరంగల్ జిల్లా బీసీ సంఘం అధ్యక్షులు వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్




హనుమకొండ జిల్లా ప్రతినిధి(లోకల్ గైడ్):అగ్రవర్ణ రాజకీయ పార్టీల నాయకులు బీసీలు సర్పంచులు కావొద్దని అడ్డుకుంటున్నారని ,పార్లమెంట్లో ప్రవేశపెడుతున్న బీసీ రిజర్వేషన్ బిల్లును అన్ని ప్రతిపక్షాలు మద్దతు తెలపాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ అన్నారు. బుధవారం హనుమకొండ హరిత కాకతీయ హెూటల్లో ఉమ్మడి వరంగల్ జిల్లా బీసీ సంఘం అధ్యక్షులు వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వందల కోట్లు దోచుకుని పదేళ్ల బీసీలను గత పాలకులు మోసం చేశారని అన్నారు. రాష్ట్రంలో బీసీ రిజర్వేషన్ లు పెంచకుండా రాజకీయ పార్టీలు, అగ్రకుల పెద్దలు కుట్రలు చేస్తున్నారని,బీసీలు సర్పంచ్ లు, ఎంపీటీసీలు, జడ్పిటిసిలు కాకూడదా అని అగ్రహం వ్యక్తం చేశారు. ఎస్సి, ఎస్టీ లకు అగ్రకూలాలకు వారి జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్ తో న్యాయం జరుగుతోంది, కానీ 60% జనాభా కలిగి ఉన్న బీసీలకు 42% ఇవ్వడానికి రాజకీయ పార్టీలకు సమస్య ఏంటని ప్రశ్నించారు.బీజేపీ ఎంపీలు, ఎమ్మెల్యే లు గల్లీలో మద్దతు ఇస్తూ, ఢిల్లీలో అడ్డుకుంటున్నారని,బీసీల పట్ల అన్ని రాజకీయ పార్టీలు సిండికెట్ గా మారాయన్నారు. నిజంగా మోడీ బీసీ అయితే, పార్లమెంట్ లో బీసీ బిల్లు ఎందుకు పెట్టట్లేదు అని ప్రశ్నించారు.బీసీలకు, బీసీ మహిళలకు మోడీ చేసింది ఏమిటో చెప్పాలన్నారు.మాజీ సీఎం చేసిన రిజర్వేషన్ల గుది బండను ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం సవరించింది. కానీబీసీ రిజర్వేషన్ అంశం తెరపైకి రాగానే డైవర్షన్ రాజకీయాలు చేస్తున్నారన్నారు.42% ఆమోదం తెలపని పక్షంలో స్థానిక సంస్థల ఎన్నికల అనంతరం బీసీలకు రాజకీయ పార్టీ వస్తుందినీ, మా ఓట్లు మేము వేసుకొని ఇతర పార్టీలను బొంద పెడతామని ఈ సందర్భంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు దాడి మల్లయ్య యాదవ్, రాష్ట్ర కార్యదర్శి భీమగాని యాదగిరి గౌడ్, బీసీ ఇంటలెక్చువల్ ఫోరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా. సంఘాని మల్లేశ్వర్, బీసీ కళాకారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు వరంగల్ శ్రీనివాస్, బీసీ యువజన సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు పాండవుల సురేష్, బీసీ మహిళా సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మాధం పద్మజ దేవి, బీసీ మహిళా సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు తమ్మేలా శోభరాణి, బీసీ మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు మడిశెట్టి అరుంధతి, జిల్లా నాయకులు తెల్ల సుగుణ, కిషోర్, డా. రాము, అరుణ బూర్గుల ప్రమోద, మానస పాల్గొన్నారు.

# ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గాన్ని సన్మానించిన మాజీ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి



జడ్చర్ల/ మిడ్జిల్ సెప్టెంబర్ 3 (లోకల్ గైడ్): జడ్చర్ల అంబేద్కర్ కళాభవన్ లో నూతనంగా జడ్చర్ల ప్రెస్ క్లబ్ ఎన్నికల్లో విజయం సాధించిన నూతన కార్యవర్గాన్ని బుధవారం జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి పూలమాల శాలువాలతో ఘనంగా సన్మానించారు శుభాకాంక్షలు తెలియజేసారు.నూతన కార్యవర్గ కార్యవర్గ సభ్యులు కృష్ణా, అధ్యక్షులుశేఖర్, ఉపాధ్యక్షులుసుల్తాన్, ప్రధాన కార్యదర్శి మల్లేష్, జాయింట్ సెక్రెటరీ ప్రభాకర్, కోశాధికారి గా ఎన్నికైన వారిని సన్మానించారు

# ప్రాణహిత- చేవెళ్లకు మళ్లీ కాంగ్రెస్ తోనే జీవం-కే ఎల్ ఆర్

### రంగారెడ్డి జిల్లాకు బి ఆర్ ఎస్ ప్రభుత్వంలో తీవ్ర అన్యాయం- కిచ్చెన్న

### కాళేశ్వరం ప్రాజెక్టు అవినీతిని సిబిఐ తేల్చుతుంది

### కల్వకుంట్ల ఫ్యామిలీ డ్రామాను ప్రజలు గమనిస్తున్నారు- కిచ్చెన్న లక్ష్మారెడ్డి.



రంగారెడ్డి జల్లా బ్యూరో, ( లోకల్ గైడ్ ): ప్రాణహిత- చేవెళ్ల ప్రాజెక్టుతో రంగారెడ్డి జిల్లా సస్యశ్యామలంగా మారుతుందని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కిచ్చన్న లక్ష్మారెడ్డి అన్నారు. నాడు వైఎస్ రాజశేఖర్ రెడ్డి తలపెట్టిన ప్రాజెక్టును మాజీ సీఎం కేసీఆర్ పూర్తిగా నిర్వీర్యం చేశారని పత్రికా ప్రకటనలో ఆరోపించారు. ఈ ప్రాజెక్టును పూర్తి చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇవ్వటం ఈ జిల్లా ప్రజలకు శుభవార్తెనన్నారు.కూలిపోయే కాళేశ్వరం ప్రాజెక్టు కట్టి రూ.లక్ష కోట్లు దోచుకున్న కల్వకుంట్ల ఫ్యామిలీపై సీబీఐ ఎంక్వైరీకి రాష్ట్రప్రభుత్వం అనుమతిస్తే బి ఆర్ ఎస్ శ్రేణులకు వెన్నులో వణుకు పుడుతుందని కేఎల్ఆర్ ఎద్దేవా చేశారు.రంగారెడ్డి జిల్లాకు తాగు, సాగునీటి కోసం పోరాటం చేయాల్సిన మాజీమంత్రి, చేవెళ్ల చెల్లెమ్మ తనకేమీ పట్టనట్లు ఉందన్నారు. ఈ జిల్లాకు అన్యాయం జరుగుతున్నా రాజకీయ ధర్నాలు చేస్తూ పబ్బం గడుపుతున్నారని లక్ష్మారెడ్డి ఆరోపించారు.నాడు రంగారెడ్డి జిల్లా సాగునీటి కోసం అల్లాడినప్పుడు సొంత నిధులతో తాండూరు, వికారాబాద్ ప్రాంతాల్లో బోర్లు వేసిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు.కాళేశ్వరం ప్రాజెక్టు కూలినట్లే కల్వకుంట్ల ఫ్యామిలీ కుప్పకూలిపోవడం ఖాయమన్నారు. కాలేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో ఎలాంటి తప్పు చేయనట్లయితే చిత్తశుద్ధితో సీబీఐ ఎంక్వైరీని ఎదుర్కొవాలని కేఎల్ఆర్ సూచించారు.రాష్ట్రంలో యూరియా కొరతకు కేంద్రప్రభుత్వమే కారణమన్నారు. రాష్ట్ర బీజేపీ కేంద్ర మంత్రులు ఇకనైనా మేల్కొని రైతులకు మేలు చేయాలని కిచ్చెన్న లక్ష్మారెడ్డి కోరారు

# యూరియా కోసం రైతులు ఎరువులతో పడుతున్న ప్రభుత్వానికి పట్టింపు లేదు..




నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రగనేది .(లోకల్ గైడ్). యూరియా కోసం రైతులు... ఎరువుల దుకాణాల వద్ద.. అరిగోస పడుతున్నారని.. చిన్నపిల్లలు వృద్ధులు మహిళలు అనే తారతమ్యం లేకుండా.. యూరియా కోసం తిప్పలు పడుతున్నారని... నల్లగొండ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు దేప వెంకటరెడ్డి తీవ్రంగా విమర్శించారు.. మాజీ జెడ్పిటిసి తుమ్మల రాధ లింగస్వామి, మండల పార్టీ కార్యదర్శి బడుపుల శంకర్ తో కలిసి ఓ ప్రకటన లో.. ముఖ్యమంత్రి తర్వాత తానే %అశీ% 2 అని చెప్పుకొనె స్థానిక మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి గారు.. రైతులకు యూరియా అందించడంలో పూర్తిగా విఫలమయ్యారని అన్నారు. గత రెండు నెలలుగా రైతులు యూరియా కోసం ఇబ్బంది పడుతుంటే.. ఏ మాత్రం



పట్టించుకోకుండా ఉపేక్షిస్తున్నారని అన్నారు. సమయానికి పైరుకు యూరియ అందించకపోతే పంటలపై ప్రభావం తీవ్రంగా ఉంటుందని..అందువల్ల పంట దిగుబడి తగ్గి రైతు లు నష్టపోతారని అన్నారు. అధికారులు యూరియా కొరత లేదని ప్రకటనలు గుప్పిస్తున్నప్పటికీ... ఏ షాప్ కు యూరియ లోడ్ వచ్చినా ..ఒక్క బస్తా కోసం వందలాదిమంది రైతులు బారులు తీరి గంటల కొద్దీ నిరీక్షిస్తున్నారని , అన్నారు.. కొన్ని చోట్ల తొక్కిసలాట జరిగి రైతులు సోమ్మసిల్లుతున్నారని.. అయినా ప్రభుత్వానికి చీమకుట్టినట్టు కూడా లేదని తీవ్రంగా విమర్శించారు. ఇప్పటికైనా తగినంత యూరియా నిల్వలు తెప్పించి, రైతులను ఆదుకోవాలని వారు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

# పట్టు వస్త్రాలను టెస్కోకు ద్వారా విక్రయాలకు అవకాశం



భూపాలపల్లి (లోకల్ గైడ్ ప్రతినిధి)టస్సార్ పట్టు వస్త్రాలు వ్యాపారాల నిర్వహణకు చర్యలు తీసుకుంటామని సాన్ ఫ్రాన్సిస్కో బృనై దౌత్య కార్యాలయాల అధికారులు శ్రీకర్ కె రెడ్డి రాము అబ్బగాని తెలిపారు జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం టస్సార్ కాలనీలో పట్టు వస్త్రాలు నేస్తున్న నేత కుటుంబాలలో ప్రక్రియను జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టస్సార్ పట్టు వస్త్రాలకు మార్కెటింగ్ సౌకర్యం కల్పనకు చర్యలు తీసుకోవాలని సూచించారు అలాగే హైదరాబాద్ శిల్పారామంలో పట్టు వస్త్రాలు విక్రయానికి అనువుగా స్టాల్‌ను ఏర్పాటు చేపించినట్లు తెలిపారు. పట్టు వస్త్రాలను ఆన్లైన్ ద్వారా విక్రయించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఇక్కడ నేస్తున్న పట్టు వస్త్రాలను టెస్కోకు ద్వారా విక్రయాలకు అవకాశం కల్పిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా పట్టు గుడ్లు నుండి దారం తీస్తున్న తీరును వస్త్రాలు నేస్తున్న విధానాన్ని ఎంతో ఆసక్తిగా వీక్షించి అభినందించారు. వ్యాపారం ఎలా ఉంటుందని గొర్రె బాబు ను అడిగి తెలుసుకున్నారు.పట్టు వస్త్రాలకు మంచి డిమాండ్ ఉన్నదని అన్ని సమస్యలు అదిగమిస్తూ అవకాశాలను అందిపుచ్చుకుని వ్యాపార వేత్తలుగా ఎదగాలని వారు ఆకాంక్షించారు.

# చిరుత పులి దాడిలో రెండు కోడెద్దుల బలి. మసల్గా తాండలో ఘటన భయాందోళన చెందుతున్న ప్రాంతవాసులు



నిర్మల్ : లోకల్ గైడ్ : నిర్మల్ జిల్లా తానూరు మండలంలోని మసల్గా తండాలో చిరుత పులి కలకలం రెపుతుంది. మంగళవారం రాత్రి దేవదాస్ జాదవ్ అనే రైతు కు చెందిన రెండు కోడెద్దులను చిరుత పులి చంపినట్లు ఆవేదన వ్యక్తం చేశాడు. ఆయన తెలిపిన వరాల ప్రకారం రాత్రి తమ పంట పొలంలో రెండు కాడెద్దులను కట్టేసి మేత వేసి ఇంటికి వచ్చాడు, అప్పుడే ఉదయం లేచి తమ పంట పొలానికి వెళ్లి చూడగా,రెండు కాడెద్దులు చనిపోయినట్లు చూసి, రైతు తమ కాడెద్దులు కోసి చంపేసినట్లు కళేభరాన్ని చూడగా మొత్తం మాంసం పేగులు బయటకు రావడంతో ఇది చిరుతపులి దాడి ఉంటుందని భావించాడు, నేరుగా తానూర్ మండల పోలీస్ స్టేషన్ కు సమాచారం ఇవ్వగా వారు అధికారులతో రైతు సమాచారం మేరకు తమ పంటపొలానికి వెళ్లి చూడగా వాస్తవానికి పంట పొలంలో చిరుత పులి అడుగులు, దాడి యొక్క ముద్రలు కనబడడంతో ఇది వాస్తవంగా చిరుత పులి దాడి చేసి ఉంటుందని తెలిపారు. విషయం తెలుసుకున్న గ్రామస్తులు భయాందోళనకు గురవుతున్నారు. ఈ ప్రాంతవాసులు అప్రమత్తంగా ఉండాలని పలువురు కోరారు. ఈ నేపథ్యంలో రైతుకు చెందిన రెండు కాడెద్దులు లక్షా ఎనభై వేల పైచిలుకు విలువ ఉంటాయని జరిగిన నష్టానికి ఎవరు భరిస్తారని ఆవేదనతో కన్నీరు మునిరై కంటతడి పెట్టగానే గ్రామస్తులు ఓదార్చారు. ఈ నేపథ్యంలో మసల్గా తాండకు చెందిన గ్రామస్తులతో పాటు చుట్టుపక్కల గ్రామస్తులు భయాందోళన చెందుతున్నారు

# "సెప్టెంబర్8న షాద్ నగర్లో జరిగే పెన్షన్ దారుల సభను విజయవంతం చేయాలి."

### ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి

### రంగారెడ్డి జిల్లా ఇన్చార్జి రాగాళ్ల ఉపేందర్ మాదిగ

### ఎమ్మార్పీఎస్ ఫరూక్నగర్ అధ్యక్షులు జోగు నాగభూషణం





( లోకల్ గైడ్ షాద్ నగర్ )వికలాంగుల పెన్షన్లు రూ.6000కు పెంచాలని మరియు మొత్తం చేయూత పెన్షన్ దారుల పెన్షన్లు రూ 4000 పెంచాలని డిమాండ్ చేస్తూ మంద కృష్ణ మాదిగ నడుపుతున్న మానవీయ ఉద్యమంలో భాగంగా ఫరూక్ నగర్ మండలం కంసాన్ పల్లి గ్రామంలోనీ గ్రామ పంచాయతీ ఆవరణలో చేయూత పెన్షన్ దారుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, రంగారెడ్డి జిల్లా ఇంచార్జి రాగళ్ల ఉపేందర్ మాదిగ పాల్గొని ప్రసంగించారు .ఈసమావేశాన్ని ఎమ్మార్పీఎస్ ఫరూక్ నగర్ మండల అధ్యక్షులు జోగు నాగభూషణం మాదిగ, మండల నాయకులు కళ్లేపల్లి బాలరాజు మాదిగ, బొబ్బిలి పాండు మాదిగలు సమన్వయం చేశారు.ఈనెల 8న మధ్యాహ్నం షాద్ నగర్ గౌరీ ఫంక్షన్ హాల్ నందు జరిగే కార్యక్రమానికి మందకృష్ణ మాదిగ ముఖ్యఅతిథిగా పాల్గొంటారన్నారు. వికలాంగులు మరియు చేయూత పెన్షన్ దారుల సన్నాహక మహాసభకు పెన్షన్ దారులు పెద్ద ఎత్తున తరలిరావాలని కోరడం జరిగింది.

# ఉన్నత అధికారుల బృందం సందర్శన

### కాకతీయుల కళా సంపద

### అద్భుతం శిల్పి సంపదను భావితరాలకు అందేలా చూడాలి



భూపాలపల్లి (లోకల్ గైడ్ ప్రతినిధి)భారత విదేశాంగ శాఖకు చెందిన సాన్‌ఫ్రాన్సిస్కోలోని భారత కాన్సుల్ జనరల్ శ్రీకర్ కె రెడ్డి ఐఎఫ్ఎస్‌బ్రూనై భారత హై కమిషనర్ రాము అబ్బగాని ఐఎఫ్ఎస్ఉన్నతాధికారులు బుధవారం ప్రసిద్ధ రామప్ప దేవాలయాన్ని సందర్శించారు.ఈ సందర్భంగా వారు రామప్ప దేవాలయ చారిత్రక ప్రాముఖ్యత విశిష్ట శిల్పకళా నైపుణ్యాన్ని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు స్వాగతం పలికి ప్రత్యేక పూజలు చేసి తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఆలయ విశిష్టతను టూరిజం గైడ్ వివరించగా ఆలయ శిల్ప కళా అద్భుతంగా ఉందని కొనియాడారు. కాకతీయుల వారసత్వ సంపదను



ప్రతిబింబించే ఈ అద్భుత కట్టడం యునెస్కో ప్రపంచ వారసత్వ సంపదగా గుర్తింపు పొందిన దేవాలయాన్ని దర్శించుకోవడం గర్వకారణమని వారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తదితరులు పాల్గొన్నారు.అలాగే కాకతీయుల కళా సంపద అద్భుతం అని కొనియడారు ప్రాకారపు ఆలయాలు శివ ద్వారపాలక విగ్రహాలు ఆకట్టుకున్నాయి అనిశిల్ప సంపదను భావితరాలకు అందేలా చూడాలి అనికాకతీయుల నిర్మాణాలు ఎంతో అద్భుతమని కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ ను జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా కోటగుళ్లు పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. అనంతరం గణపతి నందీశ్వర గణపేశ్వర పూజలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. పూజా కార్యక్రమాల అనంతరం తాళ్లపల్లి యాదగిరి గౌడ్ అధికారుల బృందానికి ఆలయ విశిష్టతను వివరించారు. ఆలయ ప్రాంగణంలో ఉన్న శివ ద్వారా పాలక విగ్రహాలను చూసి ఫోటోలు వీడియోలు చిత్రీకరించుకున్నారు. పూజా కార్యక్రమాల అనంతరం అర్చకులు నాగరాజు అధికారుల బృందాన్ని శాలువాలు, పూలమాలతో ఘనంగా సన్మానించి ఆశీర్వచనాలు తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో గణపురం తహసిల్దార్ సత్యనారాయణ స్వామి, ఎంపీడీవో ఎల్ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 5న గ్రామ పాలన అధికారులకు నియామక పత్రాలు



రంగారెడ్డి జిల్లా బ్యూరో (లోకల్ గైడ్ ): ఈ నెల 5 వ తేదీన హైదరాబాద్ లోని హైటెక్స్ లో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి చేతుల మీదుగా గ్రామ పాలన అధికారుల(జీపీఓ)కు నియామక పత్రాలు అందజేయడం జరుగుతుందని, జీపీఓలుగా ఎంపికైన అభ్యర్థులు హైదరాబాద్ కు వచ్చేలా అవసరమైన ఏర్పాట్లు చేయాలని రెవెన్యూ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ లోకేష్ కుమార్ సూచించారు. జీపీఓ అభ్యర్థులు హైదరాబాద్ వెళ్ళడానికి చేపట్టాల్సిన ఏర్పాట్లపై అన్ని జిల్లాల కలెక్టర్లతో బుధవారం రెవెన్యూ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ లోకేష్ కుమార్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రిన్సిపల్ సెక్రటరీ లోకేష్ కుమార్ మాట్లాడుతూ, జీపీఓలుగా ఎంపికైన అభ్యర్థులకు ఈ నెల 5 వ తేదీన సీఎం రేవంత్ రెడ్డి, ఇతర మంత్రుల చేతుల మీదుగా నియామక పత్రాలు అందజేయనున్న దృష్ట్యా, అభ్యర్థులకు ముందస్తు సమాచారం అందించి హైదరాబాద్ సకాలంలో చేరుకునేలా అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు. ఆయా జిల్లాల నుంచి ప్రత్యేక బస్సులలో వారిని నిర్ణీత సమయానికి తరలించాలని ఆదేశించారు. నియామకాలకు సంబంధించిన సమాచారాన్ని జిల్లాకు చెందిన మంత్రులు, ప్రభుత్వ




సలహాదారులు, ఎమ్మెల్యేలకు కూడా తెలియజేయాలన్నారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టర్ సి.నారాయణ రెడ్డి, అదనపు కలెక్టర్ చంద్రా రెడ్డి , జిల్లా రెవెన్యూ అధికారి సంగీత్ కలెక్టరేట్ ఏ.ఓ సునీల్, తదితరులు పాల్గొన్నారు

# నేడు జిల్లాస్థాయి ఉత్తమ ఉపాధ్యాయుల సన్మాన కార్యక్రమం

### గగ్గలపల్లి తేజ కన్వెన్షన్ హాల్‌లో ఘన సన్మానం

### ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానించనున్న మంత్రి జూపల్లి కృష్ణారావు,

### జిల్లా విద్యాశాఖ అధికారి ఏ. రమేష్ కుమార్,



నాగర్ కర్నూల్ జిల్లాలోకల్ గైడ్ :జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయుల సన్మాన కార్యక్రమాన్ని గురువారం (నేడు) మధ్యాహ్నం 1 గంటకు నాగర్ కర్నూల్ పట్టణ పరిధిలోని గగ్గలపల్లి తేజ కన్వెన్షన్ హాల్‌లో ఉత్తమ ఉపాధ్యాయుల సన్మాన కార్యక్రమాన్ని జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో అత్యంత ఘనంగా నిర్వహించనున్నట్లు నాగర్ కర్నూల్ జిల్లా విద్యాశాఖ అధికారి ఏ రమేష్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక, సంస్కృతిక శాఖల మంత్రి జూపల్లి కృష్ణారావు ముఖ్య అతిథిగా హాజరై ఎంపికైన ఉపాధ్యాయులను సన్మానించనున్నట్లు ఆయన తెలిపారు.జిల్లా విద్యాశాఖ అధికారి ఏ. రమేష్ కుమార్ మాట్లాడుతూ జిల్లాలోని వివిధ స్థాయిల ప్రభుత్వ, జిల్లా పరిషత్, మోడల్ స్కూల్స్, కేజీబీవీల పాఠశాలల నుంచి 60 మంది ఉత్తమ ఉపాధ్యాయులను జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ఆమోదంతో ఎంపిక చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవి, ఎమ్మెల్సీ కూచుకుళ్ల దామోదర్ రెడ్డి, ఎమ్మెల్యేలు డాక్టర్ రాజేష్ రెడ్డి, డాక్టర్ వంశీకృష్ణ, కసిరెడ్డి నారాయణరెడ్డి తదితర ప్రజాప్రతినిధులు పాల్గొని ఉపాధ్యాయులకు శాలువాలు, మెమెంటోలు అందజేయనున్నారు. జిల్లాలోని వివిధ ఉపాధ్యాయ సంఘాల నాయకులు, మండల విద్యాధికారులు, ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని డీఈఓ రమేష్ కుమార్ కోరారు.

# స్కందాన్షి ఏకశిలా రెసిడెన్షియల్ ఫ్లాట్స్ బ్రోచర్స్ ఆవిష్కరించిన చైర్మన్ సురేష్ కుమార్ రెడ్డి




హనుమకొండ జిల్లా ప్రతినిధి(లోకల్ గైడ్): హనుమకొండ జిల్లా సుబేదారి లోని ఓ వేడుక మందిరంలో స్కందాన్షి ఏకశిలా రెసిడెన్షియల్ ప్లాట్ లకు సంబంధించిన బ్రోచర్స్ ఆవిష్కరణ కార్యక్రమం అట్టహాసంగా బుధవారం నిర్వహించారు.ఈ బ్రోచర్ల ఆవిష్కరణను స్కందాన్షి చైర్మన్ సురేష్ కుమార్ రెడ్డి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా చైర్మన్ సురేష్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ మీడియాతో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధిలో హైదరాబాద్ మహానగరంతో పోటీ పడుతున్న నగరం వరంగల్ అని తెలిపారు.ఇట్టి వరంగల్ నగరం రాంపూర్లో ఏకశిలా రెసిడెన్షియల్ ప్లాట్లను ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన మార్కెటింగ్ అసోసియేట్ సభ్యులు,కస్టమర్లకు, ప్రమోటర్లకు,ఏజెంట్లకు, శ్రేయోభిలాషులకు చైర్మన్ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో రీజినల్ మేనేజర్ రవీంద్ర కుమార్,వరంగల్ బ్రాంచ్ మేనేజర్ నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఇండ్లు మంజూరైన లబ్ధిదారులు నిర్మాణాలు పూర్తి చేయాలి

### - జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్.



గద్వాల, లోకల్ గైడ్ :ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన లబ్ధిదారులు త్వరితగతిన నిర్మాణాలు పూర్తి చేసేలా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ అధికారులను ఆదేశించారు. బుధవారం ఇటిక్యాల మండలం కేంద్రంలోని ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద మంజూరైన లబ్ధిదారులు చేపట్టిన ఇండ్ల నిర్మాణాలను తనిఖీ చేశారు. ఇంటి నిర్మాణం, పనులలో నాణ్యతను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. గ్రామంలో ఎన్ని కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు అయ్యాయని అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో వేగం పెరగాలని, మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్లు గ్రౌండ్ అయ్యే విధంగా అధికారులు పర్యవేక్షించాలని అన్నారు. నిర్దేశిత గడువు లోపు నిర్మాణాలు పూర్తయ్యేలా ప్రత్యేక చొరవ చూపాలని, నిబంధనలకు అనుగుణంగా ఇండ్ల నిర్మాణాలు జరిగేలా అవసరమైన సలహాలు, సూచనలు అందించాలని అధికారును కలెక్టర్ ఆదేశించారు. లబ్ధిదారులు సత్వరమే ఇండ్ల నిర్మాణాలు పూర్తి చేసుకునేలా ప్రోత్సహించాలని సూచించారు. ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి ప్రభుత్వం ఉచితంగా ఇసుక అందిస్తుందని, ఇసుక తీసుకెళ్ళేందుకు కూలీ, రవాణా చార్జీలు మాత్రమే లబ్ధిదారులు చెల్లించాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఇసుక కొరత రాకుండా చర్యలు తీసుకోవాలని, అధికారులను ఆదేశించారు.ఇండ్ల నిర్మాణాలు చేపట్టిన లబ్ధిదారులను జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ఇంటి నిర్మాణానికి ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని ఆరా తీశారు. నిర్మాణ పనులను వేగంగా పూర్తి చేసుకోవాలని, వివిధ దశలను అనుసరిస్తూ వెంట వెంటనే డబ్బులను ఖాతాలో జమ చేయిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ వీర భద్రప్ప, ఎంపిడిఓ సయ్యద్ ఖాన్, పంచాయితీ కార్యదర్శి రమేష్,తదితరులు పాల్గొన్నారు.

## మోసాల చరిత్రతో మమ్మల్ని విమర్శిస్తే చరిత్ర బయటపెడతాం

### మాజీ ఎమ్మెల్యే పై ఎమ్మెల్సీ ఫైర్



నాగర్ కర్నూల్ జిల్లాలోకల్ గైడ్ : నాగర్ కర్నూల్.సొంత పార్టీ నాయకులను కార్యకర్తలను మోసం చేసిన చరిత్ర కలిగిన మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి ప్రజలకు సేవ చేసేందుకు రాజకీయాలలోకి వచ్చి ఆయనను ఓడించిన తన కుమారుడిని సంస్కారహీనంగా విమర్శించడం మానుకోకపోతే నీ బండారం మొత్తం ప్రజల ముందు పెడతానని ఎమ్మెల్సీ దామోదర్ రెడ్డి మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి పై ఫైర్ అయ్యారు బుధవారం జిల్లా కేంద్రంలోని ఆయన స్వగృహంలో ఏర్పాటుచేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పది సంవత్సరాలు అధికారంలో ఉండి నియోజకవర్గాన్ని స్మశానంగా మార్చారని విమర్శించారు. కాంట్రాక్టర్ల కమిషన్లకు కక్కుర్తి పడి మహిళా శిశుభవన్ ను ఆర్టిఓ కార్యాలయాన్ని ప్రజలకు అందుబాటులో లేకుండా ఊరికి వెలుపల నిర్మించడం జరిగిందని విమర్శించారు. తన సొంత కుమారుడు ప్రేమించిన అమ్మాయిని చేసుకోవద్దని వారి కుటుంబం తమ స్థాయికి తగదని కుమారుడిని వేధించిన నీవు తప్పనిసరి పరిస్థితుల్లో వివాహం జరిపించావని వ్యక్తిగత విమర్శ చేశారు. తాను 14 నియోజకవర్గాలకు ఎమ్మెల్సీ గా ఉన్నానని స్థానిక ఎమ్మెల్యేకు తండ్రిని కొన్ని సందర్భాలలో సలహాలు ఇవ్వవచ్చు కానీ 10 సంవత్సరాలుగా జక్కా రఘునందన్ రెడ్డి లేకపోతే నీవు రాజకీయం చేసే వాడివే నా అంటూ నిలదీశారు మరి జక్కా నీకు ఏమవుతారని ప్రశ్నించారు. ఎన్నికల ముందు గ్రామాలలో ఎలాంటి అనుమతులు లేకుండా 150 కోట్ల రూపాయల పనులు చేపట్టారని జిల్లా కేంద్రంలో 50 కోట్ల నిధులతో రోడ్లు వేశారని కాంట్రాక్టర్లకు డబ్బులు రాకపోవడంతో గగ్గోలు పెడుతున్నారని యుద్ధ ప్రాతిపదిక వారికి చెల్లిస్తూ ప్రజల కనీస అవసరాలు తీర్చేందుకు నూతనంగా రహదారులు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. నీ ప్రభుత్వ హయాంలో నల్ల మట్టి దొంగగా వట్టెం పోతిరెడ్డిపల్లి గుట్టలను మాయం చేసిన చరిత్రహీనుడుగా ప్రజలు చర్చించుకున్నారని హైదరాబాదులో కొండను స్వాహా చేశావని ఆయన తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. 15 రోజుల క్రితం ఎమ్మెల్యేని ఒక మంత్రి మర్రి జనార్దన్ రెడ్డి ఎంపీ కోసం కాంగ్రెస్లోకి వస్తా అంటున్నారని మీ అభిప్రాయం చెప్పాలంటే తీవ్రంగా వ్యతిరేకించామని ఆయన కుండబద్దలు కొట్టారు. నీవు ఎట్లా సంపాదించావు అన్ని తమకు తెలుసని తమకు సంస్కారం ఉండటం వల్లే విమర్శలు చేయడం లేదని ఇలాంటి వైఖరి మానుచుకోకపోతే గ్రామాలలో ప్రజలు తిరగనివ్వరన్నారు సమావేశంలో మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షులు హబీబ్ మార్కెట్ కమిటీ చైర్మన్ రమణారావు ప్రసంగించగా నాయకులు కోటయ్య శ్రీనివాసులు సునీంద్ర సుబ్బారెడ్డి రాజు బండ పర్వతాలు అమృత రెడ్డి పరుశరాములు నిజాం తదితరులు పాల్గొన్నారు

## బీఆర్ఎస్ నాయకుల కుంభకోణాలు బహిర్గతం చేసిన మాజీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత...

### కాళేశ్వరం కుంభకోణంపై కవిత వ్యాఖ్యలకు స్పందించిన ఎమ్మెల్యే నాగరాజు..



హనుమకొండ జిల్లా ప్రతినిధి(లోకల్ గైడ్):కాళేశ్వరం ప్రాజెక్టు పై ఆరోపణలు సిబిఐ విచారణకు సుముఖం,కవిత ప్రెస్ మీట్ చూసిన తర్వాత తెలంగాణ ప్రజలకు స్పష్టమైందని కాళేశ్వరం ప్రాజెక్ట్ పేరుతో కల్వకుంట్ల కుటుంబం ప్రజా ప్రజాధనాన్ని ఎంత దోచుకుంది అనేది,...కైసా రాజా వైశా రాజ్' అన్నట్లు, రాజు ఎలా ఉంటాడో అనుచరులు కూడా అలా ఉంటారు. కింద స్థాయి నేతలు కూడా ప్రజల సొమ్మును విచ్చలవిడిగా దోచుకున్నారు..కాంగ్రెస్ పార్టీ గులాబీ గొర్రెలను వారి ఎత్తుగడలను బట్టబయలు చేయడంతోనే గత ఎన్నికల్లో (టిఆర్ఎస్) బిఆర్ఎస్ పార్టీ ఘోర పరాజయం చెందింది అన్నారు.ఎంతోమంది అమరుల త్యాగ ఫలితమే తెలంగాణ రాష్ట్రం అలాంటి రాష్ట్రాన్ని అప్పుల కుప్ప చేసిన ఘనత బిఆర్ఎస్ అలియాస్ కల్వకుంట్ల కుటుంబానిది అన్నారు...రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు బీఆర్ఎస్ పార్టీ మరల తిరస్కరించాలని మీడియా ముఖంగా రాష్ట్ర ప్రజలందరినీ కోరిన వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు..బుధవారం రోజు కవిత ప్రెస్ మీట్ చూసిన తర్వాత యావత్ తెలంగాణ ప్రజలకు కాళేశ్వరం ప్రాజెక్ట్ పేరుతో కల్వకుంట్ల కుటుంబం, టీఆర్ఎస్ (ప్రస్తుత బీఆర్ఎస్) పార్టీ ప్రజల సొమ్మును దోచుకున్నారనే విషయం స్పష్టమైందని వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు తెలిపారు....మా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై హరీష్ రావుతో ఉన్న సంబంధాల పేరుతో, లేనిపోని నిందలు వేస్తున్నారు. కానీ రేవంత్ రెడ్డి నిజాయితీగా, ధైర్యంగా, బుల్లెట్ కంటే మిస్సైల్‌లా నిజం చెబుతారు. అబద్ధ ఆరోపణలు వేసినా ఆయనను ప్రజలు నమ్ముతున్నారు" అని అన్నారు.కాళేశ్వరం ప్రాజెక్టులో లక్షల కోట్ల కుంభకోణం జరిగిందని, బీఆర్ఎస్ నేతలు ప్రజలను మోసం చేసేందుకు దొంగ దీక్షలు, ధర్నాలు చేస్తున్నారని ఆయన విమర్శించారు. "కవిత చేసిన ప్రెస్ మీట్‌లోనే అనుకోకుండా నిజాలు బయటపడ్డాయి. 'కైసా రాజా వైశా రాజ్' అన్నట్లు, రాజు ఎలా ఉంటాడో అనుచరులు కూడా అలా ఉన్నారు. కింద స్థాయి నేతలు కూడా ప్రజల సొమ్మును దోచుకున్నారు" అని తీవ్ర వ్యాఖ్యలు చేశారు.తెలంగాణ రాష్ట్రం ఎంతోమంది ఉద్యమకారుల త్యాగాల ఫలితమని, కిష్టయ్య, శ్రీకాంత్ చారి లాంటి అమరులను మరిచి కుంభకోణాలు చేయడం సిగ్గుచేటని ఎమ్మెల్యే నాగరాజు అన్నారు.రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు బీఆర్ఎస్ నాయకులను తిరస్కరించాలని ఆయన పిలుపునిచ్చారు. "పదేళ్లు పాలించి అప్పుల రాష్ట్రంగా మార్చిన బీఆర్ఎస్ మళ్లీ అధికారంలోకి రాకూడదు. తెలంగాణ ధనాన్ని, మానాన్ని దోచుకున్న వారికి గట్టి బుద్ధి చెప్పాలి" అని ఆయన స్పష్టం చేశారు.సీబీఐ ఈ కేసును ఎలా ముందుకు తీసుకెళుతుందో వేచి చూడాలని, హైకోర్టు నుంచి స్టే తెచ్చుకున్నా నిజం ఎప్పటికీ బయటకే వస్తుందని ఎమ్మెల్యే నాగరాజు మీడియా ద్వారా యావత్ తెలంగాణ సమాజానికి తెలియజేశారు...

# ప్రతి పౌరుడు ఎల్ఐసి జీవిత బీమా ద్వారా ఆర్థిక రక్షణ పొందండి




మహబూబ్ నగర్ జిల్లా సెప్టెంబర్ 3 (లోకల్ గైడ్)జడ్చర్ల ఎల్ఐసి బ్రాంచి కార్యాలయంలో బుధవారం నిర్వహించిన సమావేశంలో ఎల్ఐసి ఆల్ ఇండియాక్లియా ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ పిసి.పైక్రే దేశంలోని ప్రతి ఒక్కరికి జీవిత బీమ ద్వారా రక్షణ కల్పించి వారికి ఆర్థిక భద్రతను ఇవ్వడమే లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ముఖ్య ఉద్దే శ్యం అని ఎల్ఐసి ఆఫ్ ఇండియా ముంబై సెంట్రల్ ఆఫీస్ క్లియా ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ పిసి.పైక్రే అన్నారు. జడ్చర్ల ఎల్ఐసి బ్రాంచ్ పరిధిలోకి వచ్చే కేశంపేట మండలాన్ని రెండు తెలుగు రాష్ట్రాలలో పైలెట్ ప్రాజెక్టుగా ఎల్ఐసి ప్రకటించిన సందర్భాన్ని పురస్కరించుకొని బ్రాంచ్ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పైక్రే మాట్లాడుతూ దేశంలోని ప్రతి ఒక్కరికి బీమ సదుపాయం కల్పించాలనే సంకల్పంతోనే 1956వ సంవత్సరం ఆనాటి కేంద్ర ప్రభుత్వం జీవిత బీమ సంస్థను ప్రారంభించిందని తెలిపారు. జీవిత బీమ సంస్థ ఎంతగానో విస్తరించినా ఇంకా దేశంలోని అందరికీ ఎల్ఐసి పాలసీలను అందించలేక




పోయిందని, అందువల్లనే వినూత్న రీతిలో కేశంపేట మండలాన్ని రెండు తెలుగు రాష్ట్రాలలో పైలెట్ ప్రాజెక్టు కింద ఎంపిక చేసి " ప్రతి ఇంట్లో ఒక పాలసీ " నినాదంతో ముందుకెళ్తున్నట్లు ఆయన తెలిపారు.ఈ ప్రాజెక్టు విజయవంతానికి ఎల్ఐసి కుటుంబ సభ్యులందరూ విశేషంగా కృషి చేసి ఆ మండలాన్ని ఆదర్శ మండలంగా తీర్చిదిద్దాలని ఆయన ఆకాంక్షించారు. ఎల్ఐసి ద్వారా జీవిత బీమ పొందడం తరతరాలకు పనికి వస్తుందని, అందువల్ల ప్రజలకు ఆ విషయం గురించి స్పష్టంగా తెలియజేసి ఎల్ఐసి సంస్థ నిర్దేశించినట్లుగా 2026 మార్చి 26వ తేది నాటికి అనుకున్న లక్ష్యాలను సాధించాలని ఆయన కోరారు. ప్రాజెక్టు విజయవంతం తర్వాత ఎల్ఐసి మేనేజింగ్ డైరెక్టర్ దొరై స్వామిచే విజయోత్సవ కార్యక్రమాన్ని నిర్వహిద్దామని ఆయన అన్నారు.ఎల్ఐసి హైదరాబాద్ జోనల్ మేనేజర్ పునీత్ కుమార్ మాట్లాడుతూ ఎల్ఐసి సంస్థ మన జోన్ లోని కేశంపేట మండలాన్ని పైలెట్ ప్రాజెక్టు కింద ఎంపిక చేయడం మన ప్రాంత ప్రజల అదృష్టం అని అన్నారు. ఈ కార్యక్రమం ద్వారా అందరికీ ఎల్ఐసి పాలసీలు అందించిన వారమవుతామని ఆయన అభిప్రాయపడ్డారు.ఎల్ఐసి హైదరాబాద్ డివిజనల్ మేనేజర్ సంధ్యారాణి మాట్లాడుతూ జడ్చర్ల బ్రాంచి ఏజెంట్లు, డెవలప్మెంట్ ఆఫీసర్లు కలిసికట్టుగా పైలెట్ ప్రాజెక్టు విజయవంతానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. కేశంపేట మండలాన్ని ఆదర్శంగా తీసుకొని మిగతా మండలాల్లో కూడా అదేవిధంగా పాలసీలు చేసేందుకు కృషి చేయాలని సూచించారు. బీమ గ్రామ్, బీమ స్కూల్ లాంటి వాటి ద్వారా చేకూరే ప్రయోజనాలను గురించి గ్రామాలలోనిప్రజలకు, ప్రజా ప్రతినిధులకు, అధికారులకు అవగాహన కల్పించి తద్వారా పాలసీలు చేయాలని ఆమె సూచించారు. జీవిత బీమా ప్రాముఖ్యత తెలిసినప్పుడే ప్రజలు పాలసీలు చేసుకోవడానికి ముందుకు వస్తారని అందువల్ల వారికి దాని ప్రాధాన్యతను, ప్రాముఖ్యతను గురించి స్పష్టంగా తెలియజేయాలని ఆమె తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎల్ఐసి క్లియా ఆర్ఎం రాజశేఖర్, ఎంఎం. ప్రసాద్ రావు, క్లియా మేనేజర్ రవిశంకర్, బిడిబిఎస్ మేనేజర్ జగన్నాథం, జడ్చర్ల బ్రాంచ్ సీనియర్ మేనేజర్ ఎల్.శంకర్ నాయక్, షాద్ నగర్ ఎస్ఓ మేనేజర్ పణి భూషణ్, అసిస్టెంట్ బ్రాంచ్ మేనేజర్ సేల్స్ రవీందర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రచురణార్థంహనుమంతుని గుడి లేని గ్రామం, గూడెం ఉండొచ్చు గాని, ఇందిరమ్మ ఇండ్లు లేని తండా, గూడెం, గ్రామం ఉండదు... సీఎం రేవంత్ రెడ్డి

అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు అందిస్తాం

పేదరికం నిర్మూలనకు చిత్తశుద్ధితో పనిచేస్తున్నాం

విద్య ద్వారానే పేదల జీవితాలు మారతాయి

ఏటీసీ కేంద్రాలలో నైపుణ్య శిక్షణ అందించి మంచి ఉపాధి అవకాశాలు కల్పన

చుండ్రుగొండ మండలం దామరచర్ల గ్రామంలో నిర్వహించిన బహిరంగ సభలో పాల్గొన్న సీఎం



చండ్రుగొండ, సెప్టెంబర్-03:లోకల్ గైడ్ :హనుమంతుని గుడి లేని గ్రామం, గూడెం ఉండొచ్చు గాని, ఇందిరమ్మ ఇండ్లు లేని తండా, గూడెం, గ్రామం ఉండదని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో సీఎం రేవంత్ రెడ్డి, జిల్లా ఇంచార్జి మంత్రివర్యులు వాకాటి శ్రీహరి, రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి, ఎంపిలు బలరాం నాయక్, రామ సహాయం రఘురాం రెడ్డి లతో కలిసి పర్యటించారు. జిల్లా పర్యటనకు విచ్చేసిన ముఖ్యమంత్రి కి కలెక్టర్ జితేష్ వి. పాటిల్, ఎస్పి బి. రోహిత్ రాజు ఘన స్వాగతం పలికారు.బెండలపాడు గ్రామంలోని పూర్తయిన ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశ కార్యక్రమంలో ముఖ్యమంత్రి పాల్గొని ఇందిరమ్మ ఇండ్ల పైలాన్ ను ఆవిష్కరించి లబ్ధిదారులతో కాసేపు ముచ్చటించారు. అనంతరం చంద్రుగొండ మండలం దామరచర్ల గ్రామంలో నిర్వహించిన బహిరంగ సభలో పాల్గొన్న సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమ బీజం ఖమ్మం జిల్లాలో ఏర్పడిందని, ఉద్యోగాలు, నిధులు, నీళ్ళు మాకు కావాలని ఖమ్మం ప్రజలు రాష్ట్రానికి ఒక దిక్సూచి చూపించారని తెలిపారు. గూడెంలో పేద మహిళలు గత పది సంవత్సరాలుగా డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కోసం ఆశగా ఎదురు చూశారని, గత పాలకులు వారి



ఆశలను వమ్ము చేశారని అన్నారు.పేదల ఆత్మగౌరవం నిలబెట్టాలని ఆనాడు డాక్టర్ వైయస్సార్ సుదీర్ఘ పాదయాత్ర చేసి అధికారంలోకి వచ్చిన తర్వాత ఇందిరమ్మ ఇండ్ల పథకం సాచురేషన్ పద్ధతిలో అమలు చేశారని, 10 సంవత్సరాల కాలంలో 25 లక్షల ఇండ్లు పూర్తి చేశారని అన్నారు. పట్టణ ప్రాంతాలలో రాజీవ్ స్వగృహ పేరుతో ఇండ్లు అందించడం జరిగిందని అన్నారు. ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి 5 లక్షల రూపాయల ఆర్థిక సహాయం చేయాలని కష్టపడే తత్వం ఉన్న పొంగులేటి శ్రీనివాస రెడ్డి కు హౌజింగ్ శాఖ బాధ్యతలు అప్పగించానని అన్నారు. రైతుల భూ సమస్యలు పరిష్కరించేందుకు రెవెన్యూ శాఖ బాధ్యతలు కూడా వారికి అప్పగించామని అన్నారు. నేడు లక్షలాది రైతుల భూ సమస్యలను భూ భారతి ద్వారా పరిష్కరించడమే కాకుండా, 4.5 లక్షల మంది నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు అందించడంలో మంత్రి పొంగులేటి కీలక పాత్ర పోషించారని అన్నారు. నిరుపేదల కళ్ళలో ఆనందం చూస్తే చాలా సంతృప్తి ఉందని, జూబ్లీహిల్స్ లో తన ఇంటి గృహప్రవేశం నాడు ఉన్న సంతోషం కంటే నేడు పేద ప్రజల గృహప్రవేశం చూస్తుంటే ఇంకా ఎక్కువ ఆనందం కలిగిందని సీఎం తెలిపారు. రాష్ట్రమంతా అసెంబ్లీ నియోజకవర్గానికి 3500 ఇండ్లు మంజూరు చేస్తే, అశ్వారావుపేట లో మాత్రం 4500 ఇండ్లు మంజూరు చేయడం జరిగిందని అన్నారు.పేదరికం తమకు ఎక్సర్షన్ కాదని, జీవన విధానంలో ఒక భాగం అని, పేదరికం తరమాలని తాము కృషి చేస్తున్నామని అన్నారు. గత పాలకుల హయాంలో రేషన్ కార్డు జారీ లేదని, కనీసం కొత్త పేర్ల నమోదు కూడా చేయలేదని సీఎం విమర్శించారు. ప్రజా ప్రభుత్వం వచ్చిన తర్వాత లక్షల మందికి కొత్త రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇండ్లు అందించామని అన్నారు. గతంలో పేదలకు దొడ్డు బియ్యం సరఫరా చేస్తే నేడు తమ ప్రభుత్వం సన్న బియ్యం అందిస్తుందని అన్నారు. ప్రతిపక్ష పార్టీ పంచాయతీలలో తమను లాగవద్దని, పేదలకు రేషన్ కార్డుల పంచే కార్యక్రమంలో బిజీగా ఉన్నామని సీఎం తెలిపారు. 25 లక్షలకు పైగా రైతులకు 20 వేల 600 రూపాయలతో రెండు లక్షల రుణమాఫీ పూర్తి చేసామని, 9 రోజులలో 9 వేల కోట్ల రూపాయలు రైతుల ఖాతాలో జమ చేయడం జరిగిందని అన్నారు.గత 20 నెలల కాలంలో లక్షా 4 వేల కోట్ల రూపాయలు రైతుల సంక్షేమం కోసం ఖర్చు చేయడం జరిగిందని అన్నారు. 50 లక్షల పైగా పేద కుటుంబాలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ సరఫరా చేస్తున్నామని అన్నారు. పేదల తలరాతను మార్చేందుకు విద్య చాలా కీలకమని, ప్రస్తుత సంవత్సరం విద్య రంగంపై 40 వేల కోట్ల వరకు ఖర్చు చేసేందుకు కార్యాచరణ సిద్ధం చేస్తున్నామని అన్నారు. 100 నియోజకవర్గాలలో 20 వేల కోట్లు పైగా ఖర్చు చేస్తూ యంగ్ ఇండియా సమీకృత గురుకులాలను నిర్మిస్తున్నామని, 40 శాతం డైట్ చార్జీలు, 200 శాతం కాస్మోటిక్స్ చార్జీలను పెంచడం జరిగిందని అన్నారు. అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ లను ఏర్పాటు చేసి నాణ్యమైన నైపుణ్య శిక్షణ అందించి మంచి ఉపాధి అవకాశాలు కల్పిస్తామని అన్నారు.పేదలు చదువుకునేలా స్థానిక ప్రజా ప్రతినిధులు కృషి చేయాలని అన్నారు. యువత చదువు పై దృష్టి పెట్టాలని, మనం పది మందికి సహాయం చేసేటట్లు ఎదగాలని, దానికి విద్య చాలా అవసరమని అన్నారు. రాబోయే 10 రోజులలో నియోజక వర్గాల వారీగా ఎంపీలను, ఎమ్మెల్యేలను పిలిచి పరిష్కరించాల్సిన సమస్యలపై ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ముఖ్యమంత్రి అధికారులను, ఇంచార్జి మంత్రివర్యులను ఆదేశించారు.జిల్లా ఇంచార్జి మంత్రివర్యులు వాకాటి శ్రీహరి మాట్లాడుతూ గత పాలకులు పేద ప్రజలను డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పేరిట మోసాలకు గురి చేశారని విమర్శించారు. గతంలో వైఎస్సార్ హయాంలో అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు అందించారని తెలిపారు. ప్రస్తుతం అదే తరహాలో మన రేవంతన్న గూడు లేని పేదలకు ఇండ్లు నిర్మించి ఇస్తున్నారని ఆయన తెలిపారు.ప్రజా శ్రేయస్సు లక్ష్యంగా ఎమ్మెల్యేలు, మంత్రులు పనిచేస్తున్నామని అన్నారు. ఎన్నికల సమయంలో హామి ఇవ్వకపోయినా, గత పాలకులు అప్పు కుప్పలు చేసినప్పటికి అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నామని అన్నారు. చివరి లబ్ధిదారుడి వరకు సంక్షేమం అందాలనే లక్ష్యంతో పని చేస్తున్నామని అన్నారు.రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ, రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగా లేకపోయినా పేదల ఆత్మ గౌరవాన్ని కాపాడే దిశగా ఇందిరమ్మ ఇండ్ల పథకం అమలు చేస్తున్నామని అన్నారు. మొదటి ఏడాది ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి 3500 చొప్పున రాష్ట్ర వ్యాప్తంగా 4.5 లక్షల ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసామని అన్నారు.ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు గిరిజన నియోజకవర్గాలలో అదనపు ఇండ్లు మంజూరు చేయాలని అశ్వారావుపేటకు 1000 ఇందిరమ్మ ఇండ్లను అధికంగా అందించామని, ఐటీడీఏ పరిధిలో 25 వేల ఇండ్లు, చెంచుల ఉప కులాల వారికి 13 వేల ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేశామని మంత్రి తెలిపారు. 22 వేల 500 కోట్ల రూపాయలు మొదటి విడతలో ఖర్చు చేస్తూ పేదలకు ఇండ్లు నిర్మిస్తున్నామని అన్నారు.ప్రతి సోమవారం ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఖాతాలలో డబ్బులు జమ చేస్తున్నామని అన్నారు. 2004 నుంచి 2014 మధ్య సమయంలో వైఎస్ఆర్ హయాంలో 23 లక్షల ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసామని, అదే విధంగా ప్రస్తుతం కూడా అర్హులైన చివరి పేదవారి వరకు రాజకీయాలకతీతంగా ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయడం జరుగుతుందని అన్నారు.కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం మొదటి సంవత్సరం 24 వేల కోట్ల రుణాలు పంపిణీ చేసిందని అన్నారు. 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 రూపాయలకు గ్యాస్ సిలిండర్ సరఫరా, సన్న బియ్యం సరఫరా, 7 లక్షల నూతన రేషన్ కార్డుల జారీ, సన్న వడ్లకు 500 రూపాయల బోనస్, 21 వేల కోట్ల రుణమాఫీ, 9 రోజులలో 9 వేల కోట్ల రైతు భరోసా నిధులు జమ చేసామని అన్నారు. ప్రజా ప్రభుత్వం బేషజాలకు పోకుండా గత పాలకులు దత్తత తీసుకున్న వాసాలమర్రి, చింతమడక గ్రామాలకు కూడా అభివృద్ధి సంక్షేమ ఫలాలు అందిస్తుందని అన్నారు. ఖమ్మం ఎంపి రామ సహాయం రఘురాం రెడ్డి మాట్లాడుతూ, 55 లక్షల మంది పేద కుటుంబాలకు జీరో కరెంట్ బిల్లు వస్తుందని, 4 వేల కోట్ల సంవత్సరానికి ఖర్చు చేస్తూ మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించామని, 14 వేల కోట్లతో సన్న బియ్యం, 25 లక్షల మంది రైతులకు రుణమాఫీ, రైతు భరోసా పథకం అమలు వంటి అనేక కార్యక్రమాలను ప్రభుత్వం అమలు చేస్తుందని అన్నారు. ప్రజా ప్రభుత్వ హయంలో 20 లక్షల ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని అన్నారుఅశ్వారావు పేట ఎమ్మెల్యే ఆది నారాయణ మాట్లాడుతూ నేడు ఇందిరమ్మ ఇండ్ల గృహ ప్రవేశం కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రియతమ నాయకుడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రావడం చాలా అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. ప్రభుత్వం అమలు చేసే సంక్షేమ కార్యక్రమాలు పేదలకు చేరాయని అన్నారు. చంద్రుగొండ మండలం బెండలపాడు గ్రామానికి ఇందిరమ్మ ఇండ్లను పైలెట్ ప్రాజెక్టు క్రింద మంజూరు చేశామని అన్నారు. రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా అశ్వరావు పేట నియోజకవర్గం పరిధిలో ఇందిరమ్మ ఇండ్ల పురోగతిలో ముందు ఉందని అన్నారు. నేడు గృహ ప్రవేశం జరుపుకున్న లబ్ధిదారుల్లో ఆనందం కనపడింది అని అన్నారు.కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ ప్రతిపక్షంలో ఉన్న సమయంలో అనేక పోరాటాలు చేసిన ముఖ్యమంత్రి పరిపాలన వచ్చిన తర్వాత సంయమనం కోల్పోకుండా ప్రజాస్వామ్య బద్ధంగా పాలన సాగిస్తున్నారని అన్నారు. పేదలకు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, అర్జి పెట్టుకున్న ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు, పేదలకు సన్న బియ్యం సరఫరా, రైతు రుణమాఫీ, రైతు భరోసా వంటి అనేక హామీలను నెరవేర్చడం జరిగిందని అన్నారు.సీతారామ ఎత్తిపోతల పథకంపై దృష్టి పెట్టి సాగునీటి సరఫరా పెంచాలని ఆయన ముఖ్యమంత్రిని కోరారు. గిరిజనులు, ఆదివాసీలు, నిరుపేదలు సాగు చేసుకుంటున్న అడవి భూములకు పట్టాలు అందించాలని అన్నారు. కొత్తగూడెం జిల్లా కేంద్రానికి బస్టాండ్ మంజూరు చేయాలని, భద్రాద్రి ఆలయ అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే కోరారు.ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ ఎంపీ పోరిక బలరాం నాయక్, రాష్ట్ర హౌజింగ్ ఎండి వి.పి. గౌతం, సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి, వైరా మాలోతు మాలోతు రాందాస్ నాయక్, ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు, రాష్ట్ర ఇరిగేషన్ అభివృద్ధి సంస్థ చైర్మన్ మువ్వా విజయ్ బాబు, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర రావు, అదనపు కలెక్టర్ లు, భద్రాచలం సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ట, స్వయం సహాయక సంఘ సభ్యులు, ప్రజలు, సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.జిల్లా పౌరసంబంధాల అధికారి కార్యాలయం, ఖమ్మం చే జారీచేయనైనది.

# యూరియా,ఎరువులు పంట సాగుకు అనుగుణంగా పంపిణీ చేయాలి....

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్..




మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)జిల్లాలో కొనసాగుతున్న వ్యవసాయ సాగుకు అనుగుణంగా సకాలంలో యూరియా,ఎరువులు కార్యచరణ ప్రకారం పంపిణీ చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ సూచించారు.బుధవారం జిల్లాలోని నస్పూర్ లోని సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి భుక్యాఛత్రుతో కలిసి మండల వ్యవసాయ అధికారులు,వ్యవసాయ విస్తరణ అధికారులతో యూరియా,ఎరువుల నిర్వహణపై సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతు జిల్లాలో యూరియా,ఎరువుల నిల్వలు సమృద్ధిగా ఉన్నాయని,వ్యవసాయ సాగుకు అనుగుణంగా సకాలంలో రైతులకు అందించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు.అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించాలని,ఫర్టిలైజర్ దుకాణాలలో యూరియా,ఎరువుల నిల్వలు పరిశీలించి దుకాణ యజమానులు నిబంధనలు పాటించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.ఈ పాస్ మిషన్లలో నమోదు చేసిన వివరాలు,సంబంధిత ఫర్టిలైజర్ దుకాణాలలో నిల్వ ఉన్న ఎరువుల వివరాలలో ఎలాంటి విభేదాలు ఉండకూడదని తెలిపారు.యూరియా పక్కదారి పట్టకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని,ఫర్టిలైజర్ దుకాణాల నుండి అధిక మొత్తంలో కొనుగోలు చేసే వారి వివరాలు పరిశీలించాలని,కొనుగోలు చేసిన రైతులకు తప్పనిసరిగా రసీదు జారీ చేసి వివరాలు రిజిస్టర్ లో నమోదు చేయాలని,ఫర్టిలైజర్ దుకాణంలో ధరల వివరాలు,నిల్వ ఉన్న ఎరువుల వివరాలు ప్రదర్శించాలని తెలిపారు.పంట సాగు చేస్తున్న రైతులు,సాగు చేయని రైతుల వివరాలు సేకరించి నివేదిక అందించాలని తెలిపారు.కాలానికి అనుగుణంగా సాగు చేయవలసిన పంటల వివరాలు,సాగు మెలకువలను రైతులకు అవగాహన కల్పించాలని తెలిపారు.పంట సాగు విస్తీర్ణం,యూరియా,ఎరువుల పంపిణీ,పంట సాగు చేసే రైతుల వివరాలు తదితర అన్ని అంశాలు అనుసంధానమై ఉంటాయని,నివేదిక స్పష్టంగా ఉన్నట్లయితే వరి ధాన్యం,పత్తి,ఇతర పంటల దిగుబడి,కొనుగోలు ప్రక్రియ సమర్థవంతంగా చేసేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు.

# భోసి వరసిద్ధి వినాయక దర్శనానికి పోటెత్తిన విశేష భక్తజనం.

## విద్యార్థులచే అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు.




నిర్మల్ : లోకల్ గైడ్ :తానూర్ మండలం, భోసి గ్రామంలో కొలువైన ప్రసిద్ధ శ్రీ వరసిద్ధి (కర్ర) వినాయక స్వామి దర్శనానికి బుధవారం భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు, మండలంతో పాటు వివిధ ప్రాంతాల నుండి కూడా అధిక సంఖ్యలో భక్తులు వచ్చి స్వామివారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు, కొందరు భక్తులు పాదయాత్రగా వచ్చి వినాయకుడిని దర్శించుకున్నారు, (భోసి)స్థానిక ఉన్నత పాఠశాల, భైంసా మండలంలోని మహాగాం ఉన్నత పాఠశాల విద్యార్థులు పలు సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. సంస్కారవంతమైన భక్తి పాటలతో విద్యార్థుల నృత్యాలతో భక్తులందరిని మెప్పించారు. విద్యార్థులు వినాయక చవితి, విగ్రహ ప్రతిష్టాపన వంటి విషయాలను తమ నృత్యాలతో నాటక రూపంలో ను అభినయం చేసి విగ్నేశ్వరుని విశిష్టతను తెలియజేశారు. అనంతరం భోసి వరసిద్ధి వినాయక మండలి సభ్యులు గ్రామ విడిచి సభ్యులు ఆయా పాఠశాల ఉపాధ్యాయులను సన్మానించారు.



# జనగామ బుర్ర ఎంకయ్య గుడికి లక్ష రూపాయలు విరాళం ఇచ్చిన పల్లాలి

## ఎమ్మెల్యే పల్లా కు ప్రత్యేక పూజలు



జనగామ జిల్లా. లోకల్ గైడ్ (ప్రతినిధి):- జనగామ పట్టణ కేంద్రంలోని శ్రీ విఘ్నేశ్వర ఆలయంలో బుధవారం ఎమ్మెల్యే డా. పల్లా రాజేశ్వర్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భక్తులందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ప్రార్థించారు. గత సంవత్సరం ఆలయంలో ఉన్న చిన్న చిన్న సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చానని గుర్తుచేశారు. ఆ క్రమంలో ఆలయ అభివృద్ధి కోసం వెంటనే షెడ్ నిర్మాణానికి అభివృద్ధి నిమిత్తం ఎమ్మెల్యే లక్ష రూపాయలు అందజేశారు.అనంతరం ఆలయ పరిసరాలను పరిశీలించిన ఎమ్మెల్యే , భక్తులు సౌకర్యవంతంగా ఉండేలా అన్ని రకాల సదుపాయాలు కల్పించే దిశగా కృషి చేస్తానని భరోసా ఇచ్చారు

# ఈ నెల 5న జీ.పీ.ఓ లకు నియామక పత్రాలు




నిజామాబాద్ ,లోకల్ గైడ్ : ఈ నెల 5 వ తేదీన హైదరాబాద్ లోని హైటెక్స్ లో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి చేతుల మీదుగా గ్రామ పాలన అధికారుల(జీపీఓ)కు నియామకపత్రాలు అందజేయబడతాయని, జీపీఓ లుగా ఎంపికైన అభ్యర్థులు హైదరాబాద్ కు వచ్చేలా అవసరమైన ఏర్పాట్లు చేయాలని రెవెన్యూ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ లోకేష్ కుమార్ సూచించారు. జీపీఓ అభ్యర్థులు హైదరాబాద్ వెళ్ళడానికి చేపట్టాల్సిన ఏర్పాట్లపై అన్ని జిల్లాల కలెక్టర్లతో బుధవారం ఆయన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ సెక్రటరీ లోకేష్ కుమార్ మాట్లాడుతూ, జీపీఓలుగా ఎంపికైన అభ్యర్థులకు ఈ నెల 5 వ తేదీన సీఎం రేవంత్ రెడ్డి, ఇతర మంత్రుల చేతుల మీదుగా నియామక పత్రాలు అందజేయనున్న దృష్ట్యా, అభ్యర్థులకు ముందస్తు సమాచారం అందించి హైదరాబాద్ కు సకాలంలో చేరుకునేలా అన్ని ఏర్పాట్లు చేయాలని అన్నారు. ఆయా జిల్లాల నుంచి ప్రత్యేక బస్ లలో వారిని నిర్ణీత సమయానికి తరలించాలని ఆదేశించారు. నియామకాలకు సంబంధించిన సమాచారాన్ని జిల్లాకు చెందిన మంత్రులు, ప్రభుత్వ సలహాదారులు, ఎమ్మెల్యేలకు కూడా తెలియజేయాలన్నారు వీ.సీ అనంతరం కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి మాట్లాడుతూ, నిజామాబాద్ జిల్లా నుండి 301 మంది జీపీఓ లుగా ఎంపికయ్యారని, వీరిని 5వ తేదీన హైదరాబాద్ కు ప్రత్యేక బస్సులలో తరలించేందుకు ఏర్పాట్లు చేశామని అన్నారు. నిజామాబాద్ డివిజనల్ కు చెందిన వారు నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని పాత కలెక్టరేట్ మైదానం నుండి, ఆర్మూర్ డివిజన్ వారు ఆర్మూర్ తహసీల్దార్ కార్యాలయం నుండి, బోధన్ డివిజన్ కు చెందిన వారు బోధన్ తహసీల్దార్ కార్యాలయం నుండి బయలుదేరి వెళ్తారని వివరించారు. కాగా, జీపీఓ అభ్యర్థులు అందరూ 5వ తేదీన ఉదయం 7.00 గంటల వరకు పైన పేర్కొన్న ప్రాంతాలకు చేరుకోవాలని, అక్కడి నుండి ప్రత్యేక బస్సులలో వారిని హైదరాబాద్ కు తీసుకెళ్లడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ లు అంకిత్, కిరణ్ కుమార్, కలెక్టరేట్ ఏ.ఓ ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.



# జ్ఞానానికి విజ్ఞానికి ప్రభుత్వ పాఠశాలలు కేంద్రబిందువు

## గొప్పగొప్ప మేధావులు అందరూ ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యనభ్యసించారు

## వర్ధన్నపేట ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజు

హనుమకొండ జిల్లా ప్రతినిధి(లోకల్ గైడ్):బుధవారం రోజు ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజు మాట్లాడుతూ,ఉపాధ్యాయుడై బోధించి వైద్యుడిలా ఆరోగ్య సమస్యలు తెలుసుకుని విద్యార్థిగా మారి చిన్ననాటి జ్ఞాపకాలను నెమరువేసుకొని నామమాత్రంగా తనిఖీ చేయడం కాకుండా వారితో కలిసి సహపంక్తి భోజనం చేసి నాణ్యతను పరిశీలించి విద్యార్థులకు కావాల్సిన అవసరాలు అందుతున్న సౌకర్యాల గురించి తెలుసుకుని జ్ఞానానికి విజ్ఞానికి ప్రభుత్వ పాఠశాలలు కేంద్రబిందువు అని గొప్పగొప్ప మేధావులు అందరూ ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యనభ్యసించారని నేనూ మధ్యతరగతి కుటుంబంలో జన్మించి ప్రభుత్వ పాఠశాలలో చదువుకుని పోలీస్ శాఖలో ఎస్ఐ స్థాయినుంచి సీపీగా విధులు నిర్వర్తించి నేడు ఎమ్మెల్యేగా మీ ముందుకు వచ్చానని ప్రభుత్వ పాఠశాలలకు మెరుగైన సౌకర్యాలు కల్పించి కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారదా దేవి వరంగల్ ఎంపీ కడియం కావ్య తో పాటు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# గిరిజనాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో రోడ్ల నిర్మాణానికి నిధుల మంజూరు ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్




5. The O/o Chief Engineer, Tribal Welfare, Hyderabad shall take further action accordingly in the matter.

6. This order issues with the concurrence of Finance (STSDF) Department No.3151121-A/74/STSDF/2025, dated 20.06.2025.

నిర్మల్ : లోకల్ గైడ్ : ముధోల్ నియోజకవర్గం లో గిరిజనాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో 17 కిలోమీటర్ల రోడ్ల నిర్మాణానికి 12 కోట్ల 50 లక్షల రూపాయల నిధులు మంజూరైనట్లు ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్ తెలియజేశారు. జి. వో. నెం. 240 ప్రకారం ప్రభుత్వం ఈ నిధులను విడుదల చేసిందన్నారు.తరోడా తండా టూ తరోడా టూ ఎడ్ బిడ్ తండా వరకు 10 కిలోమీటర్ల రోడ్ నిర్మాణానికి 5 కోట్ల 80 లక్షల రూపాయలు, రువ్వి తండా టూ ముధోల్ ఎన్. హెచ్. 161వరకు 7.50 కిలోమీటర్ల రోడ్ నిర్మాణానికి 6కోట్ల 70 లక్షల రూపాయల నిధులు మంజూరైనట్లు చెప్పారు. త్వరలో పనులు ప్రారంభం అవుతాయని నిధులు మంజూరు చేసిన ప్రభుత్వానికి కృతజ్ఞతలు చెప్పారు

# కంటి వైద్య నిపుణులు అంజయ్యకు ఘన సన్మానం.



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)బెల్లంపల్లి పట్టణంలోని శాంభవి కంటి ఆసుపత్రి వైద్య నిపుణులు కొంకటి అంజయ్యను 28వ వార్డు మాజీ కౌన్సిలర్,ఎస్ వి ఎస్ పాఠశాల కరస్పాండెంట్ డి పూలమ్మ ఘనంగా సన్మానించారు.గత 12సంవత్సరాలుగా బెల్లంపల్లి పట్టణ,పరిసర ప్రాంతాల ప్రజలకు ఉచిత కంటి ఆపరేషన్లు చేయిస్తు తక్కువ ఖర్చుతో పేద ప్రజలకు కంటి అద్దాలు అందిస్తు లయన్స్ క్లబ్ ఆఫ్ ఇంటర్నేషనల్ సంస్థలో,వాసవి క్లబ్,తాజ్ బాబా లాంటి సేవా సంస్థలలో ఉచితంగా సేవలందిస్తున్న ఆయన సేవాగుణం అభినందనీయమని తెలిపారు.ఆయనను ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకొని ఉచితంగా పేద ప్రజలకు సేవలు అందిస్తు ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో నవోదయ ఉపాధ్యాయులు ఎస్ వెంకటేశ్వర్లు,స్థానికులు లింగాల అమృత,అంబాల ఓదెలు,లక్ష్మీనారాయణ,కిషోర్,శాంభవి ఐ విజన్ సెంటర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఇన్ముల్ నర్వ గ్రామంఎస్సీ కాలనీలో పదిహేడులక్షల నిధులతో సిసి రోడ్డు పనులను ప్రారంభించిన. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు రవికుమార్ గుప్తా మాజీ గ్రంథాలయ చైర్మన్.



లోకల్ గైడ్ న్యూస్ కొత్తూరు.:కొత్తూరు మండలం ఇన్ముల్ నర్వ గ్రామం ఎస్సీ కాలనీలో పదిహేడులక్షల నిధులతో సిసి రోడ్డు పనులను కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ గ్రంథాలయ చైర్మన్ రవికుమార్ గుప్తా, కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రారంభించారు. పదిహేడు లక్షల నిధులతో ప్రారంభిస్తున్న ఈసీసీ రోడ్డు పదిలక్షలు హెచ్ఎండిఏ ఏడు లక్షలు ఎస్సీ సబ్ ప్లాన్ కింద విడుదలయ్యాయని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాస్టర్ ఆంజనేయులు, శంకర్ నాయక్, రవి నాయక్, వై బాబు ముదిరాజ్, రాజేందర్ రెడ్డి, ఎస్ ఆంజనేయులు, ఏ ప్రవీణ్, పి బాలరాజ్, ఎస్ బాలకృష్ణ, ఏ నరసింహ, కే శేఖర్, ఏ జంగయ్య తదితరులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# లహరి,రాజధాని బస్సులను పట్టణం లోపలి నుండి నడపాలని వినతి.



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)బెల్లంపల్లి పట్టణ ప్రజలు,వ్యాపారసు_లు,జర్నలిస్ట్ లు ఆర్ టి సి లహరి,రాజధాని బస్సులు ఆసిఫాబాద్ నుండి హైదరాబాద్ వెళ్ళే బస్సులు బెల్లంపల్లి పట్టణం లోపలి నుండి రాకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారని మంచిర్యాల జిల్లా ఓబీసీ సెల్ కో చైర్మన్ బండి లక్ష్మణ్ యాదవ్ బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ కు వినతిపత్రం అందజేశారు.వెంటనే స్పందించిన ఎమ్మెల్యే ఆర్టీసీ డిపో మేనేజర్ తో మాట్లాడి బైపాస్ నుండి కాకుండా బెల్లంపల్లి పట్టణంలోపలి నుండి పంపించాలని కోరారు.అందుకు సానుకూలంగ స్పందించిన డిఎం బెల్లంపల్లి 2వ గ్రౌండ్ వద్ద ఉన్న పెద్ద చెట్లను తొలగించాలని,ఆ చెట్లు బస్సుపైన ఏసీ యంత్రాలకు తగలడం వల్ల బస్సులను లోపలి నుండి పంపించడానికి ఇబ్బందికరంగా ఉందని ఆ చెట్లను తొలగించిన తర్వాత బస్సులను లోపల నుండి పంపించడానికి తమకు ఎలాంటి అభ్యంతరం లేదని తెలిపారు.వెంటనే ఎమ్మెల్యే మున్సిపల్ కమిషనర్ తో మాట్లాడి ఆ చెట్లను తొలగించి రెండు మూడు రోజుల్లో సమస్య పరిష్కారంఅయ్యేలా చూస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చినట్లు తెలిపారు.

# పేదల సొంతింటి కల ఇందిరమ్మ ఇల్లు

బెండలపాడులో ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశాలు ప్రారంభించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

హనుమాన్ గుడి లేని గ్రామం ఉందేమో కానీ ఇందిరమ్మ ఇండ్లు లేని గ్రామం లేదు

పేదరికాన్ని పారద్రోలడమే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యం

కాంగ్రెస్ ప్రభుత్వం పేదల పక్షం

మన తలరాతను మార్చేది విద్య ఒక్కటే..

తొలి విడతగా నాలుగు లక్షల 50 వేలు ఇండ్లు మంజూరు

అశ్వారావుపేట నియోజకవర్గానికి 4,500 ఇండ్లు మంజూరు

2లక్షల ఇండ్లు నిర్మాణం దశలో ఉన్నాయి

ఎంత సంపాదిస్తే ఏం లాభం.. దోపిడీకి సొమ్ము వాళ్ల కుటుంబంలో చిచ్చు పెట్టింది

సభలో కెసిఆర్ పై ఘాటు విమర్శ




భద్రాద్రి కొత్తగూడెం(లోకల్ గైడ్ జిల్లా ప్రతినిధి):అశ్వారావుపేట నియోజకవర్గం చంద్రుగొండ మండల బెండలపాడులో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిఎనుముల రేవంత్ రెడ్డి ఇందిరమ్మ ఇండ్ల గృహ ప్రవేశాలను బుధవారం ప్రారంభించారు. దామరచర్ల లో ఏర్పాటుచేసిన బహిరంగసభలో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. పేదలకు సొంత ఇంటి కల ఇందిరమ్మ ఇల్లు అన్నారు. గత పది ఏళ్ల పాలనలో ఒక ఇల్లు కూడా పేదవాళ్లకు లభించలేదని, ప్రజా పాలనలో ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు అందుతాయి అన్నారు. రాష్ట్రంలో తొలి విడతగా నాలుగు లక్షల 50 వేలు ప్రారంభించామని, రెండు లక్షలు ఇల్లు నిర్మాణలో ఉన్నాయన్నారు. నాలుగు దశలలో ఐదు లక్ష రూపాయలు ఇంటి నిర్మాణానికి ఇస్తున్నామన్నారు.ప్రతి నియోజవర్గానికి 3500 ఇండ్లు మంజూరు చేయగా, ఒక అశ్వారావుపేట నియోజకవర్గంనికి ఎమ్మెల్యే ఆదినారాయణ పట్టు పట్టి 4500 ఇండ్లు మంజూరుచేయించుకున్నారన్నారు.ఖమ్మం జిల్లా చైతన్యానికి మారుపేరు అని 1969లో ఖమ్మం జిల్లా పాల్వంచలో తెలంగాణ ఉద్యమం ప్రారంభమైందన్నారు.ఇది ఎన్నికల కోసం ఏర్పాటు చేసిన సమావేశం కాదు,అనిపేదల గూడెంలో ఇందిరమ్మ ఇండ్ల గృహ ప్రవేశం సందర్భంగా ఏర్పాటు చేసుకున్న సభ అన్నారు.ఆనాడు పేదవాడి ఆత్మగౌరవాన్ని నిలబెట్టేందుకు ఇందిరాగాంధీ రోటీ, కప్డా ఔర్ మకాన్ నినాదం తీసుకున్నారు.వైఎస్ హయాంలో పేదోడి సొంతింటి కలను నిజం చేసేందుకు ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చారు అని పదేళ్లలో 25 లక్షల ఇండ్లు ఇచ్చిన ఘనత ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వానిది అని తెలిపారు.హనుమాన్ గుడి లేని గూడెం, గ్రామం ఉందేమో కానీ ఇందిరమ్మ ఇండ్లు లేని గ్రామాలు లేవు అన్నారు. ఎన్నికల సమయంలో ప్రతీ పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు కట్టుకునేందుకు రూ.5 లక్షలు ఇస్తామని హామీ ఇచ్చాం అని ఇందిరమ్మ రాజ్యంలో ఆ హామీని నెరవేరుస్తున్నాం,పేదోడి సొంతింటి కల నెరవేర్చాలని గృహ నిర్మాణ శాఖ బాధ్యత పొంగులేటికి ఇచ్చాం అని సరిగ్గా పని చేసే మంత్రి ఉండాలని ఆయనకు రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖలు అప్పగించాం నా అంచనా తప్పలేదు అని ఆయన శాఖలను సమర్థవంతంగా నిర్వహించారు అన్నారు.ధరణిని బొందపెట్టి భూభారతిని తెచ్చినా.. పేదోడి సొంతింటి కలను నిజం చేసినా సమర్థవంతంగా మంత్రి పొంగులేటి పని చేశారని అభినందించారు.పేదోడి సొంతింటి కలను నిజం చేయడంకంటే సంతోషం మాకు ఇంకేం ఉంటుంది. పేదరికం మాకు ఎక్స్ కర్షన్ కాదు.. అది మా జీవన విధానం పేదరికాన్ని పారద్రోలడమే మా ప్రభుత్వ లక్ష్యం కాంగ్రెస్ ప్రభుత్వం పేదల పక్షం అని,పేదోళ్ల గుండెల్లో ఇందిరమ్మ స్థానం సంపాదించారు అని రేషన్ కార్డులు ఇచ్చాం, రేషన్ షాపుల్లో సన్నబియ్యం పంపిణీ చేస్తున్నాం,లక్ష కోట్లు దోచుకున్నాయన కుటుంబ సభ్యులు ఒకరికొకరు కడుపులో కత్తులు పెట్టుకుని కౌగిలించుకుంటున్నారు.బావ, బామ్మర్ది, అన్న చెల్లి ఇంటిల్లిపాది ఎవరికి వారు కత్తులు బల్లాలు తీసుకుని వీపులోపొడుచుకుంటున్నారు.ఎంత సంపాదిస్తే ఏం లాభం.. దోపిడీకి సొమ్ము వాళ్ల కుటుంబంలో చిచ్చు పెట్టింది అని కేసీఆర్ పై విమర్శలకు గుప్పించారు.ఉరుము ఉరిమి మంగళం మీద పడ్డట్టు,వాళ్ల వాళ్ల కొట్టుకుని మన పేర్లు తీసుకున్నరు.మేమేదో వాళ్ల వెనక, వీళ్ల వెనక ఉన్నామని అంటున్నారు.2023లోనే ఆ కాల నాగును కట్టెతో కొట్టి చంపేశా..ఇప్పుడు ఆ చచ్చిన పామును చంపాల్సిన అవసరం నాకుందా అనీ హెద్దేవా చేశారు.బీఆరెస్ అనే కాలకూట విషం ఉన్న కాలనాగును ప్రజలు డిసెంబర్ 3, 2023న బండరాయితో మోది బొంద పెట్టారు.మీ పంపకాల్లో పంచాయతీ వస్తే కుటుంబ పెద్ద దగ్గరకు వెళ్లండి.తెగకపోతే కులపెద్ద దగ్గరికి పోండి,అక్కడ కూడా తెగకపోతే మంత్రగాడి దగ్గరకు పోండి,అంతే తప్ప మీ కుటుంబ పంచాయతీలో మమ్మల్ని లాగకండి.మాకు రేషన్ కార్డులు ఇచ్చే పని ఉంది.. ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చే పని ఉంది.సన్న బియ్యం ఇచ్చే పని ఉంది. 20 వేల కోట్లు పాఠశాలల నిర్మాణానికి ఖర్చు చేస్తున్నాం.100 నియోజకవర్గాల్లో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మిస్తున్నాం.ప్రతీ నియోజకవర్గంలో ఒక ఏటీసీ ఏర్పాటు చేసే బాధ్యత నాది,చదువుకోండి చదువుకు ఏం కావాలో నన్ను అడగండి,కీలక శాఖలన్నీ ఖమ్మం జిల్లాలోనే ఉన్నాయి .ఖమ్మం జిల్లా ప్రాధాన్యత ఎప్పుడూ తగ్గదు పదేళ్లు రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యం ఉంటుంది.. పేదోడి సొంతింటి కలను నిజం చేస్తుంది అని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఇంచార్జ్ మంత్రి వాక%శీ%టి శ్రీహరి,మహబూబాద్ ఎంపి బలరాం నాయక్,ఎంపి రామ సహాయం రఘు రామ్రెడ్డి, ఎమ్మెల్యేలు జార అదినారాయణ,మట్ట రాగమయి,తెల్లం వెంకట్రావు,పాయం వెంకటశ్వర్లు, మాలోత్ రాందాస్ నాయక్, కూనంనేని సాంబశివ రావు,కోరంకనకయ్య,రాష్ట్ర ఇరిగేషన్ అభివృద్ధి సంస్థ చైర్మన్ మువ్వా విజయ్ బాబు, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర రావు, రాష్ట్ర హౌసింగ్ ఎండి. విపీ గౌతం, అదనపు కలెక్టర్ లు, మృణాల్ శ్రేష్ట,తుంబూరి దయాకర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులుతులూరి బ్రాహ్మయ్య, పిసిసి సభ్యులు నాగ సీతారాములు, చీకటి కార్తీక్,ఊకటి గోపాల్ రావు, ఆళ్ల మురళి,నూకల రంగారావు, తదితరులు పాల్గొన్నారు.



## లబ్ధిదారులకు సీఎం సహాయనిధి చెక్కులను అందజేసిన వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య



హనుమకొండ జిల్లా ప్రతినిధి(లోకల్ గైడ్):హనుమకొండ కనకదుర్గ కాలనీలోని ఎంపీ క్యాంపు కార్యాలయంలో వరంగల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ కడియం కావ్య సీఎం సహాయనిధి చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా మొత్తం 6 మంది లబ్ధిదారులకు 3 లక్షల 40 వేల విలువైన చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీ డా.కడియం కావ్య మాట్లాడుతూ... ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం అని అన్నారు. ఆపదలో ఉన్న పేదలకు సీఎం సహాయ నిధి వరం లాంటిదని తెలిపారు. వేలాదిమంది పేద మధ్యతరగతి ప్రజలకు సీఎం సహాయనిధి ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న కుటుంబాలకు అండగా నిలుస్తోందని అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరు ఈ సీఎం ఫండ్‌ను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఈ సహాయం చేరేలా నేను కృషి చేస్తాని ఎంపీ స్పష్టం చేశారు.. సీఎం సహాయనిధి అందేలా కృషి చేసిన ఎంపీ డాక్టర్ కడియం కావ్య కి లబ్ధిదారులు వారి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

## విద్యా కమిషన్ సభ్యులు ప్రభుత్వ పాఠశాల ఆకస్మికతనికి



నార్కెట్పల్లి సెప్టెంబర్ 3( లోకల్ గైడ్) : తెలంగాణ విద్యా కమిషన్ సభ్యులు డాక్టర్ నీ ఆకస్మికంగా సందర్శించారు. ఆయన పదవ తరగతి విద్యార్థులతో ప్రత్యేకంగా మాట్లాడారు భవిష్యత్తు జీవితంలో విజయం సాధించడానికి విద్యార్థి జీవితాన్ని ఎలా పునాది చేసుకోవాలో తెలియజేస్తూ వారు విద్యార్థులకు స్ఫూర్తినిచ్చేలా ప్రసంగించారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నార్కెట్పల్లి టీచర్స్ బాగా పనిచేస్తున్నారని కొనియాడారు. దీనిని అందరూ అనుసరించాలని చెప్పారు. ఈ పాఠశాలలో విద్యార్థులు చాలా క్రమశిక్షణగా ఉన్నారని, ఇది తనకు ఆచార్యాన్ని కలిగించిందని చార్కొండ వెంకటేష్ గారు అన్నారు. ఆ తర్వాత నార్కెట్పల్లి మండల స్థాయిలో ప్రధాన ఉపాధ్యాయులకు ఇవ్వబడుతున్న



స్వచ్ఛ విద్యాలయ హరిత విద్యాలయ' ఓరియంటేషన్ హాల్ ను సందర్శించి ప్రధాన ఉపాధ్యాయులతో ముచ్చటించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం టీచర్స్ కోసం ఇప్పటికీ చాలా చేసిందని, బదిలీలు, పదోన్నతులు, నూతన టీచర్స్ రిక్రూట్మెంట్ ద్వారా టీచర్లను ప్రభుత్వం సంతృప్తి పరిచిందని, ఇక టీచర్స్ బాగా పనిచేసే ప్రభుత్వ బడులకు వచ్చే పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచేలా మరింత అంకితభావంతో పనిచేయాలని కోరారు. నార్కెట్పల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను భవిష్యత్తులో తెలంగాణ పబ్లిక్ స్కూల్ గా మార్చేలా ప్రభుత్వానికి ప్రతిపాదనలను సమర్పిస్తా నాని ఆయన తెలియజేశారు. వారి వెంట జిల్లా విద్యాధికారి బొల్లారం బిక్షపతి, మండల విద్యాధికారి కుకుట్ల నరసింహ, పాఠశాల ప్రభుత్వ ప్రధాన ఉపాధ్యాయులు డి రాములు ఉన్నారు

## మెస్ కమిటీ సభ్యులు తప్పనిసరిగా సంతకాలు చేయాలి - జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్.



గద్వాల, లోకల్ గైడ్ :పాఠశాలలో భోజనం ప్రారంభం కంటే ముందే మెస్ కమిటీ సభ్యులు తప్పనిసరిగా సంతకాలు చేయాలని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ అన్నారు. బుధవారం ఇటిక్యాల మండలం కేంద్రంలోని తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ బాలుర పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. కిచెన్, స్టోర్ రూమ్, డైనింగ్ హాల్ లలో వసతులను పరిశీలన జరిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తు కోసం నాణ్యమైన విద్య అందించడంలో ఎలాంటి రాజీ ఉండకూడదని కలెక్టర్ స్పష్టం చేశారు. వసతి, భోజనం, శుభ్రత, భద్రతపై అధికారులు నిరంతర పర్యవేక్షణ కొనసాగించాలని సూచించారు. పదవ తరగతిలో వంద శాతం ఉత్తీర్ణత సాధించడానికి కృషి చేయాలని అన్నారు. మెనూ పట్టికను పరిశీలించి, విద్యార్థులకు మెనూ ప్రకారం పౌష్టికాహారం అందించాలని సూచించారు. పాఠశాలలో భోజనం వడ్డించే ముందు మెస్ కమిటీ సభ్యులు సంతకలు తీసుకోవాలని, అలాగే సభ్యుల జాబితాను వంటగదిలో ప్రదర్శించాలని ఆదేశించారు. స్టోర్ రూంలో నిల్వ ఉన్న సరుకుల నాణ్యతను పరిశీలించి,ఆహార నిల్వ రిజిస్టర్లు సక్రమంగా నిర్వహించాలని సూచించారు. పాఠశాల పరిసరాలన్నీ పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు.విద్యార్థులతో మాట్లాడుతూ అల్పాహారం, భోజనం రుచికరంగా ఉంటోందా? అన్ని వసతులు అందుబాటులో ఉన్నాయా, మెనూ ప్రకారం ఆహారం అందిస్తున్నారా అని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ వీర భద్రప్ప, ప్రిన్సిపాల్ సురేష్, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రథమ స్థానం సాధించడం పట్ల హర్షం



గద్వాల, లోకల్ గైడ్: ఎల్ బి స్టేడియంలో తెలంగాణ రాష్ట్ర కబడి అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన తెలంగాణ యువ ప్రో కబడ్డీ పోటీలో జోగులాంబ జిల్లా లయన్స్ కబడ్డీ జట్టు యాదాద్రి వారియర్స్ జట్టుపై 33 - 20 పాయింట్ల తేడాతో జోగులాంబ లయన్స్ కబడ్డీ జట్టు ప్రథమ స్థానం సాధించిది. జోగులాంబ లైన్స్ జట్టు విజయం సాధించడం పట్ల జిల్లా కబడి అసోసియేషన్ ప్రెసిడెంట్ డీకే. స్నిగ్ధరెడ్డి, సెక్రెటరీ కబడ్డీ నరసింహ, అబ్రహం, ట్రెజరర్ చందు ఆర్గనైజ్ సెక్రెటరీ టీ. రవి, వెంకటేశ్వర రెడ్డి, బండ వెంకటరాములు, సురేష్ హర్షం వ్యక్తం చేశారు.

## గణనాథుని కరుణ కటాక్షాలు గ్రామ ప్రజలకు ఎల్లవేళలా ఉండాలి -

### లోకల్ గైడ్ తెలంగాణ దినపత్రిక ఎండి సిహెచ్ రామ్ రెడ్డి

### ఎల్కగూడెంలో జరిగిన గణపతి పూజలో కుటుంబ సభ్యులతో ప్రత్యేక పూజాలో పాల్గొన్న సి హెచ్ రాంరెడ్డి



గ్రామ ప్రజలకు అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టిన సిహెచ్ రామ్ రెడ్డి లిలోకల్ గైడ్ తెలంగాణ, (జిల్లేడు చౌదరిగూడెం).సర్వ శుభకార్యాలలో తొలి పూజలు అందుకునే మహా నాయకుడు గణనాథుడని, ఈ ప్రత్యేక పూజలో పాల్గొనే భాగ్యం మనందరి అదృష్టమని " లోకల్ గైడ్ తెలంగాణ దినపత్రిక ఎండి సిహెచ్ రామ్ రెడ్డి " అన్నారు.



బుదవారం తమ స్వగ్రామం ఎల్కగూడెంలో గణపతి మండపం వద్ద కుటుంబ సభ్యులతో కలిసి గణనాథునికి ప్రత్యేక పూజ, అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. గత ఐదు సంవత్సరాలుగా తమ స్వగ్రామంలో చేపడుతున్న అన్నదాన కార్యక్రమాన్ని ఈ ఏడాది కూడా ఘనంగా నిర్వహించారు. తమ స్వగ్రామ ప్రజల సంక్షేమ కోసం ఎల్క గూడెం గ్రామంలో ఏర్పాటుచేసిన వినాయకుడి పూజా కార్యక్రమంలో కుటుంబ సమేతంగా పాల్గొని గ్రామ ప్రజలకు అన్నదాన కార్యక్రమం చేపట్టడం అభినందనీయమని గ్రామ పెద్దలు, ప్రజలు కొనియాడారు. రామ్ రెడ్డి కుటుంబ సభ్యులను ఆ విగ్నేశ్వరునీ ఆశీర్వాదాలు ఎల్లవేళలా ప్రసాదించాలని గ్రామ ప్రజలు విగ్నేశ్వరుని వేడుకున్నారు.పూజారి రాంరెడ్డి కుటుంబ సభ్యులకు తీర్థ ప్రసాదాలను అందించి ఆశీర్వాదించారు. ఈ కార్యక్రమంలో లోకల్ గైడ్ ఎండి సిహెచ్ రాంరెడ్డి కుటుంబ సభ్యులు, హన్మంతురెడ్డి కుటుంబ సభ్యులు,గ్రామ పెద్దలు పాల్గోన్నారు.

## నిరీక్షించి...నీరసించి ఓ అన్నదాతకు ఫిట్స్...అనేకమంది అస్వస్థతకు లోనవుతున్న వైనం

యూరియా కష్టాలు రైతులను వెంటాడుతున్నాయి. గంటల తరబడి క్యూలైన్‌లో నిలబడుతున్న వారు అనారోగ్యం పాలవుతున్నారు. మహబూబాబాద్ జిల్లా బయ్యారంలోని వ్యవసాయ మార్కెట్ చెక్‌పోస్ట్ వద్ద ఇల్లెందు%-%మహబూబాబాద్ ప్రధాన రహదారిపై రైతులు యూరియా కోసం నాలుగు గంటలపాటు రాస్తారోకో నిర్వహించారు. మహబూబాబాద్ పట్టణంలోని పీఏసీఎస్ వద్ద మంగళవారం కూడా రైతులు బారులుతీరారు. కురవి సొసైటీ వద్ద కూపన్ల కోసం క్యూలో నిలబడి రైతులు నానా అవస్థలు పడ్డారు. కొత్తగూడ మండలం పొగుళ్లపల్లి పీఏసీఎస్ వద్దకు సోమవారం అర్ధరాత్రి సుమారు రెండు వేల మంది రైతులు యూరియా కోసం వచ్చారు. క్యూలో ఉన్న గాంధీనగర్‌కు చెందిన ఆవుల నారాయణ అనే రైతుకు ఫిట్స్ వచ్చింది. నర్సింహులపేటలో కూపన్లు ఇవ్వకపోవడంతో రైతులు పట్టాపాస్ బుక్కుల జిరాక్స్ కాపీలను తగులబెట్టి నిరసన వ్యక్తం చేశారు. వరంగల్ జిల్లా రాయపర్తి మండలంలో ఖమ్మం%-%వరంగల్ జాతీయ రహదారిపై ధర్నా చేయడంతో వాహనాలు నిలిచిపోయాయి. మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్లలో ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి తన కార్యాలయానికి ఎదురుగా ఉన్న ఆగ్రో సేవా కేంద్రం దుకాణం వద్దకు వెళ్లారు. యూరియా కోసం పడిగాపులు పడుతున్న రైతులు ఒక్కసారిగా క్యాంపు కార్యాలయాన్ని ముట్టడించారు. తమకు యూరియా అందించే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రైతులను సముదాయించి మాట్లాడిన ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి వెంటనే కలెక్టర్ విజయేందిరకు ఫోన్ చేసి పరిస్థితిని వివరించారు. సాయంత్రంలోగా యూరియాను అందజేస్తామని ఎమ్మెల్యే హామీ ఇవ్వడంతో రైతులు వెనుదిరిగారు. దేవరకద్రలో తెల్లవారుజామున 4 గంటలకు వచ్చినా టోకెన్లు ఇచ్చి వెనక్కి పంపుతున్నారని, యూరియా మా త్రం ఇవ్వడం లేదని ఆందోళన చేపట్టారు. ఉదయం 6 గంటలకే రాయచూర్ జాతీయరహదారిపై బైఠాయించి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. దీంతో రాయచూర్%-%మహబూబ్‌నగర్ వైపు వెళ్లే వందలాది వాహనాలు నిలిచిపోయాయి. వనపర్తి జిల్లావ్యాప్తంగా యూరియా ఆందోళనలు కొనసాగాయి. ఖిల్లాఘనపురంలో రైతులు రోడ్డెక్కి ధర్నా చేశారు. నాగర్‌కర్నూల్ జిల్లాలో యూరియా కోసం రైతులు ఆందోళనలు, ధర్నాలు చేపట్టారు. అచ్చంపేటలో బీఆర్‌ఎస్ ఆధ్వర్యంలో ధర్నా చేపట్టి రైతులకు సరిపడా యూరియా ఇవ్వాలని డిమాండ్ చేశారు. గద్వాల సింగిల్‌విండో కార్యాలయానికి దాదాపు 400 మంది రైతులు మంగళవారం ఉదయం 8 గంటల వరకే చేరుకున్నారు. యూరియా లేదని అధికారులు చెప్పడంతో అంబేద్కర్ చౌక్‌లో రోడ్డుపై బైఠాయించారు. నారాయణపేట జిల్లా కేంద్రంలోని పీఏసీఎస్ కేంద్రం వద్ద యూరియా లేకపోవడంతో రైతులు రాస్తారోకో చేశారు. కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం నుస్తులాపూర్ సొసైటీ వద్ద లారీ లోడ్ వచ్చిందని సమాచారం అందుకున్న రైతులు అక్కడకు వెళ్లారు. సోమవారం టోకెన్లు ఇచ్చామని చెప్పడంతో రైతులు రాజీవ్ రహదారిపై ధర్నాకు దిగారు.

## యూరియా కోసం గంటల తరబడి క్యూలైన్‌లో రైతులు



### రైతు సమస్యలపై అదే నిర్లక్ష్యం

### ఏఐసీసీ సీనియర్ నేత మాణిక్కం ఠాగూర్

సాక్షి, న్యూఢిల్లీ: దేశంలో రైతు సమస్యలపై నిర్లక్ష్యం కొనసాగుతూనే ఉందని, ప్రధాని మోదీ హామీలు జుమ్లాలుగానే మిగిలిపోతున్నాయని ఏఐసీసీ ఏపీ ఇన్‌చార్జి మాణిక్కం ఠాగూర్ విమర్శించారు. ఆంధ్ర, తెలంగాణ రైతులకు జుమ్లాలు అవసరం లేదని.. వారికి కావలసింది సమయానికి ఎరువులేనన్నారు. ఏపీ, తెలంగాణకు కలిపి ఏటా సుమారు 24-25 ఎల్ఎంటీ యూరియా అవసరం ఉంటుందని ఠాగూర్ గుర్తు చేశారు. అయినప్పటికీ ప్రతి విత్తన సీజన్‌లో.. ఈ రెండు రాష్ట్రాల్లోనూ ఎరువు కొరత తలెత్తుతోందని చెప్పారు. రైతులు గంటల తరబడి బారులు తీరాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రధాని మోదీ ఎస్‌సీఓ వంటి అంతర్జాతీయ వేదికల్లో ఫొటోలకే పరిమితమవుతున్నారని విమర్శించారు. రైతుల కోసం దీర్ఘకాలిక ఎరువుల సరఫరా ఒప్పందాలు కుదుర్చేందుకు ఈ వేదికలను ఉపయోగించే ఆలోచన ఆయనకు ఉందా? అని ఠాగూర్ ప్రశ్నించారు.

### ఇబ్బంది లేకుండా యూరియా సరఫరా చేస్తాం మరో వారం రోజుల్లో 27,470 మెట్రిక్ టన్నుల యూరియా: మంత్రి తుమ్మల

హైదరాబాద్: రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని ఎరువుల సరఫరా విషయంలో రాష్ట్ర ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకుంటోందని వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు స్పష్టం చేశారు. రైతులకు అవసరమైన యూరియాను అందుబాటులో ఉంచడానికి కేంద్రంతో ఎప్పటికప్పుడు సంప్రదింపులు జరుపుతున్నామని చెప్పారు. సోమవారం, 9,000 మెట్రిక్ టన్నులు, మంగళవారం మరో 5,000 మెట్రిక్ టన్నుల యూరియా రాష్ట్రానికి చేరిందన్నారు. ఈ యూరియా రైల్వే రేక్ పాయింట్లయిన సనత్‌నగర్, వరంగల్, జడ్చర్ల, నాగిరెడ్డిపల్లి, మిర్యాలగూడ, కరీంనగర్, నిజామాబాద్ ప్రాంతాలకు చేరుకుంటుందని తెలిపారు. వచ్చే వారంరోజుల్లో కరాయికల్, గంగవరం, ధామ్ర పోర్టుల ద్వారా మరో 27,470 మెట్రిక్ టన్నుల యూరియా రాష్ట్రానికి చేరనుందని మంత్రి తుమ్మల తెలిపారు. ఈ ఎరువులను రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా డిమాండ్‌కు అనుగుణంగా పంపిణీ చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లు మంత్రి పేర్కొన్నారు. అదేవిధంగా ఇటీవల వర్షాల కారణంగా జరిగిన పంట నష్టానికి పరిహారం చెల్లించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని మంత్రి తెలిపారు. వరదలతో నష్టపోయిన రైతులకు అన్యాయం జరగకుండా, సకాలంలో సహాయం అందించడమే ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. అందుకోసం పంట నష్టం సర్వేను వేగవంతంగా పూర్తి చేయాలని, 5 రోజుల్లోపు పంటనష్టంపై పూర్తి నివేదికను పూర్తి చేయాల్సిందిగా సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లు మంత్రి వెల్లడించారు.

## వృద్ధాప్యాన్ని డీ కొట్టొచ్చు!?

### 2,000 ఐయూ మోతాదులో విటమిన్ -డి3 రోజూ తీసుకుంటే యవ్వనంతో ఉండొచ్చు హార్వర్డ్ విశ్వవిద్యాలయం పరిశోధనలో వెల్లడి



టీవీలో సంతూర్ సబ్బు ప్రకటన గుర్తుందా.. ఓ పాప మమ్మీ అంటూ పరుగెత్తుకుంటూ తల్లి దగ్గరకు రావడం.. బిడ్డకు తల్లి అయినా వయసు కనిపించడం లేదన్నట్టు ఆ నటుడు ఆశ్చర్యపోవడం! వయసును ఓడించడం ప్రకటనల్లోనే కాదు, నిజ జీవితంలోనూ సాధ్యమేనట! విటమిన్ డి సప్లిమెంట్లను నిత్యం తీసుకోవడం ద్వారా వృద్ధాప్యం దరిచేరదని తాజా పరిశోధనలో తేలింది. ప్రతిరోజూ 2,000 ఐయూ (ఇంటర్నేషనల్ యూనిట్స్) మోతాదులో విటమిన్-డీ3 తీసుకుంటే 'టెలొమియర్స్' ఆరోగ్యంగా ఉంటాయని తాజా పరిశోధన వెల్లడించింది. అమెరికాలోని హార్వర్డ్ యూనివర్సిటీ, మరికొన్ని సంస్థలు సంయుక్తంగా చేపట్టిన అధ్యయనం అమెరికన్ జర్నల్ ఆఫ్ క్లినికల్ న్యూట్రిషన్‌లో ప్రచురితమైంది. పరిశోధకులు మొత్తం 1,054 మందిపై 5 ఏళ్లపాటు అధ్యయనం చేశారు. వీరిలో 55 ఏళ్లకుపైబడిన మహిళలు, 50-55 ఏళ్ల పురుషులు ఉన్నారు. పరిశోధన ప్రారంభంలో, అలాగే రెండు, నాలుగు సంవత్సరాల తర్వాత వారి టెలొమియర్స్‌ను కొలిచారు. సగం మందికి రోజుకు 2,000 ఐయూ విటమిన్-డీ3ఇచ్చారు. మిగిలిన సగం మందికి ఎలాంటి విటమిన్ ఇవ్వలేదు. విటమిన్-డి గ్రూపులోని వ్యక్తుల్లో టెలొమియర్స్ సురక్షితంగా ఉన్నట్టు ఫలితాలు వచ్చాయి.

### విటమిన్ -డీ ఎందుకంటే..

ఎముకల ఆరోగ్యానికి విటమిన్-డీ చాలా అవసరమని అందరికీ తెలిసిందే. ఇది మన శరీరం కాల్షియంను గ్రహించడంలో సహాయపడుతుంది. వయసుతో సంబంధం లేకుండా ఎముకలు దృఢంగా తయారు కావడానికి, ఆరోగ్యంగా ఉండేందుకు ఈ విటమిన్ తగినంత స్థాయిలో అవసరం. రోగనిరోధక వ్యవస్థను సైతం ఇది బలంగా చేస్తుంది. విటమిన్-డి సప్లిమెంట్లు శ్వాసకోశ ఇన్ఫెక్షన్లను తగ్గించగలవని అధ్యయనంలో తేలింది. రుమటాయిడ్ ఆర్థ్రైటిస్, కణజాలాలు గట్టిపడడం వంటి ఆటో ఇమ్యూన్ వ్యాధులను నివారించడంలో ఇది సహాయపడుతుందని ప్రారంభ పరిశోధనలు సూచిస్తున్నాయి. శరీరంలోని వాపు ఉంటే టెలొమియర్స్‌ను దెబ్బతీస్తుంది. ఆ వాపును విటమిన్-డి తగ్గిస్తుంది.

### ఇంతకీ మోతాదు ఎంత?

విటమిన్ -డి ఎంత మోతాదులో తీసుకోవాలన్న అంశంపై ఏకాభిప్రాయం లేదు. హార్వర్డ్ పరిశోధకులు రోజుకు 2,000 ఐయూ మోతాదు ఉపయోగించారు. 70 ఏళ్లలోపు వారికి 600 ఐయూ, ఆపైబడి వయసున్న వృద్ధులకు సిఫార్సు చేసిన 800 ఐయూ కంటే ఇది చాలా ఎక్కువ మోతాదు. అయితే ఇతర పరిశోధనలు కేవలం 400 ఐయూ మోతాదులో రోజూ తీసుకుంటే జలుబును నివారించడంలో సహాయపడతాయని సూచిస్తున్నాయి. ఇప్పటికే శరీరంలో ఉన్న విటమిన్-డి స్థాయిలు, మొత్తం పోషకాహారం, ఇతర పోషకాలతో ఈ విటమిన్ ఎలా కలిసిపోతుందో వంటి అంశాలపై 'సరైన మోతాదు' ఆధారపడి ఉంటుందని నిపుణులు చెబుతున్నారు.

### తొందరపాటు చర్య!

తాజా పరిశోధనలు ఉత్తేజకరంగా ఉన్నప్పటికీ.. వృద్ధాప్యాన్ని నెమ్మదింపజేయాలనే ఆశతో అధిక మోతాదులో విటమిన్-డి తీసుకోవడం తొందరపాటు చర్యగా కొందరు నిపుణులు హెచ్చరిస్తున్నారు. సమతుల ఆహారం, క్రమం తప్పకుండా వ్యాయామం, కంటి నిండా నిద్ర, ధూమపానం చేయకపోవడం, ఒత్తిడిని జయించడం వంటివి ఆరోగ్యకరమైన వృద్ధాప్యానికి దోహదపడతాయన్నది వారి మాట. ఇవన్నీ సహజంగా టెలొమియర్స్ ఆరోగ్యానికీ తోడ్పడతాయి. అయితే విటమిన్-డి లోపం ఉన్నా, ఎముకల ఆరోగ్యం సరిగా లేకున్నా సప్లిమెంట్లు తీసుకోవచ్చని పరిశోధనలు చెబుతున్నాయి. మొక్కల నుంచి వచ్చే ఆహారాల్లో లభించే యాంటీ ఆక్సిడెంట్లు, యాంటీ ఇన్ ఫ్లమేటరీ (వాపు తగ్గించే) సమ్మేళనాలు టెలొమియర్స్‌ను ఆరోగ్యంగా ఉంచుతాయని గతంలో చేపట్టిన పలు అధ్యయనాల్లో తేలింది. అయితే ఆరోగ్యకరమైన బాడీ మాస్ ఇండెక్స్ (బీఎంఐ), సామాజిక సత్సంబంధాలు కూడా టెలొమియర్స్‌ను రక్షించడంలో సహాయపడతాయి. సూర్యరశ్మితోనే..: ఎముకల ఆరోగ్యం, రోగనిరోధక శక్తి, కండరాల పనితీరు, మానసిక ఆరోగ్యానికి అవసరమైన కీలకమైన పోషకం విటమిన్ డి. ఇది సూర్యరశ్మి నుంచే 80 శాతం వరకు లభిస్తుంది.

## అఫ్గాన్‌కు ఆపత్సమయం



అంతరిక్షాన్ని దాటి గ్రహాలను పలకరించి, సూర్యుడిపై సైతం నిశితంగా చూపు సారించేందుకు తహతహలాడుతున్న మనిషి తన కాళ్లకిందనున్న నేలలో జరిగే కల్లోలం ఏమిటో, అది ఎప్పుడు ఎందుకు కంపించి పెను విపత్తుల్ని తెచ్చిపెడుతున్నదో తెలియని నిస్సహాయ స్థితిలో ఉంటున్నాడు. అంతా అయినాక భూకంప కేంద్రం ఎక్కడో, దాని తీవ్రత ఏపాటో చెప్పగలుగుతున్నా ముందుగా పసిగట్టడం అసాధ్యంగానే ఉంది. సోమవారం అఫ్గానిస్తాన్‌లో సంభవించిన భూకంపంలో ఇంతవరకూ 1,400 మందికి పైగా మరణించగా వేలాది మంది గాయపడ్డారు. ఆకలి, అనారోగ్యం, పేదరికం వంటి అనేకానేక క్లేశాలతో కొట్టుమిట్టాడుతున్న అఫ్గాన్ ప్రజలకు అక్కడి తాలిబన్ పాలకులు అదనపు సమస్య. వారి విధానాలను సాకుగా చూపి పలు దేశాలు ఇప్పటికీ తాలిబన్ ప్రభుత్వాన్ని గుర్తించలేదు. భారత్ గుర్తించకపోయినా వివిధ రూపాల్లో దౌత్యం నెరపుతున్నది. ఇప్పుడు తక్షణ సాయం అందించింది. 2021 ఆగస్టులో తాలిబన్‌లు కూలదోసిన అష్రాఫ్ ఘనీ సర్కారే చాలా దేశాల దృష్టిలో 'నిజమైన' ప్రభుత్వం. చాలా దేశాల్లో ఘనీ ప్రభుత్వ రాయబార కార్యాలయాలే ఉన్నాయి. అఫ్గాన్‌కు ఆ దేశాలు అందించాల్సిన సాయమంతా ఐక్యరాజ్యసమితి సంస్థలకే వెళ్తుంది. వాటిని స్వచ్ఛంద సంస్థలు స్వీకరిస్తాయి. అఫ్గాన్‌ను 2001-21 మధ్య తన ఉక్కు పిడికిట్లో బంధించి, ఆ దేశాన్ని అనేక విధాల ధ్వంసం చేసి నిష్క్రమించిన అమెరికా... యూఎస్ఎయిడ్ కింద ఏటా అఫ్గాన్‌కిచ్చే 380 కోట్ల డాలర్ల మానవీయ సాయానికి ఈ ఏడాది జనవరి నుంచి కోత విధించింది. పర్యవసానంగా ఆ సాయం 76 కోట్ల డాలర్లకు పడిపోయింది. అందుకే ఇప్పుడు తక్షణమే అందాల్సిన వైద్యసాయం మొదలుకొని పునరావాసం వరకూ అన్నిటికన్నీ పడకేశాయి. ప్రపంచంలో అత్యంత ప్రమాదకర రీతిలో క్రియాశీలంగా ఉన్న భూకంప ప్రాంతాల్లో అఫ్గాన్ ఉన్న హిందూకుష్ పర్వత శ్రేణి ప్రాంతం ఒకటి. ఇక్కడ భారత పలక, యూరేసియా పలకలు పరస్పరం ఢీకొంటున్నాయి. పర్యవసానంగా ఏర్పడే రాపిడి వల్ల శక్తి విడుదలై అది తరంగాల రూపంలో భూ ఉపరితలానికి చేరటంతో ప్రకంపనలు జనం అనుభవంలోకొస్తాయి. భూకంప కేంద్రం భూ ఉపరితలానికి దగ్గర లో ఉంటే ఆ ప్రకంపనల తీవ్రత అధికంగా ఉండి పెను ప్రమాదాన్ని తెచ్చిపెడతాయి. తాజాగా సంభవించిన భూకంప కేంద్రం ఉపరితలానికి కేవలం 8 కిలోమీటర్ల లోతులో ఉందంటున్నారు. అందువల్లే తీవ్రత రిక్టర్ స్కేల్‌పై 6గా నమోదైనా, ప్రాణనష్టం, ఆస్తినష్టం ఎక్కువున్నాయి. లోలోతు పొరల్లో సంభవించే భూకంపాల వల్ల విడుదలయ్యే తరంగాలు ఉపరితలానికి చేరేలోపే తమ శక్తిని చాలాభాగం కోల్పోతాయి. కనుకనే నష్టం తక్కువుంటుంది. ఉత్తర అఫ్గాన్‌లోని పామీర్-హిందుకుష్ ప్రాంతంలో భూకంపాల తీవ్రత ఎక్కువ. కానీ అవి దాదాపు 200 కిలోమీటర్ల లోతులో సంభవిస్తుంటాయి. ఇందుకు భిన్నంగా పశ్చిమ పాకిస్తాన్, ఆగ్నేయ అఫ్గాన్ ప్రాంతంలోని సులేమాన్ పర్వత శ్రేణి వద్ద భూ ఉపరితలానికి సమీపంగా భూకంప కేంద్రాలుంటాయి. భూకంపాలు వాటంతటవే ప్రమాదకరమైనవి కాదు. అవి సంభవించినప్పుడు ఆ ప్రాంతంలో ఉండే కట్టడాలు, ఆ విపత్తు విషయంలో అక్కడి పౌరుల్లో ఉండే అవగాహన నష్టం తీవ్రతను తగ్గిస్తాయి. భూకంపాల విషయంలో ఎంతో అనుభవాన్ని గడించి, ప్రాథమిక విద్యాస్థాయి నుంచీ విద్యార్థుల్లో అవగాహన కల్పిస్తున్న జపాన్ ఇందుకు ఉదాహరణ. అక్కడ భూకంపాన్ని తట్టుకునే విధంగా భవంతులు నిర్మించటం తప్పని సరి. అందువల్లే భూకంప తీవ్రత ఎక్కువున్న సందర్భాల్లో సైతం జపాన్‌లో ప్రాణనష్టం కనిష్ఠంగా ఉంటున్నది. మెరుగైన, శాస్త్రీయమైన ఆవాసాల నిర్మాణానికయ్యే అధిక వ్యయాన్ని భరించే స్తోమత దారిద్ర్యంలో కొట్టుమిట్టాడే అఫ్గాన్ ప్రజలకు లేదు. అందుకే స్థానికంగా లభించే మట్టి, రాళ్లు, ఇటుకలతో ఇళ్లు నిర్మించుకుంటారు. పైగా అవి పర్వత సానువుల్లో ఉంటాయి. విపత్తుల సమయాల్లో ఒక్కసారిగా కుప్పకూలి పౌరులకు బయట పడే వ్యవధినీయవు. ఈ ఆపత్సమయంలో అఫ్గాన్‌ను ఆదుకోవటం ప్రపంచ దేశాల బాధ్యత. సాధారణ సమయాల్లో ఏం చేసినా చెల్లుతుందిగానీ, విపత్తులు విరుచుకు పడినప్పుడు అందరూ ఏకం కావాలి. మానవీయతను చాటుకోవాలి.

## జిఎస్‌టి సంస్కరణలకి టిడిపి పూర్తి మద్దతు



న్యూఢిల్లీ : బుధవారం దేశ రాజధాని ఢిల్లీలో కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ అధ్యక్షతన జిఎస్‌టి కౌన్సిల్ 56వ సమావేశం ప్రారంభమైంది. ఈ సమావేశానికి అన్ని రాష్ట్రాల ఆర్థిక మంత్రులు హాజరయ్యారు. ఈ కౌన్సిల్‌లో జిఎస్‌టి సంస్కరణలపై చర్చించనున్నారు. ప్రధానంగా మానవ వినియోగ వస్తువులపై పడే పన్నుల రేట్లపైనా, వస్త్రాలు వంటి పలు రంగాలు, ఎంఎస్‌ఎంఇలపై పడుతున్న ఆర్థిక భారాన్ని తగ్గించే విషయాలపై ఈ సమావేశంలో చర్చించనున్నట్లు తెలుస్తోంది. ముఖ్యంగా రాబోయే రెండు రోజుల్లో పన్నుల శ్లాబులను తగ్గించడంపై జిఎస్‌టి కౌన్సిల్‌లో చర్చించనున్నారు. ప్రధానంగా 12 శాతం, 28 శాతం శ్లాబులను 5 శాతం, 18 శాతం తగ్గించడంపై చర్చ జరగనుంది. పొగాకు, అల్ట్రా లగ్జరీ వస్తువులతో సహా కొన్ని ఎంపిక చేసిన వస్తువులపై 40 శాతం ప్రత్యేక పన్ను విధించేలా కేంద్రం ప్రతిపాదించనుంది. 12 శాతం శ్లాబు కింద ఉన్న బట్టర్, ఫ్రూట్ జ్యూస్‌లు, డ్రైఫ్రూట్స్ వంటివి 99 శాతం వస్తువులు 5 శాతం కిందకు తెచ్చేలా కేంద్రం ప్రతిపాదించనుంది. 28 శాతం శ్లాబు కింద ఉన్న ఏసీలు, ఫ్రిడ్జ్‌లు, వాషింగ్ మిషన్‌లు, గూడ్స్ వస్తువులైన సిమెంట్ ఇతర 90 శాతం వస్తువులు 18 శాతం శ్లాబుకి మార్చేలా నిర్మలా సీతారామన్ ఈ కౌన్సిల్‌లో ప్రతిపాదించనుంది. కేంద్ర ప్రతిపాదనలకు ఎన్‌డిఎ భాగస్వామ్య పార్టీ అయిన టిడిపి పూర్తి మద్దతు ఇస్తున్నట్లు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ మీడియాకు వెల్లడించారు. మరోవైపు ప్రతిపక్షాలిత రాష్ట్రాలకు అందాల్సిన నిధులపైన, ఆదాయాలపైన, జిఎస్‌టి రేటు సంస్కరణలపైన వారు లేవనెత్తాల్సిన అంశాలపై హిమాచల్‌ప్రదేశ్, జార?ండ్, కర్ణాటక, కేరళ, పంజాబ్, తమిళనాడు, తెలంగాణ, పశ్చిమబెంగాల్ రాష్ట్రాల ఆర్థికమంత్రులు కౌన్సిల్ సమావేశానికి ముందు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా జిఎస్‌టి రేటు సంస్కరణ ప్రతిపాదన అమలు చేస్తే.. తమ రాష్ట్రం రెండు వేల కోట్ల రూపాయల ఆదాయాన్ని నష్టపోవాల్సి వస్తుందని జార?ండ్ ఆర్థికమంత్రి రాధాకృష్ణ కిషోర్ మీడియాకు వెల్లడించారు.

## ఐరాస శాంతి పరరక్షకులపై ఇజ్రాయిల్ గ్రెనేడ్ల దాడి



బీరుట్ : లెబనాన్‌లోని ఐరాస సభ్యులపై ఇజ్రాయిల్ గ్రెనేడ్ల దాడి చేసినట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. "గత నవంబర్‌లో యుద్ధ ఒప్పందం ముగిసిన తర్వాత యుఎన్‌ఐఎఫ్‌ఐఎల్ సిబ్బంది మరియు ఆస్తులపై జరిగిన అత్యంత తీవ్రమైన దాడుల్లో ఇది ఒకటి" అని యుఎన్ తాత్కాలిక దళం (యుఎన్‌ఐఎఫ్‌ఐఎల్ ) బుధవారం ఒక ప్రకటనలో తెలిపింది. మంగళవారం ఉదయం తమ శిబిరానికి వెళ్లేందుకు రహదారిపై అడ్డంకులను తొలగించేందుకు యత్నిస్తున్న యుఎన్‌శాంతి పరిరక్షకులపై ఇజ్రాయిల్ డ్రోన్లు నాలుగు గ్రెనేడ్లను జారవిడిచాయని లెబనాన్‌లోని యుఎన్‌ఐఎఫ్‌ఐఎల్ తెలిపింది. ఒక గ్రెనేడ్ యుఎన్ సిబ్బంది, వాహనాలకు 20మీటర్ల దూరంలో పడగా, మరో మూడు 100 మీటర్ల దూరంలో పడినట్లు పేర్కొంది. మార్వాహిన్ గ్రామానికి ఆగేయంగా ఉన్న ఈ ప్రాంతంలో రహదారి క్లియరెన్స్ గురించి యుఎన్‌ఎఫ్‌ఐఎల్ ముందుగానే ఇజ్రాయిల్ సైన్యానికి సమాచారం అందించారని వెల్లడించింది. గతవారం ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి లెబనాన్‌లో శాంతి పరిరక్షక కమిషన్‌ను 2026 చివరివరకు ఏకగ్రీవంగా పొడిగించింది. ఆ తర్వాత ఏడాది పొడవునా క్రమబద్ధంగా మరియు సురక్షితంగా సభ్యుల కుదింపు మరియు ఉపసంహరణ ప్రారంభమవుతుందని తెలిపింది.ఏ

## ' పార్టీకీ, ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేస్తున్నా' : కవిత



తెలంగాణ : బిఆర్‌ఎస్ పార్టీకీ, ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేస్తున్నట్లు కవిత ప్రకటించారు. భారత రాష్ట్ర సమితి ప్రాథమిక సభ్యత్వానికి కూడా రాజీనామా చేస్తున్నట్లు వెల్లడించారు. తనపై కుట్రలు జరుగుతున్నాయని ఆరోపించారు. భారత రాష్ట్ర సమితి నుంచి తనను సస్పెండ్ చేయడంపై కవిత స్పందించారు. బుధవారం మీడియాతో ఆమె సమావేశమయ్యారు. కవిత మాట్లాడుతూ " బీసీల కోసం నేను పోరాటం చేస్తుంటే పార్టీకి వ్యతిరేకంగా మాట్లాడుతోందని ఆరోపించారు. పార్టీలో ఉన్న కొందరు నాపై పనికట్టుకొని దుష్ప్రచారం చేశారు. బంగారు తెలంగాణ కావాలనేదే నా లక్ష్యం. హరీష్ రావు, సంతోష్‌రావు ఇంట్లో బంగారం ఉంటే బంగారు తెలంగాణ అవుతుందా ? ప్రతి ఒక్కరూ బాగుంటే అది సాధ్యం అవుతుంది. నేనూ అదే విధంగా చెప్పాను. దానికి ఇష్టమొచ్చినట్లు నాపై ఆరోపణలు చేశారు. నేను రామన్నను గడ్డం పట్టుకొని, బుజ్జగించి అడుగుతున్నా. ఒక చెల్లిని, మహిళా ఎమ్మెల్సీని.. నాపై కుట్రలు జరుగుతున్నాయని గతంలో తెలంగాణ భవన్‌లో ప్రెస్‌మీట్ పెట్టి చెప్పా. మీరు వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఉన్నారు. ఏమైంది, ఏం జరిగిందో నాకు ఫోన్ చేయరా అన్నా ? నేను కూర్చొని ప్రెస్‌మీట్ పెడితేనే న్యాయం జరగలేదంటే.. మామూలు మహిళా కార్యకర్తకు పార్టీలో అన్యాయం జరిగితే స్పందిస్తారా. నాకైతే అనుమానమే " అని కవిత అన్నారు. " ప్రజా సమస్యలపై పోరాడటం పార్టీ వ్యతిరేకమా ? నా తండ్రి చిటికెన వేలు పట్టుకొని రాజకీయాల్లో ఓనమాలు నేర్చుకున్నా. హరీష్, సంతోష్ రావు ఇంట్లో ఉన్న బంగారంతో సామాజిక తెలంగాణ అయితదా ? హరీష్, రేవంత్ ఒకే ఫ్లైట్‌లో పర్యటించినప్పటి నుంచే ఎస్సీ, ఎస్టీ, బీసీ హాస్టళ్లకు హరీష్ రావు డెయిరీ నుంచి పాల పంపిణీ జరిగింది. హరీష్ రావు అక్రమాలపైన రేవంత్ రెడ్డి ఎందుకు పట్టించుకోలేదు ? నాన్నపై సిబిఐ కేసు వచ్చిందంటే దానికి కేవలం హరీష్ రావే కారణం. తెలంగాణ ఉద్యమం డే 1 నుంచి హరీష్ రావు లేరు. డబ్బు సంపాదించాలని వ్యక్తిగత ప్రయోజనాల కోసం నన్ను పార్టీ నుంచి బయటకు పంపారు. నాపై కుట్రలు మొదలయ్యాయి.. ఆ ఇద్దరు నన్ను పార్టీ నుంచి బయటకు పంపే కుట్ర చేశారు. ఎమ్మెల్యే పదవికి, డిప్యూటీ స్పీకర్ పదవికి కెసిఆర్ రాజీనామా చేస్తుంటే హరీష్ రావు వద్దని అన్నారు. మా కుటుంబం బాగుండొద్దు.. మా కుటుంబం విచ్ఛిన్నమైతేనే వాళ్లకు అధికారం వస్తుంది. ఇందులో భాగంగా మొదటి అడుగులో నన్ను బయటకు పంపించారు. అదిక్కడితో ఆగదు. నాన్నా(కేసీఆర్).. మీ చుట్టూ ఏం జరుగుతుందో ఓసారి చూసుకోండి. రేపటినాడు ఇదే ప్రమాదం రామన్న(కేటీఆర్)కు పొంచి ఉంది. మీకు కూడా పొంచి ఉంది. బిఆర్‌ఎస్ ను హస్తగతం చేసుకునే కుట్రలో నన్ను పంపించారు" అని కవిత ఆరోపించారు.

## ఛత్తీస్‌గఢ్‌లో 20 మంది మావోయిస్టులు లొంగుబాటు



ఛత్తీస్‌గఢ్ : బుధవారం ఛత్తీస్‌గఢ్‌లో సుక్మా జిల్లాలో 20 మంది మావోయిస్టులు పోలీసుల ఎదుట లొంగిపోయారు. వారిలో తొమ్మిది మంది మహిళలు ఉన్నారు. వీరు పీపుల్స్ లిబరేషన్ గెరిల్లా ఆర్మీ (పిఎల్‌జిఎ) బెటాలియన్ నెం.1కి చెందినవారిగా పోలీసులు తెలిపారు. వీరిలో షర్మిల అలియాస్ ఉయికా భీమే, తాటి కోసి అలియాస్ పర్మిలాలపై 8 లక్షల రివార్డు ఉన్నది. ముచాకి హిడ్మాపై 5 లక్షలు, మరో నలుగురిపై 4 లక్షలు, ఇక మరో నక్సలైట్‌పై ఒక లక్ష రివార్డు ఉన్నట్లు పోలీసు సూపరింటెండెంట్ కిరణ్ చవాన్ తెలిపారు. వీరంతా గతంలో అనేక విధ్వంసక ఘటనల్లో పాల్గొన్నట్లు ఆయన పేర్కొన్నారు. లొంగిపోయిన మావోయిస్టులందరికీ ఒక్కొక్కరికి ప్రభుత్వ సాయం కింద రూ.50 వేలు అందించారు. అంతేకాదు వారికి పునరావాసం కల్పిస్తామని ఎస్పీ చెప్పారు.

# కృత్రిమ మేధతో ఉపాధికి ఊతం




ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ ప్రస్తుతం విరివిగా వినిపిస్తున్న సాంకేతికత. రోజురోజుకు కొత్తపుంతలు తొక్కతున్నది ఈ రంగం. వ్యాపార, వాణిజ్య, సేవా రంగాల్లో ఈ కృత్రిమ మేధ చాలా ఉపయోగపడుతున్నది. కృత్రిమ మేధ అంటే యంత్రాలు, ముఖ్యంగా కంప్యూటర్ వ్యవస్థల ద్వారా మానవ మేధస్సులో జరిగే ప్రక్రియలను అనుకరించడం. డేటా సేకరణ, డేటా ఎంట్రీ, కస్టమర్ ఫోకస్డ్ బిజినెస్, ఇ- మెయిల్ ప్రతిస్పందనలు, సాఫ్ట్‌వేర్ టెస్టింగ్, ఇన్వాయిస్ జనరేషన్ వంటి యాంత్రికంగా పునరావృతం చేసే రొటీన్ పనులను ఆటోమేషన్ చేసి పనిలో విసుగుదలను తగ్గించి మనిషి మరింత సృజనాత్మకంగా చేసుకోవాల్సిన పనులకు సమయం కల్పిస్తుంది. అనేక మంది మార్కెట్ పరిశోధకులు ఎఐ సమాజంలో అనేక సానుకూల మార్పులను తీసుకువచ్చే సామర్థ్యాన్ని కలిగి ఉందని, వాటిలో మెరుగైన ఉత్పాదకత, మెరుగైన ఆరోగ్య సంరక్షణ, విద్యకు ప్రాప్యత పెరగడం వంటివి ఉన్నాయని అంటున్నారు. కానీ మనం ఇప్పుడే దానికి అనుగుణంగా మారాలి. రోబోలు, సెల్ఫ్ డ్రైవింగ్ కార్లు, స్మార్ట్ అసిస్టెంట్లు, హెల్త్ కేర్ మేనేజ్‌మెంట్, ఆటోమేటెడ్ ఫైనాన్షియల్ ఇన్వెస్ట్‌మెంట్, వర్చువల్ ట్రావెల్ బుకింగ్ ఏజెంట్, సోషల్ మీడియా మానిటరింగ్, మార్కెటింగ్ చాట్ బోట్స్ వంటి రూపాలలో కృత్రిమ మేధ ఇప్పటికే మన నిత్యజీవితంలోకి ప్రవేశించింది. అది సాంకేతిక అభివృద్ధిలో గుణాత్మకమైన, పరిమాణాత్మకమైన పెద్ద మార్పును సూచిస్తున్నది. మరికొందరు, ఎక్కువగా మానవీయంగా పునరావృతమయ్యే మానవ పని రకాల ఉద్యోగాలలో పనిచేసే వారు, ఎఐ, రోబోటిక్స్ ఒక విధ్వంసకశక్తి అని, ఉద్యోగాల భవిష్యత్తు విషయానికి వస్తే అది ఉద్యోగాలను తగ్గించడానికి మాత్రమే ఉపయోగపడుతుందని చెబుతారు. కానీ రోబోలు, ఎఐ టెక్నాలజీలు చాలా కొత్త వృత్తులను సృష్టించగలవు, సంక్లిష్ట సమస్యలను పరిష్కరించడంలో సహాయపడతాయి. మన దైనందిన జీవితాలను సులభతరం చేస్తాయి, మరింత సౌకర్యవంతంగా చేస్తాయి. కానీ ఎఐ ప్రతికూల శక్తిగా కాకుండా సానుకూల శక్తిగా ఉండటంవైపు మొగ్గు చూపుతోంది. ఉద్యోగాలు, ఆర్థిక వ్యవస్థను ఎఐ ప్రభావితం చేస్తుంది. మెకిన్సే గ్లోబల్ ఇన్‌స్టిట్యూట్ ప్రకారం ప్రపంచ సగటు స్థాయిలో దత్తత, శోషణ, ఎఐ లో పురోగతి వారి అనుకరణ ద్వారా సూచించబడినట్లుగా, భవిష్యత్తులో 2030 నాటికి దాదాపు 13 ట్రిలియన్ డాలర్ల అదనపు ప్రపంచ ఆర్థిక కార్యకలాపాలను అందించడానికి తీవ్ర ప్రభావాన్ని చూపుతుంది. నేటితో పోలిస్తే దాదాపు 16% అధిక సంచిత జిడిపిని అందిస్తుంది. ఇది సంవత్సరానికి 1.2% అదనపు జిడిపి వృద్ధికి సమానం. ఒకవేళ అమలు చేయబడితే ఈ ప్రభావం చరిత్ర అంతటా ఇతర సాధారణ-ప్రయోజన సాంకేతికతలతో బాగా సరిపోతుంది. ఇది ప్రధానంగా ఆటోమేషన్ ద్వారా శ్రమను భర్తీచేయడం, ఉత్పత్తులు, సేవలలో పెరిగిన ఆవిష్కరణల నుండి వస్తుంది. 2030 నాటికి, సగటు అనుకరణ ప్రకారం 70% కంపెనీలు ఎఐ విప్లవాన్ని స్వీకరించి కనీసం ఒక రకమైన ఎఐ సాంకేతికతను అవలంబిస్తాయని, కానీ సగం కంటే తక్కువ కంపెనీలు ఐదువర్గాలను పూర్తిగా గ్రహించాయని అదే నివేదిక పేర్కొంది. ప్రపంచ ఆర్థిక వ్యవస్థలలో మనం అభివృద్ధి చేయబోయే అత్యంత విఘాతం కలిగించే సాంకేతిక పరిజ్ఞానాలలో ఎఐ ఒకటిగా ఉండే అవకాశం ఉందని ఫోర్బ్ పేర్కొంది. కృత్రిమమేధ సమాజాన్ని, భవిష్యత్తును ప్రభావితం చేస్తుంది. ఎఐ భవిష్యత్తు మన జీవితాలను చాలా వరకు సరళీకృతం చేయడానికి సహాయపడే అంతులేని అవకాశాలను, అనువర్తనాలను తీసుకువస్తుందని ఫోర్బ్ చెబుతోంది. ఇది మానవాళి భవిష్యత్తు, విధిని సానుకూలంగా రూపొందించడంలో సహాయపడుతుంది. అయితే బెర్నార్డ్ మార్%ఽ% కో మన సమాజంపై కృత్రిమ మేధ పరివర్తనాత్మక ప్రభావం వల్ల అన్ని రకాల ఉద్యోగాలు, పరిశ్రమలపై విస్తృత శ్రేణి ఆర్థిక, చట్టపరమైన, రాజకీయ, నియంత్రణ ప్రభావాలను చూపుతుందని చెబుతోంది. మెరుగైన ఉత్పాదకత, మెరుగైన ఆరోగ్య సంరక్షణ, విద్యకు ప్రాప్యతను పెంచడం వంటి అనేక సానుకూల మార్పులను ఎఐ ప్రస్తుతం, భవిష్యత్తులో తీసుకురాగల సామర్థ్యాన్ని కలిగి ఉందని ఈ విషయం తెలిసిన ఇతరులు అంటున్నారు. ఎఐ ఆధారిత సాంకేతికతలు సంక్లిష్ట సమస్యలను పరిష్కరించడంలో సహాయపడతాయి. 2030 నాటికి 20-50 మిలియన్ల కొత్త ఉద్యోగాలు వస్తాయని అంచనా వేయగా ఎఐ ఆరోగ్య సంరక్షణ, ఔషధాలు, ఇతర పరిశ్రమలలో ఉద్యోగాలను సృష్టిస్తోంది. శ్రామిక శక్తిపై ఎఐ ప్రభావం బహుముఖంగా ఉంటుంది. ఇందులో పునరావృతమయ్యే నిత్యకృత్యాల పనుల ఆటోమేషన్, మారుతున్న నైపుణ్య అవసరాలు, ఉద్యోగ స్థానభ్రంశం ఉంటాయి. ఇది ఉద్యోగులకు ప్రయోజనకరంగా ఉంటుంది. ఎందుకంటే ఇది మరింత సంక్లిష్టమైన, సృజనాత్మక పనిపై దృష్టి పెట్టడానికి వారిని స్వేచ్ఛగా చేస్తుంది. అయితే ఇది ఉద్యోగ స్థానభ్రంశం, కొన్ని రకాల ఉద్యోగాల డిమాండ్‌లో మార్పుల గురించి ఆందోళనలను కూడా సృష్టిస్తుంది. మెకిన్సే కంపెనీ నివేదిక ప్రకారం 2030 నాటికి ప్రపంచవ్యాప్తంగా ఎఐ 20-50 మిలియన్ల కొత్త ఉద్యోగాలను సృష్టిస్తుందని అంచనా. వరల్డ్ ఎకనామిక్ ఫోరం నివేదిక ప్రకారం 2025 నాటికి, ఎఐ ప్రపంచవ్యాప్తంగా 75 మిలియన్ల ఉద్యోగాలను స్థానభ్రంశం చేస్తుంది. కానీ 133 మిలియన్ల కొత్త ఉద్యోగాలను సృష్టిస్తుంది. దీని అర్థం ప్రపంచవ్యాప్తంగా 58 మిలియన్ల ఉద్యోగాలు పెరుగుతాయి. అయితే కొన్ని పరిశ్రమలలో ఇప్పటికీ గణనీయమైన ఉద్యోగ స్థానభ్రంశం ఉంటుంది. కృత్రిమమేధ ఉద్యోగాలను తొలగిస్తుందని, నిరుద్యోగాన్ని పెంచుతుందని తరచుగా భావించబడుతుంది. ఇంటర్నెట్, దాని ప్రారంభ దశలో ఉన్నప్పుడు కూడా ఇదే భావించబడింది, కానీ ఇంటర్నెట్ చాలా కొత్త ద్వారాలను తెరిచింది, ఆ సమయంలో ఎవరూ ఊహించని కొత్త పని అవకాశాలను వ్యక్తులకు అందించింది. కృత్రిమ మేధ పురోగతితో అదే విషయం సాధ్యమేనని మనం చెప్పగలం. ప్రస్తుత పరిస్థితిలో ఉత్తమ ఫలితాలను పొందడానికి మానవునితో కూడిన హైబ్రిడ్ బృందంతో పాటు కృత్రిమమేధ అవసరమని తేల్చవచ్చు. ముందున్నదంతా ఎఐ యుగమే. దీంతో ఇప్పటికే చాలా టెక్నాలజీ, ఫార్మా, కార్లు, ఇన్సూరెన్స్ ఏజెన్సీ, మొబైల్ కంపెనీలు ఎఐని విరివిగా ఉపయోగిస్తున్నాయి. - ప్రస్తుతం నిత్యావసర వస్తువుగా మారిన సెల్‌ఫోన్లలో కూడా ఎఐ టెక్నాలజీని వినియోగిస్తున్నారు. ఎఐ కోర్సులు చేసినవారికి ప్రభుత్వ, ప్రైవేట్, విద్యా సంస్థలు, మిలిటరీ, రోబోటిక్స్, స్పేస్, మార్కెటింగ్, హెల్త్‌కేర్ రంగాల్లో ఉద్యోగాలు లభిస్తాయి. యాపిల్, ఫేస్‌బుక్, ఐబిఎం, యాక్సెంచర్, అమెజాన్, ఫ్రాక్టల్ అనలిక్స్, ఇంటెల్, శాప్‌ల్యాబ్స్, సొసైటీ జనరాలి, మైక్రోసాఫ్ట్, అడోబ్, అటోస్, ఎన్‌విడియా, టెక్ మహీంద్రా వంటి తదితర సంస్థలు ఎఐ చేసినవారిని రిక్రూట్ చేసుకుంటున్నాయి. ఇలా చాల రకాల ఉద్యోగ, ఉపాధి కల్పనలో ఎఐ పాత్ర కీలకంగా మారింది

# వినాశకాలే ట్రంప్ విపరీత బుద్ధి!



తాచెడ్డ కోతి వనమెల్లా చెరిచిందనే సామెత అగ్రరాజ్యాధినేత డొనాల్డ్ ట్రంప్ విషయంలో రుజువైంది. రష్యానుంచి భారత్ చమురును భారీయెత్తున కొనుగోలు చేస్తోందనే సాకుతో యాభై శాతానికి పైగా సుంకాలు విధించిన ఈ మహానుభావుడు, అది చాలదన్నట్లు భారత్‌ను లక్ష్యంగా చేసుకోవాలంటూ ఐరోపా దేశాలకు పిలుపునివ్వడం తెంపరితనం కాక మరేమిటి? తమ మాదిరే భారత్‌పై ఆంక్షలు విధించాలన్న విజ్ఞప్తికి ఆయా దేశాలనుంచి స్పందన లేకపోవడం ట్రంప్‌కు ఒక విధంగా చెంపపెట్టే! ఆసియాలో భారత్‌తో కోరి విరోధం తెచ్చుకుంటే తాను కూర్చున్న కొమ్మను తానే నరుక్కున్నట్లు అవుతుందనే వాస్తవం ఐరోపా దేశాలకు తెలుసు కాబట్టే ట్రంప్ మాదిరి దూకుడుగా నిర్ణయం తీసుకోకుండా విజ్ఞతతో వ్యవహరిస్తున్నాయి. వాస్తవానికి, రష్యానుంచి భారీయెత్తున చమురు కొనుగోలు చేస్తున్న దేశాలలో అగ్రస్థానం చైనాది. రష్యా మొత్తం క్రూడాయిల్ ఎగుమతుల్లో చైనా కొనుగోళ్లు 47 శాతానికి పైమాటే. ఈ జాబితాలో భారత్ 38 శాతంతో రెండోస్థానంలో ఉంది. ఇలా చూస్తే, చమురు కొనుగోళ్ల ద్వారా రష్యా ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేస్తున్న దేశాలలో ప్రథమ స్థానం చైనాదే అయినా ఆ దేశంపై ఆంక్షలు విధించకుండా నిమ్మకునీరెత్తినట్లు వ్యవహరించడం వెనుక అమెరికా లెక్కలు వేరు. రష్యానుంచి చమురు కొనుగోలు చేస్తున్న చైనా, దానిని శుద్ధి చేసి, ప్రపంచ మార్కెట్లో విక్రయిస్తోంది. ఈ చమురును కొనుగోలు చేస్తున్నవాటిలో ఐరోపా దేశాలు కూడా ఉండటమే ట్రంప్ ముందరి కాళ్లకు బంధం వేస్తోంది. చైనాపై అధిక సుంకాలు విధిస్తే, ప్రపంచ చమురు మార్కెట్ అతలాకుతలమవుతుంది. ఆ ప్రభావం ఐరోపాతో సహా అన్ని దేశాల మీదా పడుతుంది. మరో సంగతి ఏమిటంటే, ఐరోపాకు చెందిన కొన్ని దేశాలు కూడా రష్యానుంచి చమురును కొనుగోలు చేస్తున్నాయి. మాస్కో ఆర్థిక వ్యవస్థ మరింత బలోపేతం కాకుండా చమురు కొనుగోళ్లకు అడ్డుకట్ట వేయాలని, ఉక్రెయిన్ యుద్ధానికి చరమగీతం పాడాలనే చిత్తశుద్ధి ఉంటే ఒక్క భారత్‌ను మాత్రం అదుపులో పెట్టాలనుకోవడం వల్ల ఒరిగేదేం ఉండదు. చైనాతో పోలిస్తే భారతీయ ఎగుమతుల విలువ చాలా స్వల్పం. కాబట్టి ఆంక్షలు విధించడం ద్వారా భారత్‌ను ఇట్టే దారికి తెచ్చుకోవచ్చునన్న ట్రంప్ అంచనాలు పురిట్లోనే సంధికొట్టాయి. పైపెచ్చు, ఈ వివాదం భారతదేశ ఆత్మగౌరవానికి సంబంధించిన అంశంగా మారింది. అదే సమయంలో భారత్‌కు చైనా స్నేహహస్తం అందించడంతో ఒక్కసారిగా దౌత్యసంబంధాలలో కొంగొత్త మార్పులు చోటు చేసుకున్నాయి. ఇప్పటికే బ్రిక్స్ సభ్యత్వ దేశాల మధ్య చివుళ్లు వేస్తున్న స్నేహబంధం ట్రంప్ పుణ్యమాని మరింత బలోపేతమైంది. చైనా, రష్యా, భారత్ చేతులు కలపడం, తాజాగా తియాన్ జిన్ నగరంలో షాంఘై సహకార సంస్థ శిఖరాగ్ర సదస్సు వేదికగా మోడీ, షీ జిన్‌పింగ్, పుతిన్ వాణిజ్య, దౌత్య సంబంధాల బలోపేతం విషయమై చర్చలు సాగించడం అమెరికాకు సుతరామూ ఇచ్చగించదనడంలో సందేహం లేదు. ఈ నేపథ్యంలో బ్రిక్స్ దేశాలపై ట్రంప్ ఆంక్షల కొరడా ఝళిపించినాఆశ్చర్యపోనక్కరలేదు. ఇప్పటికే బ్రిక్స్ సభ్యత్వ దేశాలైన ఇండియా, బ్రెజిల్ పై చెరో 50 శాతం చొప్పున, చైనా, దక్షిణాఫ్రికాపై చెరో 30 శాతం చొప్పున సుంకాలు విధిస్తున్న అమెరికా, తియాన్ జిన్‌లో చోటు చేసుకునే పరిణామాలను బట్టి ఇతర దేశాలపైనా సుంకాలు పెంచే అవకాశం లేకపోలేదు. పాశ్చాత్య దేశాల ఆధిపత్యానికి తెర దించేందుకు ఏర్పడిన కూటమిగా భావిస్తున్న ట్రంప్, ఇదివరకే బ్రిక్స్ దేశాలపై అదనపు సుంకాలు విధిస్తానంటూ హెచ్చరించిన సంగతి తెలిసిందే. తన అర్థం పర్థం లేని విధానాలతో స్నేహితులను కూడా శత్రువులను చేసుకుంటున్న ట్రంప్, జరగబోయే అనర్థాలను ఊహించలేకపోతున్నారు. 'మేక్ అమెరికా గ్రేట్ ఎగైన్' అంటూ నినదించి, అమెరికన్లకు అరచేతిలో వైకుంఠం చూపించి పదవిలోకి వచ్చిన ట్రంప్, వాస్తవానికి అమెరికాను అగ్రస్థానంలో నిలబెట్టడం అటుంచి, ఆ దేశ పరువును బజారుకీడుస్తున్నారు. ట్రంప్ లోపభూయిష్టమైన విధానాల కారణంగా బ్రిక్స్ మరింత బలోపేతమైతే, అది అమెరికా అభివృద్ధికి పెనుసవాలుగా మారుతుందని ఇప్పటికే పలువురు ఆర్థికవేత్తలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. డాలర్‌పై ఆధారపడకుండా ప్రత్యామ్నాయ కరెన్సీని ఏర్పాటు చేసుకోవాలన్నది బ్రిక్స్ దేశాల అభిమతం. ఇప్పటివరకూ ఉప్పూనిప్పూలా ఉన్న చైనా, భారత్ తాజాగా చేతులు కలిపిన నేపథ్యంలో బ్రిక్స్ ఆశయం నెరవేరితే అమెరికా తాను తీసుకున్న గోతిలో తానే పడటం ఖాయం.

# కులవివక్ష లేనిదెక్కడ?




భారతదేశంలో కులవ్యవస్థ ఉన్నంతకాలం విప్లవం సాధ్యపడదు అని ఓ కమ్యూనిస్టు యోధుడు అన్నట్లుగా ఎక్కడో చదివిన జ్ఞాపకం. ఎంతో అనుభవం, అధ్యయనంతో చెప్పిన ఈ మాట అక్షరాలా నిజమే అని మన నడకనే తెలియజేస్తోంది. తరతరాలుగా వస్తున్న పెత్తనాన్ని వదులుకోవడానికి పైకులాలు సిద్ధపడడం లేదు. ఉన్నత కులాల చేతుల్లో నాయకత్వం, ఆధిపత్యం ఉన్నంతకాలం దిగువ కులాల బతుకుల్లో మార్పు రావడం అసంభవం. పైవారు తమ పెత్తనాన్ని వదులుకోరు. కిందివాళ్లకు నాయకత్వ అవకాశాలు లభించవు. కులమే ఈ దేశంలోని మనుషులను ఎన్నడూ అతుక్కోలేని ముక్కలుగా విడదీస్తోంది. పుట్టుకతోనే కులం ముద్ర పడుతుంది కాబట్టి మనిషి గుర్తింపు ఇక్కడ కులంతోనే మొదలవుతుంది. కులం ఎంతదాకా మనిషిలోకి చొచ్చుకుపోయిందంటే వ్యక్తి ప్రవర్తనలోను అది ప్రతిఫలిస్తుంది. జన్యువులో, రక్తంలో ఇంకిపోయినట్లు కులం ఛాయలు మనిషి నడవడికలోనూ గమనించవచ్చు. ఒకరి మాట, మర్యాద తీరును తప్పుపడుతూ 'ఆ కులమే అంత!' అని అంటుంటారు. అంటే కులం మనిషి వ్యక్తిత్వ నిర్మాణంలోనూ, మూర్తిమత్వంలోనూ ప్రభావం చూపుతోందన్నమాట. అందుకే ఎవరైనా తాను డికాస్టిఫై అయ్యాను అని చెప్పినా ఆయన ప్రవర్తనలో కులం లక్షణాలు చచ్చిపోవు. కులాంతర వివాహాల్లో సైతం దొరికిన సంబంధాన్ని బట్టి కిందికులాల వాళ్లు పైకెదిగినట్లు సంబరపడితే, పైకులాలవాళ్లు ఏదో త్యాగం చేసినట్లు భావిస్తారు. పై కులాలవారికి ఉన్నంత సామాజిక భద్రత, నలుగురిలో తిరిగే ధీమా నిమ్నజనాలకు ఉండదు. పైవారి నడక, చూపు, మాట అన్నీ ఓ లెవల్లో ఉంటాయి. కులం పేరు చెప్పుకోడానికి ఆసక్తి చూపుతారు. అదే కింది వారికైతే ఒకరి ఇంట్లోకి అడుగుపెట్టాలన్నా బెదురే. చేయి కలపాలన్నా జంకే. నీళ్లు తాకడానికి భయం. కులం ప్రస్తావన రాకుండా గడిస్తే బాగుండు అని కోరుకుంటారు. అడిగితే చెప్పడానికి ముందే వెన్నులోవణుకు మొదలవుతుంది. నేను ఫలానాఅని చెప్పగానే ఎదుటి వారి ముఖంలో మారే వర్ణాలు చూసి మనసు తల దించుకుంటుంది. సరే.. నిన్ను పక్కన కూచోనిస్తాను లే, మా కప్పులో టీ పోస్తానులే అనే గొప్ప దయగల చూపు నిలువునా దహించివేస్తుంది. ఈ మంట తాకాలంటే కింది కులంలో పుడితే తప్ప అర్థం కాదు. ఆ వివక్ష ఒకరికి నోటితో చెబితే తలకెక్కేది కాదు. గాయపడ్డవాడికే ఆ బాధ తెలిసినట్లు కులం తక్కువ వారికే ఆ చీత్కారాల, అమర్యాదల నొప్పి తెలుస్తుంది. ఉద్యోగాలు చేసే చోట రిజర్వేషన్ గాడు అని చిన్నచూపు చూస్తారు. అద్దె ఇంటికి వెదికితే చదువు, ఉద్యోగం కన్నా కులం మొదటి అర్హత అవుతుంది. ఇల్లు బాగుంది. అద్దె ఎంతైనా ఇస్తాం అన్నాక 'మీరేమిట్లు?' దగ్గర విశ్వాసం వీగిపోతుంది. కొలీగ్స్ అంతా కలిసి ఉన్నట్లే పైకి కనిపిస్తుంది. వారి ఇళ్లల్లో ఏదైనా ఫంక్షన్ ఉంటే వాట్సాప్‌లో ఆ మెసేజి రాదు. పోనీ పిలిచారు అనుకుంటే అడుగడుగునా కులం వెనుకబాటు గుర్తొచ్చేలా చూస్తారు. ఎందుకు వచ్చామురా అనేలా ఉంటుంది పరిస్థితి. ఈ 21 శతాబ్దంలో ఇలా ఉందా అని అనుమానం వ్యక్తం చేసేవారు ఉంటారు. ఈ మధ్య ఓ ఊర్లో జరిగిన సమావేశంలో ఆ ఊరి సర్పంచ్ జనంలో కలిసి దూరంగా నిలబడితే 'అక్కడున్నారేం.. పక్కకు రండి' అని పిలుస్తాడు వచ్చిన నేత. ఆయన ఎస్‌సి అని పక్కనున్న మహిళ ఒకరు ఆయనకు వినబడేలా చెబుతుంది. 'పర్వాలేదు. వచ్చి కింది వరుసలో నిలబడు' అని ఆ నాయకుడు ఔదార్యం చూయిస్తాడు. ఈ దృశ్యమంతా వీడియోగా వైరల్ అయింది. తక్కువ కులపు ప్రజాప్రతినిధులతో కాళ్లకు షూ తొడిగించుకున్న మహానాయకులు ఉన్నారు. ఆయన వంగలేక అలా సాయం తీసుకున్నాడు అని సవరింపులు వచ్చాయి. అదంతా పచ్చిబుకాయింపు. మీ లీడర్‌తో నేను నా చెప్పులు మోయించగలను అని అక్కడి జనాలకు ఆయనిచ్చే హెచ్చరిక అది. పేరుకే ప్రజాస్వామ్య, పౌర సంఘాలు కాని వరుసగా పైకులాల వారే వీటిలో నాయకులు, కింది వారు కార్యకర్తలు. విప్లవ గ్రూపుల్లోనూ ఇదే తంతు నడుస్తోందని పార్టీ నుంచి బయటికి వచ్చిన బహుజనులు చెబుతుంటారు. ఆ పెత్తనం భరించలేకనే వదిలేశామని అన్నవారు కూడా ఉన్నారు. సినిమా, పత్రికా రంగాల్లో బహుజనుల స్థానం తొలి వరుసలో ఉండదు. కులవృత్తులు చేసే కుటుంబాల్లోంచి వచ్చారు కాబట్టి వీరికి కళలపై పట్టు, పరిజ్ఞానం ఉండదని ముందే స్టాంపు వేసేస్తారు. పెద్ద కులాలవారికి ఉదారంగా నిచ్చెనలు దొరికితే కిందివారిని నిర్దాక్షిణ్యంగా పాములు మింగేస్తాయి. ఇష్టంగా ఎంచుకున్న ఫీల్డ్ కాబట్టి రాజీపడి బతకాల్సిందే. ఇలా కుల వివక్షలేని రంగం ఏదైనా ఉందా అని వెదికితే ఒక్కటీ దొరకదు. హిందువుల్లో వర్ణవ్యవస్థ ఉండాల్సిందే అనే వర్గమే నేడు దేశాన్ని పాలిస్తోంది. ఈ కులంలో ఎందుకు పుట్టాను అని ఒక మనిషి బాధ పడని రోజు మన దేశంలో కనుచూపు మేరలో లేదు.

Edited, Printed, Published & Owned by CH.RAM REDDY Published from CRR publications, D.No.1-144/1, Near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Ranga Reddy Dist.Telangana State and printed at Gayatri Printers, near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Rangareddy Dist,Telangana state.RNI NO:APBIL/2013/50718 Editor CH.RAM REDDY EMAIL: Localguide9999@gmail.com web:www.localguidenews.com,contact:8977761499